

జూలై, 2014

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 6 పేజీలు: 68 వెల: రూ. 20/-

## జనాభా నియంత్రణే అభివృద్ధికి సంకేతం

## మన గ్రామాన్ని మనమే మార్చుకొందాం





5వ ఎ.ఎం.ఆర్-అపార్డ్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జె. రేమండ్ పీటర్ ఐ.ఏ.ఎస్., అధ్యక్షతన 29-5-2014న జరిగింది. గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ శశిభూషణ్ కుమార్, ఐ.ఏ.ఎస్., ఎ.ఎం.ఆర్-అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఏ.ఎస్., ఇతర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు



5వ ఎ.ఎం.ఆర్-అపార్డు మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం అనంతరం గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అపార్డు క్యాంపస్‌లో నిర్మిస్తున్న కన్‌వెన్షన్ హాలు నమూనాలను పరిశీలిస్తున్నారు



ఎ.ఎం.ఆర్-అపార్డులో వసతి సౌకర్యాలను పరిశీలిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, కమీషనర్ గ్రామీణాభివృద్ధి శాఖ, శశి భూషన్ కుమార్, ఐ.ఏ.ఎస్., ఇంజనీరింగ్ తదితర అపార్డు అధికారులు

ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 6

జూలై, 2014

ఎడిటర్
**బి.డి. ప్రియదర్శిని** ఐ.ఏ.ఎస్.
డైరెక్టర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**డా॥ సి. నాగరాజు**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ........ 4
శిక్షణా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలి ........ 5
ఉద్యోగులు, కార్మికులు సిబ్బంది సమన్వయంతో తెలంగాణ అభివృద్ధిని సాధించాలి ........ 6
29వ రాష్ట్రంగా తెలంగాణ దేశ చరిత్రలోకి ఎక్కింది ........ 7
తెలంగాణ పార్లమెంట్ సభ్యులు ........ 8
తెలంగాణలో విజేతలైన శాసనసభ్యులు ........ 8
దేశ వ్యాప్తంగా గిరిజనులకు ఆహార భద్రత మెరుగుపరచాల్సిన అవసరం ఉంది, చెంచుల అభివృద్ధి పథకం అమలుపై సమీక్ష ........ 10
జిల్లా ప్రణాళికా కమిటీ స్వరూపం – లక్ష్యం – విధులు ........ 11
విపత్తుల నిర్వహణలో ప్రభుత్వేతర సంస్థలు ........ 14
గ్రామ అత్యవసర ప్రణాళిక ........ 17
స్థానిక సంస్థల్లో – దళిత ప్రజా ప్రతినిధుల స్థితి ........ 20
గ్రామీణ రుణాలను మరింత బలపరచాలి ........ 23
స్థానిక ప్రభుత్వాలలో నూతన కమ్యూనిటీలు ఎదుగుదల : ఇండియాలో పంచాయతీరాజ్ సంస్థల స్థితి ........ 25
గ్రామీణ యువతకు స్వయం ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ........ 27
ఆంధ్రప్రదేశ్‌లో తాటి, ఈత బెల్లం పరిశ్రమ అభివృద్ధి అవకాశాలు ........ 32
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ........ 34
భూమి రికార్డుల ప్రాముఖ్యత ........ 36
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ వివరాలు ........ 38
ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు ........ 39
ఆంధ్రప్రదేశ్‌లో విజేతలైన శాసనసభ్యులు ........ 40
సామూహిక కమ్యూనికేషన్ ప్రాముఖ్యత ........ 43
భారతదేశంలో సుపరిపాలన – పాలనా సంస్కరణల తీరు ........ 46
గురుకుల పాఠశాల విద్యార్థులకు సినిమా నిర్మాణంపై శిక్షణ ........ 50
అభివృద్ధి – ప్రణాళికలు ........ 51
కాలుష్యం నుండి మనలను మనం కాపాడుకుందాం! ........ 53
అభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయి ప్రజలకు చేరాలి ........ 57
ఎందుకు కేరళ రాష్ట్రంలో పంచాయతీ ప్రభుత్వాలు విజయవంతమయ్యాయి – కారణాలు ........ 59
భారతదేశ జనాభా పెరుగుదల – కొన్ని ముఖ్యాంశాలు ........ 60
సమీకృత వికేంద్రీకరణ అభివృద్ధి ప్రణాళిక ........ 61
సామాజిక, ఆర్థిక మరియు కులగణన (ఎస్.ఇ.సి.సి-2011) క్లెయిములు, ఆక్షేపణల దాఖలుపై భారత నిర్మాణ్ వాలంటీర్లకు అవగాహన సదస్సు ........ 64
ఆదర్శ గ్రామ దిశగా సింగారించుకుంటున్న సింగోటం గ్రామం ........ 65

# గ్రామాల పురోగతిని సాధించాలంటే జనాభా అదుపు అవసరం

భారతదేశం గ్రామాలలో నివసిస్తుంది గ్రామాభ్యుదయం మీద దేశాభ్యుదయం ఆధారపడి ఉంది. మనదేశంలో పెరుగుతున్న జనాభా అదుపు చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది ప్రపంచంలోని ప్రతి ఏడుగురులో ఒకరు భారతీయుడు పేదరికం అవిద్య, వెనుకబాటుతనం అపరిశుభ్రతలతో మనం చాల వెనుకబడి ఉన్నాం. అందుకే జనాభాను అదుపు చేసుకొంటూ ముందుకు నడవాలి. చైనా ప్రపంచంలో అత్యధిక జనాభాగలిగిన దేశం. అయినా గత దశాబ్దంలో కుటుంబానికి ఒక బిడ్డ ఉండాలనే నియమంతో తన జనాభాను పూర్తిగా అదుపులో ఉంచుకొన్నారు. కాని మనదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండోదేశం. ప్రతి దశాబ్దానికి 20 కోట్ల మందికి పైగా మన జనాభాకి చేర్చుకొంటుపోతున్నాం. జనాభా పెరిగిన నిష్పత్తిలో అభివృద్ధి జరగడం లేదు అందుకే మన దేశంలో పేదరికం, వెనుకబాటు తనంలో ఇప్పటికి 29.5% మంది ఉన్నారు. వీరిని ముందుకు తీసుకెళ్ళకుండా మన అభివృద్ధిని లెక్కించలేము. కాని మన గ్రామాలలో ప్రజలు మాత్రం సంతానం అధికం ఉండుట వలన ప్రజలలో పలుకుబడి, ఆదాయంను పెంచుకోవచ్చుననుకుంటారు. నారు పోసిన వాడు నీరు పోయడా? అంటారు.

విశ్వాసానికి వ్యతిరేకంగా పని చేయడం మంచిది కాదు. అంటూ జనాభాను అదుపు చేయడంలేదు. జనాభా పెరుగుదల కనుగుణంగా వనరు, ఆహారధాన్యాలు పెరగడం లేదు. అంతేగాక కొందరు జనాభాను నియంత్రించడం పాపం అంటారు.

జనాభా నియంత్రణను మన దేశంలో 1970 దశబ్దం నుండి అమలు చేస్తున్నా కూడా కొన్ని వర్గాలు దానికి దూరంగా ఉన్నారు.

జనాభా పెరుగుదల మన ఆహార అవసరాలను పెంచుతోంది. జనాభాతో పాటు వనరులు పెరగడం కాని అభివృద్ధి కాని జరగడం లేదు. ఉన్న వనరులనే మరి కొంతమందితో పంచుకొనడం వలన జనాభాకి కావలసిన అవసరాలను అమలుచేసినా జనాభా పెరుగుదలను నియంత్రించ లేకపోవడం వలన ప్రగతిని సాధించలేక పోతున్నాం. కనుక ప్రతి ఒక్కరు అటు గ్రామాలు, ఇటు పట్టణాలలో కూడ జనాభాను అదుపులో ఉంచితేనే ప్రగతి అనేది కనిపిస్తుంది. కనుక ప్రతి భారతీయుడు ఈ విషయంలో తన బాధ్యతను తెలిసికోవాలి. ఉన్నతస్థాయిలో నున్నవారు జనాభా పెరగకుండా చూసుకుంటున్నారు దిగువ మధ్యతరగతి, దిగువ తరగతులలో మరో వ్యక్తి కుటుంబంలోకి రావడం వలన ఆ కుటుంబం బలపడుతుందనే నమ్మకమే జనాభా అధికం కావడం జరుగుతుంది. నేడు ప్రచార మాధ్యాల జోరు అధికంగా ఉంది. కనుక జనాభాను అదుపు చేయకపోవడం అవరోధాలను గూర్చి తెలియ చెప్పి జనాభాను అదుపు చేయడానికి తమవంతు కృషి చేయాలి.

అదే విధంగా ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు కూడ వారి స్థాయిలో వారు జనాభా పెరుగకుండా చూడవలసిన బాధ్యత మన అందరి మీద ఉంది అనే సందేశాన్ని ఎత్తి చూపాలి. కాని బలవంతం చేయరాదు. మంది ఎక్కువైతే మజ్జిగ పలచనవుతుందని ఎంచి ఎవరికి వారు స్వయంగా జనాభాను నియంత్రించాలి అందుకు విద్య, అక్షరాస్యత, ఎంటర్ టైన్‌మెంట్లను పెంచడం వలన జనాభాను అదుపులో ఉంచవచ్చు. ఏది ఏమైన జనాభా పెరుగుదల అన్ని విధాల అనర్థమే. అందుకే జనాభాను అభివృద్ధిని అదుపు చేసుకొంటు పురోగతితో ముందుకుపోవాలి. అది మనందరి కర్తవ్యం.

**జై హింద్**

( జి.డి. ప్రియదర్శిని )



# శిక్షణా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలి

## 5వ ఎ.ఎం.ఆర్-అపార్డ్ కమిటీ సమావేశం

**మే 29, 2014న ఐదవ ఎ.ఎం.ఆర్-అపార్డు మేనేజింగ్ కమిటీ సమావేశం రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రేమండ్ పీటర్, ఐ.ఎ.ఎస్. అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శశిభూషన్ కుమార్, ఐ.ఎ.ఎస్, ఎ.ఎం.ఆర్-అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఎ.ఎస్, వైస్ ఛైర్మన్, మేనేజింగ్ కమిటీ ఇతర సభ్యులు అపార్డు శిక్షణా సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. అపార్డులో జరుగుతున్న శిక్షణా షెడ్యూల్సును పరిశీలించి, ఆమోదించారు.**

గ్రామీణాభివృద్ధిలో వృత్తిపరమైన అంశాలను ఏ విధంగా బోధిస్తున్నారు, వాటి షెడ్యూళ్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎ. ఎం.ఆర్-అపార్డు కోలబిరేషన్‌కు సంబంధించిన అంశాలు, లాండ్ టు ల్యాబ్ కార్యక్రమాల నిర్వహణ, అపార్డ్ అనుబంధ సంస్థలైన విస్తరణ కేంద్రాల పని తీరును పరిశీలించి ఆమోదించారు.


అదే విధంగా ఎ.ఎం.ఆర్. అపార్డులో పాలనాపరమైన నిబంధనలను, వాటి ఆచరణను ఏ విధంగా అమలు చేయాలనే అంశాలను ప్రిన్సిపల్ కార్యదర్శి రేమాండ్ పీటర్ ఆమోదించారు. ఎ.ఎం.ఆర్-అపార్డు పనితీరును మరింత మెరుగుపరచటానికి తగు సూచనలు చేశారు.

ఎ.ఎం.ఆర్ అపార్డు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కమిటీ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి-పంచాయతీరాజ్ ఉద్యోగులకు శిక్షణనిచ్చే రెసిడెన్షియల్ అపెక్స్ సంస్థ అపార్డు కనుక దాని హోదాను, శిక్షణలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ప్రిన్సిపల్ కార్యదర్శి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఆర్-అపార్డు మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు బివిఎస్ శర్మ, ఎస్ఇఓ, జాతీయ ఇన్‌ఫర్మెటిక్ సెంటర్, హైదరాబాద్; పి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్, పంచాయతీరాజ్ శాఖ (సిపిఆర్); సి.ఎస్. రాధిక, డి.జి. ఎన్ఐఆర్‌డి నామినీ; రాజారెడ్డి, ఎఎన్‌జిఆర్ విశ్వవిద్యాలయం నామినీ; నాగేశ్వరరావు, శ్రవంతి అసోసియేషన్ గ్రామీణ ట్రైబల్ డెవలప్‌మెంటు, ఏజెన్సీ, గుంటూరు వారు పాల్గొని మేనేజింగ్ కమిటీ ప్రతిపాదించిన అంశాలకు ఆమోద ముద్ర వేశారు.

ఎఎంఆర్-అపార్డును మరింత ఉన్నతస్థాయికి తీసుకొని వెళ్ళాలనే ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ కార్యదర్శి కమీషనర్‌లు అపార్డు క్యాంపస్‌ను సందర్శించి తగు సూచనలు జారీ చేశారు.

*- సిఎంపి*




# ఉద్యోగులు, కార్మికులు సిబ్బంది సమన్వయంతో తెలంగాణ అభివృద్ధిని సాధించాలి

**తెలంగాణా రాష్ట్ర విభజన అనంతరం ప్రతి ఉద్యోగి, కార్మికులు, సిబ్బంది అందరు సమన్వయ సహకారాలతో తెలంగాణాను అభివృద్ధి పథం వైపు నడిపించాల్సిన అవసరం ఉందని ఎ.ఎం.ఆర్. అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఎ.ఎస్ అన్నారు. ఆమె జూన్ 2, 2014 నుండి జూన్ 9 వరకు ఎ.ఎం.ఆర్-అపార్డ్‌లో జరిగిన వారం రోజుల సంబరాల ముగింపోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**

## అపార్డ్‌లో తెలంగాణ ఆవిర్భావ వారోత్సవాలు

తెలంగాణా ఆవిర్భావోత్సవాలు ఎ.ఎం.ఆర్-అపార్డ్‌లో జూన్ 2 తేదీన మొదలయ్యాయి. వారం రోజుల ఉత్సవాలను 9 వ తేదీన ముగింపు ఉత్సవాలు అత్యంత వైభవంగా, జరుపుకున్నారు.

ఈ సంబరాలలో భాగంగా రాజేందర్ నగర్‌లోని డా॥ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణా అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం డా॥ అంబేడ్కర్ విగ్రహం వద్ద నుండి అపార్డ్ వరకు పెద్ద ఊరేగింపును ఉద్యోగులు నిర్వహించారు. అనంతరం అపార్డు ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అందులో తెలంగాణా ఆవిర్భావానికి జరిగిన ఉద్యమంను గూర్చి పాటలు, నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సర్పంచ్ శ్రీనివాస్ బృందంతో తెలంగాణ పాటలతో నృత్య పదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ శ్రీ నాగరాజు మాట్లాడుతూ, "రాజేందర్‌నగర్ ప్రాంతంలో శిక్షణ సంస్థలలో ఎ.ఎం.ఆర్ -అపార్డ్ మాత్రం తెలంగాణా వారోత్సవాలను నిర్వహించడం ఘనంగా ముదావాహం" అన్నారు.

ఈ కార్యక్రమంలో అపార్డ్ సెంటర్ హెడ్స్, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణకు చిహ్నమైన బతుకమ్మ ఉత్సవాలను జరుపుకొని, ఆ ఉత్సవంలో మహిళలందరు ఎంతో ఉత్సాహంతో పాల్గొని నృత్య ప్రదర్శనలు చేశారు. వాలంటరీ సంస్థ ప్రతినిధులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

*- సి.ఎం.పి*



## 16వ లోక్‌సభ స్పీకరుగా శ్రీమతి సుమిత్రా మహాజన్

సీనియర్ పార్లమెంటు సభ్యురాలు సుమిత్రా మహాజన్ 16వ లోక్‌సభ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్ని రాజకీయ పక్షాలు కాంగ్రెస్‌తో సహా మద్దతునిచ్చాయి. ఆమె లోక్‌సభకు 8 సార్లు ఎన్నికయ్యారు. రెండో మహిళా స్పీకరుగా సుమిత్ర మహాజన్ రికార్డు సృష్టించారు. మొదటి మహిళ స్పీకరుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మీరా కుమార్ స్పీకరుగా పనిచేశారు.

**భారతదేశ అటార్నీ జనరల్ ముకుల్‌రోహతగీ**

**భారతదేశం సొలిసిటర్ జనరల్ రంజిత్ కుమార్.**



# 29వ రాష్ట్రంగా తెలంగాణ దేశ చరిత్రలోకి ఎక్కింది

**2014 జూన్ 2వ తేదీన భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. అదే రోజు తెలంగాణముఖ్య మంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కెసిఆర్) బాధ్యతలు స్వీకరించారు. అదే రోజు ఇఎల్‌సి నరసింహాన్ కూడా తెలంగాణ మొదటి గవర్నర్‌గా ప్రమాణం చేశారు. అనంతరం కెసిఆర్ తో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంటే తెంగాణా, ఆంధ్రప్రదేశ్‌లకు ఒకే గవర్నర్.**

### తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ వివరాలు

**తెలంగాణ రాష్ట్రంలో కొత్త మంత్రివర్గం తొలిసారిగా కొలువు దీరింది. ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో పాటు 11 మంది కేబినేట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.**

### కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ముఖ్యమంత్రి



జూన్ 2, 2014న 29వ రాష్ట్రంగా తెలంగాణా ఆవిర్భవించింది. ఆ రాష్ట్రానికి ప్రథమ ముఖ్యమంత్రిగా కెసిఆర్ 2.6.2014 న పదవీ బాధ్యతలు స్వీకరించారు.

కె. చంద్రశేఖర్‌రావు మెదక్ జిల్లా చింతమడక గ్రామంలో ఫిబ్రవరి 17, 1954లో జన్మించారు. యువజన కాంగ్రెస్ నేతగా తన రాజకీయ జీవితం ప్రారంభించారు. కె.సి.ఆర్ ఎన్‌టి రామారావుపై అభిమానంతో తెలుగుదేశం పార్టీలో చేరి మెదక్ జిల్లా సిద్ధిపేట నియోజకవర్గం నుండి 1985లో విజయం సాధించారు.

2001 వరకు తెలుగుదేశం శాసనసభ్యుడిగా చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో కొనసాగారు. 1987 నుంచి 1988 వరకు సహాయమంత్రిగాను, 1997 నుండి 1999 వరకు రవాణాశాఖ మంత్రిగా పనిచేశారు.

1999 శాసనసభ ఉపసభాపతిగా నియమితులయ్యారు. 2001 టిడిపి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి తెలంగాణా రాష్ట్ర సమితి ఏర్పాటు చేశారు. లక్ష్యసాధనలో ఆయన ఎన్నో ఆటుపోట్లును ఎదుర్కొన్నారు. చివరకు ఉద్యమాన్ని విజయవంతం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధించారు (2.6.2014).

కెసిఆర్ తెలంగాణా ముఖ్యమంత్రి అయ్యారు. ఇంతకు ముందు పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రిగా పని చేశారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పలు సార్లు మంత్రి పదవికి రాజీనామా చేశారు.

### మంత్రుల వివరాలు

| | |
|---|---|
| 1. మహమూద్ అలీ | : *(ఉప ముఖ్యమంత్రి) రెవెన్యూ, పునరావాసం, యుఎల్‌సి, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు* |
| 2. టి. రాజయ్య | : *(ఉప ముఖ్యమంత్రి) వైద్య ఆరోగ్య శాఖ* |
| 3. నాయని నరసింహారెడ్డి | : *హోంశాఖ, జైళ్ళు, కార్మిక ఉపాధి కల్పన* |
| 4. ఈటెల రాజేందర్ | : *ఆర్థిక, ప్రణాళిక, పౌరసరఫరాల* |
| 5. టి. హరీష్‌రావు | : *నీటిపారుదల, శాసనసభ వ్యవహారాలు* |
| 6. పోచారం శ్రీనివాసరెడ్డి | : *వ్యవసాయం, హార్టీ, సెరీకల్చర్, పశు పాడి సంవర్ధక శాఖ* |
| 7. జోగు రామన్న | : అటవీ, పర్యావరణం |
| 8. జగదీష్‌రెడ్డి | : విద్యా |
| 9. కె. తారకరామారావు | : ఐ.టి., పంచాయతీరాజ్ |
| 10. పి. మహేందర్‌రెడ్డి | : రవాణా శాఖ |
| 11. టి. పద్మారావు | : ఎక్సైజ్ శాఖ |

తెలంగాణకు ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను నియమించారు.

తెలంగాణ శాసనసభ స్పీకరుగా సి. మధుసూధనాచారి (టిఆర్ఎస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిప్యూటీ స్పీకరుగా పద్మాదేవేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### తెలంగాణ తొలి ఉన్నతాధికార్లు

మొదటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి : రాజీవ్ శర్మ, ఐఎఎస్

మొదటి డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు : అనురాగ్‌శర్మ, ఐపిఎస్

*తెలంగాణ భౌగోళిక స్వరూపం :* విస్తీర్ణం 1.14 లక్షల చదరపు కిలో మీటర్లు, జనభా 3.50 కోట్లు (సుమారుగా) జిల్లాలు-10, మండలాలు-459, గ్రామాలు 8,400, లోక్‌సభ స్థానాలు:17, రాజ్యసభ స్థానాలు- 9, శాసన సభ్యులు - 119, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలు (జెడ్‌పిటీసిలు) 443, మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలు (ఎంపిటీసిలు) 6,250.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనతో ఆంధ్ర, తెలంగాణలకు ఉమ్మడి హైకోర్టు పేరును హైకోర్టు ఆఫ్ జుడికేచర్ ఎట్ హైదరాబాద్‌గా మారింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కళ్యాణ్ జ్యోతి సేన్ గుప్తా ఉన్నారు. హైదరాబాద్ రెండురాష్ట్రాలకు రాజధానిగా ఒక దశాబ్దం ఉంటుంది.

## తెలంగాణ పార్లమెంట్ సభ్యులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆదిలాబాద్ | గొడం నగేష్ | టి.ఆర్.ఎస్ | 10. | చేవేళ్ళ | కె. విశ్వేశ్వర రెడ్డి | టి.ఆర్.ఎస్ |
| 2. | పెద్దపల్లి (ఎస్.సి.) | బాల్క సుమన్ | టి.ఆర్.ఎస్ | 11. | మహబూబ్‌నగర్ | జితేందర్ రెడ్డి | టి.ఆర్.ఎస్ |
| 3. | కరీంనగర్ | బి. వినోద్‌కుమార్ | టి.ఆర్.ఎస్ | 12. | నాగర్ కర్నూలు (ఎస్.సి) | నంది ఎల్లయ్య | కాంగ్రెస్ |
| 4. | నిజామాబాద్ | కె. కవిత | టి.ఆర్.ఎస్ | 13. | నల్గొండ | గుత్తా సుఖేందర్ రెడ్డి | కాంగ్రెస్ |
| 5. | జహీరాబాద్ | బి.బి. పాటిల్ | టి.ఆర్.ఎస్ | 14. | భువనగిరి | డా॥ బూర నర్సయ్యగౌడ్ | టి.ఆర్.ఎస్ |
| 6. | మెదక్ | కె. చంద్రశేఖరరావు | టి.ఆర్.ఎస్ | 15. | వరంగల్ (ఎస్.సి.) | కడియం శ్రీహరి | టి.ఆర్.ఎస్ |
| 7. | మల్కాజ్‌గిరి | సి.హెచ్. మల్లారెడ్డి | టి.డి.పి. | 16. | మహబూబ్‌నగర్ (ఎస్.టి.) | సీతారాం నాయక్ | టి.ఆర్.ఎస్ |
| 8 | సికింద్రాబాద్ | బండారు దత్తాత్రేయ | బి.జె.పి | 17. | ఖమ్మం | పి. శ్రీనివాసరెడ్డి | వైకాపా. |
| 9. | హైదరాబాద్ | అసదుద్దీన్ ఒవైసి | ఎం.ఐ.ఎం | | | | |

## తెలంగాణలో విజేతలైన శాసనసభ్యులు

### ఆదిలాబాద్ జిల్లా

| | |
|---|---|
| కోనేరు కోనప్ప (బి.ఎస్.పి) | సిర్పూర్ |
| నల్లాల ఓదేలు (టి.ఆర్.ఎస్.) | చెన్నూరు |
| దుర్గం చిన్నయ్య (టి.ఆర్.ఎస్.) | బెల్లంపల్లి |
| ఎన్. దివాకర్ రావు (టి.ఆర్.ఎస్.) | మంచిర్యాల |
| కోవ లక్ష్మి (టి.ఆర్.ఎస్.) | ఆసిఫాబాద్ |
| అజ్మీరా రేఖ (టి.ఆర్.ఎస్.) | ఖానాపూర్ |
| జోగు రామన్న (టి.ఆర్.ఎస్.) | ఆదిలాబాద్ |
| రాథోడ్ బాపు రావు (టి.ఆర్.ఎస్.) | బోథ్ |
| ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి (బి.ఎస్.పి) | నిర్మల్ |
| టి. విఠల్ రెడ్డి (కాంగ్రెస్) | ముథోల్ |

### నిజామాబాద్ జిల్లా

| | |
|---|---|
| ఎ. జీవన్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | ఆర్మూర్ |
| మహ్మద్ షకీల్ (టి.ఆర్.ఎస్.) | బోధన్ |
| హనుమంత్ షిండే (టి.ఆర్.ఎస్.) | జుక్కల్ |
| పి. శ్రీనివాసరెడ్డి (టి.ఆర్.ఎస్.) | బాన్సువాడ |
| ఇ. రవీందర్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | ఎల్లారెడ్డి |
| గంప గోవర్ధన్ (టి.ఆర్.ఎస్.) | కామారెడ్డి |
| బి. గణేశ్ గుప్త (టి.ఆర్.ఎస్.) | నిజామాబాద్ అర్బన్ |
| బాజిరెడ్డి గోవర్ధన్ (టి.ఆర్.ఎస్.) | నిజామాబాద్ రూరల్ |
| వేముల ప్రశాంత్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | బాల్కొండ |

### కరీంనగర్ జిల్లా

| | |
|---|---|
| కె. విద్యాసాగరరావు (టి.ఆర్.ఎస్.) | కోరుట్ల |
| టి.జీవన్‌రెడ్డి (కాంగ్రెస్) | జగిత్యాల |
| కొప్పుల ఈశ్వర్ (టి.ఆర్.ఎస్.) | ధర్మపురి |
| ఎస్. సత్యనారాయణ (టి.ఆర్.ఎస్.) | రామగుండం |
| పుట్ట మధుకర్ (టి.ఆర్.ఎస్.) | మంథని |
| దాసరి మనోహర్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | పెద్దపల్లి |
| జి. కమలాకర్ (టి.ఆర్.ఎస్.) | కరీంనగర్ |
| బి. శోభ (టి.ఆర్.ఎస్.) | చొప్పదండి |
| చెన్నమనేని రమేష్ (టి.ఆర్.ఎస్.) | వేములవాడ |
| కె. తారకరామారావు (టి.ఆర్.ఎస్.) | సిరిసిల్ల |
| రసమయి బాలకిషన్ (టి.ఆర్.ఎస్.) | మానకొండూరు |
| ఈటెల రాజేందర్ (టి.ఆర్.ఎస్.) | హుజూరాబాద్ |
| వొడితల సతీష్‌కుమార్ (టి.ఆర్.ఎస్.) | హుస్నాబాద్ |

### మెదక్ జిల్లా

| | |
|---|---|
| టి. హరీష్‌రావు (టి.ఆర్.ఎస్.) | సిద్ధిపేట |
| పద్మా దేవేందర్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | మెదక్ |
| ఎ. కిష్టారెడ్డి (కాంగ్రెస్) | నారాయణఖేడ్ |
| బాబూమోహన్ (టి.ఆర్.ఎస్.) | ఆంధోల్ |
| చిలుముల మదన్‌రెడ్డి (టి.ఆర్.ఎస్.) | నర్సాపూర్ |
| జె. గీతారెడ్డి (కాంగ్రెస్) | జహీరాబాద్ |
| చింతా ప్రభాకర్ (టి.ఆర్.ఎస్.) | సంగారెడ్డి |
| గూడెం మహీపాల్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | పటాన్‌చెరు |
| రామలింగా రెడ్డి (టి.ఆర్.ఎస్.) | దుబ్బాక |
| కె. చంద్రశేఖర రావు (టి.ఆర్.ఎస్.) | గజ్వేల్ |

### రంగారెడ్డి జిల్లా

| | |
|---|---|
| ఎం. సుధీర్‌రెడ్డి (టి.ఆర్.ఎస్.) | మేడ్చల్ |
| సి. హెచ్. కనకారెడ్డి (టి.ఆర్.ఎస్.) | మల్కాజ్‌గిరి |

| | |
|---|---|
| వివేకానందా గౌడ్ (టి.డి.పి) | కుత్బుల్లాపూర్ |
| ఎమ్.కృష్ణారావు (టి.డి.పి) | కూకట్‌పల్లి |
| ప్రభాకర్ (బిజెపి) | ఉప్పల్ |
| ఎం. కిషన్ రెడ్డి (టి.డి.పి) | ఇబ్రహీంపట్నం |
| ఆర్. కృష్ణయ్య (టి.డి.పి) | ఎల్.బి.నగర్ |
| తీగల కృష్ణారెడ్డి (టి.డి.పి) | మహేశ్వరం |
| టి. ప్రకాశ్ గౌడ్ (టి.డి.పి) | రాజేంద్రనగర్ |
| ఎ.గాంధీ (టి.డి.పి) | శేరిలింగంపల్లి |
| కాలే యాదయ్య (కాంగ్రెస్) | చేవెళ్ళ |
| టి.రామ్మోహన్‌రెడ్డి (కాంగ్రెస్) | పరిగి |
| బి.సంజీవరావు (టి.ఆర్.ఎస్.) | వికారాబాద్ |
| పి. మహేందర్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | తాండూరు |

## హైదరాబాద్ జిల్లా

| | |
|---|---|
| డా॥ కె.లక్ష్మణ్ (బిజెపి) | ముషీరాబాద్ |
| అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల (ఎం.ఐ.ఎం.) | మలక్‌పేట |
| జి. కిషన్‌రెడ్డి (బిజెపి) | అంబర్‌పేట |
| రామచంద్రారెడ్డి (బిజెపి) | ఖైరతాబాద్ |
| మాగంటి గోపీనాథ్ (టి.డి.పి) | జూబ్లీహిల్స్ |
| శ్రీనివాస్‌యాదవ్ (టి.డి.పి) | సనత్‌నగర్ |
| జాఫర్ హుస్సేన్ (ఎం.ఐ.ఎం.) | నాంపల్లి |
| కౌసర్ మొహియుద్దీన్ (ఎం.ఐ.ఎం.) | కార్వాన్ |
| రాజాసింగ్ (బిజెపి) | గోషామహల్ |
| పాషా ఖాద్రి (ఎం.ఐ.ఎం.) | చార్మినార్ |
| అక్బరుద్దీన్ ఓవైసి (ఎం.ఐ.ఎం.) | చాంద్రాయణగుట్ట |
| ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (ఎం.ఐ.ఎం.) | యాకుత్‌పురా |
| మౌజంఖాన్ (ఎం.ఐ.ఎం.) | బహదూర్‌పురా |
| టి. పద్మారావు (టి.ఆర్.ఎస్.) | సికింద్రాబాద్ |
| జి.సాయన్న (టి.డి.పి) | సికింద్రాబాద్ కంటోన్మెంట్ |

## మహబూబ్‌నగర్ జిల్లా

| | |
|---|---|
| ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (ఎం.ఐ.ఎం.) | యాకుత్‌పురా |
| ఎ. రేవంత్‌రెడ్డి (టి.డి.పి) | కొడంగల్ |
| ఎస్. రాజేందర్ రెడ్డి (టి.డి.పి) | నారాయణపేట |
| వి. శ్రీనివాస్ గౌడ్ (టి.ఆర్.ఎస్.) | మహబూబ్‌నగర్ |
| లక్ష్మారెడ్డి (టి.ఆర్.ఎస్.) | జడ్చర్ల |
| వెంకటేశ్వర రెడ్డి (టి.ఆర్.ఎస్.) | దేవరకద్ర |
| రామ్మోహన్ రెడ్డి (కాంగ్రెస్) | మక్తల్ |
| జి. చిన్నారెడ్డి (కాంగ్రెస్) | వనపర్తి |
| డి.కె. అరుణ (కాంగ్రెస్) | గద్వాల్ |
| సంపత్‌కుమార్ (కాంగ్రెస్) | ఆలంపూర్ |
| ఎం. జనార్ధన్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | నాగర్‌కర్నూలు |
| జి.బాలరాజు (టి.ఆర్.ఎస్.) | అచ్చంపేట |
| వంశీచంద్‌రెడ్డి (కాంగ్రెస్) | కల్వకుర్తి |
| అంజయ్య యాదవ్ (టి.ఆర్.ఎస్.) | షాద్‌నగర్ |
| జూపల్లి కృష్ణారావు (టి.ఆర్.ఎస్.) | కొల్లాపూర్ |

## నల్గొండ జిల్లా

| | |
|---|---|
| రవీంద్రకుమార్ (సి.పి.ఐ.) | దేవరకొండ |
| కె. జానారెడ్డి (కాంగ్రెస్) | నాగార్జునసాగర్ |
| ఎన్. భాస్కర్‌రావు (కాంగ్రెస్) | మిర్యాలగూడ |
| ఉత్తమ్‌కుమార్ రెడ్డి (కాంగ్రెస్) | హుజూర్‌నగర్ |
| ఎన్. పద్మావతి (కాంగ్రెస్) | కోదాడ |
| జగదీశ్వర్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | సూర్యాపేట |
| కోమటిరెడ్డి వెంకటరెడ్డి (కాంగ్రెస్) | నల్గొండ |
| జె. ప్రభాకర్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | మునుగోడు |
| పైళ్ల శేఖర్ రెడ్డి (టి.ఆర్.ఎస్.) | భువనగిరి |
| వేముల వీరేశం (టి.ఆర్.ఎస్.) | నకిరేకల్ |
| గాదరి కిషోర్ (టి.ఆర్.ఎస్.) | తుంగతుర్తి |
| గొంగిడి సునీత (టి.ఆర్.ఎస్.) | ఆలేరు |

## వరంగల్ జిల్లా

| | |
|---|---|
| ఎం. యాదగిరి రెడ్డి (టి.ఆర్.ఎస్.) | జనగాం |
| టి. రాజయ్య (టి.ఆర్.ఎస్.) | స్టేషన్ ఘన్‌పూర్ |
| ఎర్రబెల్లి దయాకరరావు (టి.డి.పి) | పాలకుర్తి |
| డి.ఎస్. రెడ్యా నాయక్ (కాంగ్రెస్) | డోర్నకల్ |
| శంకర్ నాయక్ (టి.ఆర్.ఎస్.) | మహబూబాబాద్ |
| దొంతి మాధవరెడ్డి (ఇండిపెండెంట్) | నర్సంపేట |
| చల్లా ధర్మారెడ్డి (టి.డి.పి) | పరకాల |
| వినయ భాస్కర్ (టి.ఆర్.ఎస్.) | వరంగల్ వెస్ట్ |
| కొండా సురేఖ (టి.ఆర్.ఎస్.) | వరంగల్ ఈస్ట్ |
| ఆరూరి రమేష్ (టి.ఆర్.ఎస్.) | వర్ధన్నపేట |
| మధుసూదనాచారి (టి.ఆర్.ఎస్.) | భూపాలపల్లి |
| అజ్మీరా చందూలాల్ (టి.ఆర్.ఎస్.) | ములుగు |

## ఖమ్మం జిల్లా

| | |
|---|---|
| పి.వెంకటేశ్వర్లు (వై.కా.పా.) | పినపాక |
| కోరం కనకయ్య (కాంగ్రెస్) | ఇల్లందు |
| పి. అజయ్‌కుమార్ (కాంగ్రెస్) | ఖమ్మం |
| ఆర్. వెంకటరెడ్డి (కాంగ్రెస్) | పాలేరు |
| మల్లు భట్టి విక్రమార్క (కాంగ్రెస్) | మధిర |
| మదన్‌లాల్ (వై.కా.పా.) | వైరా |
| ఎస్. వెంకటవీరయ్య (టి.డి.పి) | సత్తుపల్లి |
| జలగం వెంకట్రావు (టి.ఆర్.ఎస్.) | కొత్తగూడెం |
| టి. వేంకటేశ్వర్లు (వై.కా.పా.) | అశ్వారావు పేట |
| సున్నం రాజయ్య (సి.పి.యం) | భద్రాచలం |



దేశవ్యాప్తంగా గిరిజనులకు ఆహార భద్రతను కల్పించేందుకు పలు రకాలుగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి టి. విజయకుమార్, ఐఏఎస్, అన్నారు. ఆయన 12.6.2014 న ఎ.ఎం.ఆర్.-అపార్డ్‌లో జరిగిన చెంచు మహిళల సంఘాల సమగ్ర గిరిజనాభివృద్ధి కార్యక్రమం క్రింద ఏ విధంగా పని చేస్తున్నాయి. ఎలాంటి కార్యక్రమా

# దేశ వ్యాప్తంగా గిరిజనులకు ఆహార భద్రత మెరుగుపరచాల్సిన అవసరం ఉంది, చెంచుల అభివృద్ధి పథకం అమలుపై సమీక్ష

**లను ఆహార భద్రత విషయమై చర్యలు తీసుకొంటున్నారు అనే విషయాలను ఆయా చెంచు మహిళా సంఘాల ప్రతి నిధులు వివరించిన విషయాలను సేకరించారు. ఈ మహిళా స్వయం సహాయక సంఘాలు ఏ విధంగా పనిచేస్తూ వారికి ఆహార భద్రతను కల్గిస్తున్నాయనే అంశాలను గూర్చి సమీక్ష చేశారు.**

వారు వివరించిన వివరణలకు తగిన విధాన నిర్ణయాలను చేయవలసిందిగా ప్రాజెక్టును (చెంచుల) అమలు చేయు అధికారులకు టి. విజయ్‌కుమార్ ఆదేశాలు జారీ చేసారు. మహిళలను సాధికారతను తెలియచేయుట వలన మొత్తం ఆ కుటుంబంలో ఏ విధమైన మార్పులు వచ్చాయని వివరించుతూ వారు విద్యను నేర్చుకొని కొందరు మహిళలు 10వ తరగతి పాస్ అయినట్లు చెప్పారు. తమ పిల్లలను డిగ్రీ బి.టెక్. చదివించుతున్నట్లు మహిళలు తమ అనుభవాలను వివరించారు.

ఏ పథకం అమలునైన చిత్త శుద్ధితో చేసిన యెడల దాని ఫలితాలు స్పష్టంగా తెలుస్తాయి. అదే రీతిలో గిరిజనులు ఆహార భద్రత కల్పించుటలో ప్రభుత్వం అధిక శ్రద్ధ తీసుకొంటుంది. ఈ కార్యక్రమంలో



శ్రీ జగన్నాధం, చత్తిస్‌ఘర్, మహారాష్ట్రల నుండి వచ్చిన గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఈ సెమినార్ నిర్వహణ పర్యవేక్షణను టిఎమ్‌కె గాంధీ, అపార్డు ఫ్యాకల్టీ చేశారు.

ఈ ఇంటరేక్షన్ సెషన్ ద్వారా అభివృద్ధి పొందిన గిరిజనులు నుండి అదనపు కార్యదర్శి ఫీడ్‌బ్యాక్‌ను సేకరించారు. ఆ పథకం మరింత సమర్థవంతంగా అమలు చేయుటకు, తగు సూచనలు చేయుటకు వారి జీవితాలలో మరింత వెలుగు నింపి చెంచుల బాగోగులు పెరుగునట్లు చూడడం ఎంతో ముదావాహం.

**సి.ఎం.పి.**

# జిల్లా ప్రణాళికా కమిటి స్వరూపం - లక్ష్యం - విధులు

**ప్రణాళికలలో ప్రజల భాగస్వామ్యం గుర్తించిన తర్వాత. ఇటీవలే జిల్లా ప్రణాళిక కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయాన్ని తెలియచేస్తూ చార్టు ద్వారా కమిటీ స్వరూపం - లక్ష్యాలు విధులు వివరించాలి.**

***చార్టు :25***

జిల్లా ప్రణాళిక కమిటి స్వరూపం

జిల్లా పరిషత్ అధ్యక్షులు

↓

మెంబరు సెక్రటరి (కలెక్టరు)

↓

సభ్యులు

↓

- నామినేటు చేయబడిన సభ్యులు-3
- ఎన్నుకోబడిన సభ్యులు-20
- శాశ్వత ఆహ్వానితులు (జిల్లాకు చెందిన యం.పి., యం.ఎల్.ఏ, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ మరియు కార్పొరేషన్ల ఛైర్మన్లు)

*మొత్తం సభ్యుల సంఖ్య 25 (శాశ్వత ఆహ్వానితులు మినహా)*

జిల్లా ప్రణాళిక స్థాయిలు

| | |
|---|---|
| జిల్లా ప్రణాళిక కమిటీ | - తుది ఆమోదం |
| ↑ | - మండల పరిషత్ ప్రణాళికల క్రోడీకరణ |
| జిల్లా స్థాయి ప్రణాళిక | - మున్సిపాలిటీలు, కార్పోరేషన్ల ప్రణాళికల క్రోడీకరణ |
| ↑ | - జిల్లా ప్రణాళిక |
| మండల స్థాయి ప్రణాళిక | - గ్రామ ప్రణాళికల క్రోడికరణ |
| ↑ | - మండల ప్రణాళిక |
| గ్రామ స్థాయి ప్రణాళిక | - సూక్ష్మ ప్రణాళిక |

ప్రణాళికా దశలు : జిల్లా ప్రణాళికా కమిటీ స్వరూపాన్ని తెలియజేసిన తర్వాత ప్రణాళికలు రూపొందించడంలో వివిధ దశలను వివరించాలి.

ప్రణాళిక దశలు

సమస్యలు గుర్తింపు

↓

వనరుల గుర్తింపు

↓

లక్ష్యనిర్దేశ్యం-ప్రాధాన్యతల ఎంపిక

↓

ప్రాజెక్టుల తయారు

↓

అమలుకు వనరులు సమకూర్చడం

↓

పర్యవేక్షణ

## సూక్ష్మ ప్రణాళిక

ప్రణాళిక దశలను వివరించిన తర్వాత గ్రామ స్థాయి సూక్ష్మ స్థాయి ప్రణాళిక ఏ విధంగా రూపొందిస్తారు? ఎలాంటి అంశాలను ప్రణాళిక రూపొందించడంలో ప్రాతిపదికగా తీసుకుంటారు? ప్రణాళిక రూపొందించడంలో ఎవరి సహకారం అవసరం? అను అంశాలను 'మన ఊరు' చిత్రం ద్వారా తెలియపరచాలి.

***చిత్రం చూపించిన తర్వాత ఈ క్రింది ప్రశ్నలను అడుగుడుతూ చిత్రాన్ని విశ్లేషించాలి.***

- సర్పంచ్ కాలువ కట్టిస్తుంటే ప్రజలు ఎందుకు అడ్డుపడ్డారు?
- సర్పంచ్ గ్రామంలో కాలువ, రోడ్డు పనులను చేయించాలనుకున్నా ఎందుకు చేయించలేకపోయాడు?కారణాలు ఏంటి?
- ప్రజలందరూ కలసి సర్పంచ్ దగ్గరకు ఏ పని మీద వచ్చారు?
- పైపు లైనులు వేసే విషయంలో ప్రజలందరూ ఎందుకు కలసి వచ్చారు?
- సమస్యలు తెలుసుకోవటానికి ఏపద్ధతులు ద్వారా గ్రామస్థులు సమాచారాన్ని సేకరించారు?
- ఇంటింటి సర్వే ద్వారా వారు ఎలాంటి సమాచారాన్ని సేకరించారు?
- గ్రామంలోని పెద్ద వాళ్ళతో మాట్లాడటం వల్ల ఎలాంటి ఉపయోగం ఉంది?
- గ్రామంలోని గ్రామీణవృత్తుల పరిస్థితి ఎలా ఉంది?
- గ్రామంలోని నీటి వనరుల పరిస్థితి ఎలా ఉంది?
- గ్రామ చిత్ర పటం గీయటం ద్వారా వారు ఏ సమస్యలను గుర్తించారు? వాటి పరిష్కారాలను ఎలా కనుగొన్నారు?
- సేకరించిన సమాచారాన్ని ప్రాధాన్యత క్రమంలో ఎలా ఉంచారు?
- త్రాగు నీటి, సాగునీటి సమస్యలను వారు ఎలా పరిష్కరించు కోగలిగారు?
- జీవన ప్రమాణాలను ఏ విధంగా పెంచుకోగలిగారు?
- సమస్యల పరిష్కారంలో ప్రజల భాగస్వామ్యం ఏఏ దశలో ఉంది?
- కాలువ పనికి, రోడ్డు పనికి కలసిరాని ప్రజలు తర్వాత ఎందుకు కలిసి వచ్చారు.?

## మండల ప్రణాళిక

గ్రామ స్థాయి ప్రణాళిక గ్రామ ప్రజల భాగస్వామ్యంతో రూపొందించబడుతుంది. మండల స్థాయి ప్రణాళికలో సమాచారం ఆధారంగా వివిధ శాఖల సమన్వయంలో అధికారులు ప్రణాళికలు రూపొందిస్తారు అనే స్పష్టత కలిగించాలి.

## మండల పరిషత్ సెక్టార్లు

మండల పరిషత్ కేటాయించిన 13 రంగాలను చార్టు ద్వారా వివరించాలి. 13 రంగాల ఆధారంగా మండల స్థాయి ప్రణాళికను రూపొందిస్తారని తెలియజేస్తారు.

## మండల పరిషత్‌కు బదిలీ చేయవలసిన అంశాలు

*(సెక్షన్ - 161 , షెడ్యూల్డు-2)*

**వ్యవసాయ అనుబంధ రంగాలు :** వ్యవసాయం, పశు సంవర్ధన, మత్స్య పరిశ్రమ

**మానవ వనరులు :** విద్య, సాంఘిక విద్య, ఆరోగ్యం, గ్రామీణ పారిశుద్ధ్యం

**సాంఘిక రంగం:** మహిళా సంక్షేమం, సాంఘిక సంక్షేమం, అత్యవసర సహాయం, సామాజిక అభివృద్ధి

**ఉపాధి మౌలిక సదుపాయలు :** సహకారం, గృహ పరిశ్రమలు, స్వయం సహాయక కార్యక్రమాలు, కమ్యూనికేషన్లు

## మండల వనరుల గుర్తింపు

పాల్గొనేవారిని గ్రూపులుగా విభజించి మండల వనరులను పటంపై ప్రక్రియను చేపట్టాలి. వనరుల గుర్తింపు ప్రధానంగా వ్యవసాయ రంగాన్ని దృష్టిలో ఉంచుకొని చేయాలి.

*ప్రక్రియ :*

1. శిక్షణార్ధులను గ్రూపులుగా చేయటం
2. సంబంధిత మండల మ్యాప్‌లను గ్రూపులకు ఇవ్వడం.
3. వనరులపై స్పష్టత కలిగించటం.

ఉదా : వ్యవసాయ భూములు, చెరువులు, నీటి పారుదల సౌకర్యాలు, నేల రకాలు, వివిధ పంటలు మొదలైనవి ఏవిధంగా మండలంలో ఉన్నాయో గుర్తించమని చెప్పాలి.

4. గ్రూపులో ఒకరు వచ్చి గుర్తించిన వనరులను సద్వినియోగం చేసుకోవడానికి గల అవకాశాలను, చేపట్టాల్సిన చర్యలను చర్చించాలి.

5. ఫెసిలీటేటర్ వనరులు గుర్తింపు ప్రాధాన్యతను తెలియజేస్తూ ముగింపు ఇవ్వాలి.

## మండలంలో వ్యవసాయ రంగం- రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు

వనరుల పటంలో వనరులు గుర్తించిన తరువాత ప్రధానంగా వ్యవసాయ రంగానికి మండల పరిషత్తు ఉన్న సంబంధాన్ని తెలియజేయాలి. ప్రణాళిక తయారు చేయడంలో వ్యవసాయ రంగానికి మండల ప్రాధాన్యతను గుర్తించేటట్లు తెలియజేయాలి. రైతు పరిస్థితి అనే చార్టులోని బొమ్మ చూపించి రైతు పరిస్థితి పట్ల అవగాహన కల్పించాలి. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను డెల్ఫీ పద్ధతి ద్వారా గుర్తించి ర్యాంకింగ్ ఇవ్వాలి. (సమయా భావం వలన గానీ, పాల్గొనేవారిలో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండటం వలన గానీ, డెల్ఫీ పద్ధతి ఉపయోగించలేకపోతే 'మేథోమధనం' పద్ధతి ద్వారా ఈ సెషన్ నిర్వహించవలెను.)

*డెల్ఫీ పద్ధతి :*

- ★ పార్టిసిపెంట్స్‌ను 3 లేదా 4 గ్రూపులుగా చేసి ఫ్లాష్ కార్డులను ఇచ్చి వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను దానిపై వ్రాయమని చెప్పాలి.
- ★ తరువాత పార్టిసిపెంట్స్ అందరిని ఆ కార్డులను నేలపై వరుసగా పేర్చమని కామన్‌గా ఉన్నవి తీసివేసి ప్రాధాన్యతా క్రమంలో వారినే పెట్టమని చెప్పాలి.

★ తరువాత సమస్యలకు ర్యాంకింగ్ ఇవ్వాలి. వ్యవసాయ రంగంలో రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? అని అడిగి పార్టిసిపెంట్స్ సమాధానాలకు వాటి తీవ్రతను బట్టి ర్యాంకింగా ఇవ్వాలి.

*మేథో మథనం :* పై సమస్యలను పరిష్కారానికి యం.పి.టి.సి.లుగా మనం ఏం చేయగలం? అని చర్చను కొనసాగించాలి,

పరిష్కారాలు రాబట్టాలి. వీలును బట్టి ఆ సమస్యల ప్రక్కనే పరిష్కారాలను వ్రాయించాలి.

వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ క్రింది విధంగా పార్టిసిపెంట్స్ గుర్తించే అవకాశం ఉంది.

### వ్యవసాయం - రైతుల సమస్యలు

★ విద్యుత్ సరఫరా లోపం - తక్కువ గంటలు సప్లయి
★ నీటి పారుదల సౌకర్యం - పూడికలు తీయడం
★ నకిలీ పురుగుమందులు
★ నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు
★ విత్తనాల కొరత
★ పంట నష్టం
★ గిట్టుబాటు ధర
★ మార్కెట్ సదుపాయాలు
★ ఋణ సదుపాయం

*ప్రస్తుతం అమలులో ఉన్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు-తీరుతెన్నులు పద్ధతి:*

పై విధంగా వ్యవసాయ రంగంలో ఉన్న సమస్యల్ని ఏ విధంగా పరిష్కరించవచ్చో వారి ద్వారానే చెప్పించిన తర్వాత, వ్యవసాయ రంగంలో అనుసరించాల్సిన నూతన పద్ధతులు మరియు వివిధ వ్యవసాయ అభివృద్ధి పథకాలపై ముందే తయారు చేసుకొన్న చార్టును చూపించి ఒక్క అంశాన్ని తీసుకొని ఈ క్రింది విధంగా చర్చించాలి.

★ ప్రస్తుతం ఇది అమలులో ఉందా?
★ అమలులో ఉంటే అమలు తీరుతెనన్నులు ఎలా ఉన్నాయి?
★ అమలులో లేకుంటే కారణమేమిటి?
★ ఇవి ఇంకా పటిష్టంగా అమలు చేయాలంటే ఏమి చేయాలి?

**వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు - నూతన వ్యవసాయ విధానాలు**

★ మైక్రో ఇరిగేషన్
★ డి.ఎ.ఆర్.టి. సెంటర్
★ రైతు మిత్ర సంఘాలు
★ స్థానిక విత్తన సేకరణ కేంద్రాలు
★ పచ్చిరొట్ట ఎరువులు
★ వర్మికంపోస్టు
★ భూసార పరీక్షలు
★ పంట రుణాలు
★ కిసాన్ క్రెడిట్ కార్డులు
★ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఇతర కార్యక్రమాలు.

### వ్యవసాయ అభివృద్ధిలో మండల పరిషత్ పాత్ర

వ్యవసాయ రంగంలో మండల పరిషత్ పాత్రను జి.ఓ.యం.యస్ నెం. 127 తేది : 1-5-99, మరియు పంచాయతీరాజ్ చట్టం 1994 ఆధారంగా తెలియపరచాలి. మండల పరిషత్ కార్యక్రమాలలో వ్యవసాయరంగం అత్యంత కీలకమైనదని తెలియజేసి, ఈ రంగాన్ని పటిష్టపరచడానికి మండల పరిషత్ ప్రత్యేక చర్యలను తీసుకోవాలని గుర్తింపచేయవలెను.

*పద్ధతి :* వ్యవసాయ రంగంలో మండల పరిషత్ పాత్ర గురించి చార్టులో ఉన్న అంశాలను ముందే విడివిడిగా ఫ్లాష్ కార్డులపై స్కెచ్‌లతో పెద్దగా రాసి ఉంచుకోవాలి.

### వ్యవసాయరంగం - మండల పరిషత్ పాత్ర

సబ్సిడీపై, స్ప్రింక్లర్లు, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, టిల్లర్లు, పైపులు పంపిణీ లబ్ధిదారుల ఎంపిక.

★ వ్యవసాయ సంబంధిత అవగాహన క్షేత్రాల ఏర్పాటు
★ పంట నష్టం అంచనా - అధికారులకు సమాచారం - బాధితులను ఆదుకోవడం
★ రోగాలు, తెగుళ్ళు సంభవించినప్పుడు అధికారులరు సమాచారం.
★ ఖరీఫ్, రబీ ప్రణాళిక తయారి.
★ మండల పరిషత్ మీటింగులో సమీక్షలు వ్యవసాయ అధికారి హాజరు.
★ వర్మి కంపోస్ట్ తయారికి గ్రామాల గుర్తింపు.
★ భూసార పరీక్షలు నమూనాల సేకరణ.
★ రైతు శిక్షణా కేంద్రాల్లో శిక్షణకు రైతుల ఎంపిక.
★ వ్యవసాయంలో మార్పులపైన, నూతన విధానాలపైన రైతులు మహిళలకు శిక్షణ.
★ వ్యవసాయ శాఖ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల అమలుకు పంచాయతీ రాజ్ సంస్థలకు నిధులు విడుదల.

ఫ్లాష్ కార్డులను పార్టిసిపెంట్స్‌లో కొంచెం చురుకుగా ఉన్న వారికి ఇచ్చి పెద్దగా అందరికీ వినబడేలా చదవమనాలి. ఒక అంశం చదవగానే ఆ అంశానికి సంబంధించి ప్రస్తుతం ఉన్న పరిస్థితి పాల్గొన్నవారిని తెలియజేయమనాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని మరింత మెరుగుపర్చడానికి ఉన్న అవకాశాలను కూడా చర్చ ద్వారా గుర్తింప చేయాలి. ఈ విధంగా మొత్తం అంశాలపై చర్చ కొనసాగించి తర్వాత చార్టును చూపించి సమ్ ఆప్ చేయాలి.

ఈ సెషన్ నడుస్తున్నంత సేపు ఫెసిలిటేటర్స్ పార్టిసిపెంట్స్‌ను ఉత్సాహ పరుస్తూ పాల్గొనేలా చేయాలి. కానీ ఎట్టి పరిస్థితులలో ఉపన్యాస పద్ధతిలో ఈ సెషన్ నిర్వహించరాదు.

*గమనింప చేయాల్సిన అంశం :*

మండల పరిషత్‌కు కేటాయించిన అంశాలలో వ్యవసాయం అత్యంత కీలకమైనది. ప్రస్తుతం హత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఈ పరిస్థితిని మండల స్థాయిలో ఎంతో కొంత మార్చి వ్యవసాయ రంగాన్ని ఆదుకొనే అవకాశం ఉన్న ఏకైక సంస్థ మండల సంస్థ మండల పరిషత్. మండల పరిషత్ చొరవ తీసుకొని తమకు ఉన్న అధికారాలతో వ్యవసాయ శాఖ సమర్థవంతంగా పనిచేసేలా కృషి చేయాలి.

*- సిడిపిప*

## స్వచ్ఛంద సంస్థలు/ ప్రభుత్వేతర సంస్థలు

ప్రజాస్వామ్య సమాజంలో స్వచ్ఛందత అనేది సమాజ కార్యక్రమాలలో పాలుపంచుకోవటానికి ఒక మార్గం. ఇది స్వచ్ఛంద సంస్థలు/ప్రభుత్వేతర సంస్థల రూపంలో మనకు కనిపిస్తుంది. పూర్వ కాలంలో ప్రజలు తమ భావాలను, నైపుణ్యాలను, జ్ఞానాన్ని, వనరులను సమాజంలోని తమ తోటి వ్యక్తులతో పంచుకొనేవారు. ఆధునిక యుగంలో వచ్చిన స్వచ్ఛంద సమాజం అవసరాలకు అనుగుణంగా రూపాంతరం చెందినవి.

ప్రభుత్వేతర మరియు స్వచ్ఛంద సంస్థలు విపత్తులు నిర్వహణపై అనుభవంతో కూడిన స్వచ్ఛంద సేవలను వినియోగించటానికి మానవ వనరుల ఎంపిక కార్యక్రమాలు నిర్వహించటంలో స్వేచ్ఛ, సరళతరమైన నియమ నిబంధనలు ఉండటం వలన వారు క్రియాత్మకంగా అవసరాలను బట్టి వెంటనే తమ స్పందనా చర్యలను చేపట్టటానికి అవకాశం ఉంటుంది. విపత్తులు ఏర్పడినప్పుడు ఈ సేవలను ప్రభుత్వ యంత్రాంగం విపత్తు నిర్వహణలో వినియోగించుకోవచ్చును.

ఫలవంతమైన సమన్వయం, కనీస ప్రమాణాలతో కూడిన, ప్రజలందరికీ ఒకే విధమైన అత్యవసర సేవలను అందించటానికి ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థల మధ్య సమాచార బదిలీ, వారు

* మృత కళేబరాలను తొలగించటం.
* అత్యవసర సహాయక చర్యలను చేపట్టడానికి స్వచ్ఛంద సేవకుల సేకరణ మరియు వనరుల సమీకరణ.

*విపత్తు తర్వాత:*

* పునర్నిర్మాణ కార్యక్రమాలలో తగిన సాంకేతిక మరియు వనరులను సహాయం, ఆర్థిక రుణాలు పొందటంలో సహాయపడటం.
* తాత్కాలిక శిబిరాలలో ప్రభుత్వ సహాయమునకు సంబంధించి వివరాలు అందించటానికి సమాచార కేంద్రాలను నిర్వహించటం.
* ప్రభుత్వ సహాయాన్ని ప్రజలకు పంపిణీ చేయటం.
* ట్రాఫిక్ కార్లను నియంత్రించటం.
* పుకార్లను నిరోధించటం.
* అల్లరి మూకలను నియంత్రించటం.
* తాత్కాలిక శిబిరాలను నిర్వహించటం.
* మానసిక చికిత్స.
* తాత్కాలిక ఆహార రక్షణ.

# విపత్తుల నిర్వహణలో ప్రభుత్వేతర సంస్థలు

నిర్వర్తించవలసిన కార్యక్రమాలపై సమావేశం ఏర్పాటు చేసుకొని, వారి వద్ద ఉన్న మానవ మరియు ఆర్థిక వనరులను అంచనా వేసుకొని వాటి ఆధారంగా ప్రణాళిక తయారుచేసుకోవాలి. విపత్తులో ఎవరు ఏమి చేయాలి అని జాబితా తయారు చేసుకోవాలి.

విపత్తులు ఏర్పడినప్పుడు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ప్రజలకు స్వచ్ఛంద మరియు ప్రభుత్వేతర సంస్థల సహాయంతో ఆపదలో ఉన్న ప్రజలకు సత్వరం సహాయం అందచేయవచ్చును.

విపత్తుల నిర్వహణలో భాగంగా ప్రభుత్వేతర సంస్థలకు క్రింద పేర్కొన్న అంశాలలో భాగస్వామ్యం కల్పించవచ్చు విపత్తులకు ముందు:

* విపత్తులు, విపత్తుల వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించటం.
* స్థానిక స్వచ్ఛంద సహాయకులకు శిక్షణ.
* స్థానిక ప్రజల మరియు సముదాయ ఆధారిత సంస్థలతో కలిసి సమాజ స్థాయి ప్రణాళిక తయారుచేయుట.

*విపత్తులు సంభవించిన సమయములో:*

* విపత్తుల సమయంలో ప్రజలను సురక్షిత ప్రదేశాలకు స్థానిక ప్రజల సహకారంతో తరలించాలి.
* ఆపదలో చిక్కుకున్న వారిని వెదకటం మరియు రక్షించటం.
* తాత్కాలిక శిబిరాలలో ఆహారం, నీరు, మందులు మరియు అత్యవసర సేవలు అందించటం.
* నష్టాలను అంచనా వేయటం.
* ప్రథమ చికిత్స అందించటం.
* ప్రజలకు మౌలిక సదుపాయల ఏర్పాటు యథాస్థితికి చేరుటకై చర్యలు.
* జీవనోపాధులను యథాస్థితికి తెచ్చుట.
* ప్రత్యామ్నాయ జీవనోపాధులపై శిక్షణ.
* మైక్రో క్రెడిట్ ఏర్పాటు చేయటం.

## విపత్తుల యాజమాన్యంలో గ్రామపంచాయతీ పాత్ర

*విపత్తు ఏర్పడక ముందు :*

* విపత్తు ముప్పు ఉన్న ప్రాంతాలు మరియు ఆస్తులను గుర్తించటం.
* స్వచ్ఛంద బృందాలు ఏర్పాటు చేసుకొని శిక్షణ ఇచ్చుట.
* విపత్తులలో చేయవలసిన మరియు చేయకూడని పనులపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి.
* తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేయటానికి తగిన సురక్షిత ప్రదేశాలను గుర్తించటం.
* విపత్తులలో వృద్ధులను, అంగవైకల్యం కలిగిన వారిని పిల్లలు, మహిళలను తరలించటానికి వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలి.
* విపత్తులలో వినియోగించుకోవటానికి వీలుగా ఆహార ధాన్యాలను మరియు మంచి నీరు నిల్వ చేయుట.
* విపత్తుల హెచ్చరికలను ప్రజలందరికీ తెలిసే విధంగా వివిధ సాధనాల ద్వారా తెలియజేయుట.
* సహాయక శిబిరాలలో పారిశుద్ధ్య/ మరుగుదొడ్లు మరియు వైద్య సౌకర్యాల ఏర్పాటు.

*విపత్తుల సమయంలో:*

★ మొదటి హెచ్చరిక వెలువడగానే తాత్కాలిక శిబిరాలు/సహాయక శిబిరాలను ఏర్పాటు చేయటం, ఆహారధాన్యాలను మరియు మంచినీటిని ప్రజలకు మరియు పశువుల కొరకు నిల్వచేయటం.

★ రెండవ హెచ్చరిక వెలువడగానే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి రక్షణ మరియు ఇతర కార్యాచరణ బృందాలను వేగిరపరచటం.

★ విపత్తులలో తప్పిపోయిన/గల్లంతైన వ్యక్తులను వెతకటం.

★ మృత దేహాలు మరియు మృత కళేబరాలను వెదుకుట, గుర్తించటం మరియు తొలగించటం.

★ తాత్కాలిక శిబిరాలలో ఉన్న బాధితులందరికీ మంచినీరు, ఆహారం మరియు వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకొనటం.

★ విపత్తు మూలంగా ఏర్పడిన ప్రాణ మరియు ఆస్తి నష్టాలను నిర్ధారించటంలో ప్రభుత్వానికి సహాయం చేయటం.

★ అవసరమైన, అత్యవసర మరమ్మత్తులు చేయటం.

★ పశువుల కోసం వైద్యసహాయ బృందాలను ఉంచటం.

★ అంటువ్యాధులు రాకుండా చర్యలు చేపట్టటం.

★ వార్తా రవాణా, సమాచార నిర్వహణ.

★ విపత్తులలో ఆస్తులు నష్టపోయిన ప్రజలకు పునరుద్ధరణలో సహాయపడటం.



*విపత్తుల తరువాత:*

★ మృతుల సంఖ్యను నిర్ధారించుట.

★ విపత్తుల తరువాత పునరావాస చర్యలకు సంబంధించిన సహాయాన్ని చట్ట ప్రకారం బాధితులకు అందేలా చూడటం.

★ పారిశుద్ధ్యం, మంచినీటి నీటి వనరులు మరియు రోడ్లను యధాస్థితికి తీసుకురావటం.

★ విపత్తుల నష్టాల అంచనాపై ప్రభుత్వ శాఖలకు సహాయమందించటం.

★ విపత్తు తాకిడికి గురి అయిన బాధితులను గుర్తించడం మరియు సహాయ పంపిణీలో సహాయపడటం.

★ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజా, ప్రభుత్వ భవనాలు మరియు ఇళ్ళకు సంబంధించి పునర్నిర్మాణ ప్రణాళికలలో మండల మరియు జిల్లా స్థాయి శాఖలకు సహాయపడటం.

★ భవన మరియు ఇతర కట్టడాలకు సంబంధించి సురక్షితంగా ఉండటానికి కనీస ప్రమాణాలు పాటించేలా చూడటం.

★ దీర్ఘకాలం ఉపశమన ప్రణాళిక రూపకల్పనలో మరియు మండల, జిల్లా అభివృద్ధి ప్రణాళికలో సహాయపడటం.

★ తమ పరిధిలోని ప్రజలు ప్రాణ మరియు ఆస్తులను పరి రక్షించేందుకు వీలుగా బీమాను చేసుకొనేలా ప్రోత్సహించడం.

## విపత్తులు - మహిళలు ఎదుర్కొనే సమస్యలు

★ వైద్యం.

★ ఒంటరిగా ఉన్న మహిళలు నిరాశ్రయులు కావటం.

★ ఎక్కువ బాధ్యత పెరగటం.

★ నిస్సహాయత ఎక్కువ కావడం.

★ ఇంట్లో తగాదాలు మరియు కొట్టుకోవడం ఎక్కువ కావడం.

★ విపత్తు తరువాత లైంగికంగాను, శారీరకంగాను వారిపై అత్యాచారం చెయ్యడం జరగడం.

★ తమపై జరిగిన అత్యాచారం గురించి చెప్పుకోరాదని బలవంతం పెట్టడం.

★ శిబిరాల్లో ఉన్న మహిళలకు ఏకాంతంగా ఉండటానికి అవకాశం లేకపోవటం.

★ ఆరోగ్య అవసరాలు.

★ గర్భిణీ, బాలింతలకు తగిన సౌకర్యాలు లేకపోవడం.

★ మహిళలు ఎక్కువ మానసిక ఒత్తిడికి గురౌతారు. వివిధ శారీరక, సామాజిక మరియు ఆర్థిక కారణాల వల్ల ప్రత్యేకంగా భర్తలను పోగొట్టుకున్న మహిళలు ఒంటరితనం వల్ల ఎక్కువ ఒత్తిడికి గురి అవుతారు.

★ వరదలు, తుఫానులప్పుడు, మహిళలు, పిల్లలు ఎక్కువ బలహీనతకు గురికావచ్చు ఈదడం, పరుగెత్తడం మొదలైనవి రాకపోవడం వలన ఎక్కువ మంది మహిళలు వారి ప్రాణాలని వారే కాపాడుకోలేకపోవచ్చు.

★ ఎక్కువగా శిబిరాలలో, ఇళ్ళల్లో పురుషుల నుండి లైంగిక కోరికలు తీర్చమని మహిళలపై ఒత్తిడి.

★ శిబిరాలలో మహిళలకు అవసరమైన స్నానపు గదులు, మరుగుదొడ్లు లేకపోవడం.

★ శిబిరాలలో బట్టలు మార్చుకోవడానికి, మరుగు లేకపోవడం, అలాగే నిద్రించేటప్పుడు ఒంటిని పూర్తిగా కప్పుకోవడానికి దుప్పట్లు లేకపోవడం.

★ సహాయ కార్యక్రమాల నుండి వచ్చే సౌకర్యాలను, లబ్ధిని ఎక్కువ సేపు పిల్లలను ఎత్తుకొని క్యూలో నిలబడి పొందలేకపోవడం.

★ బ్రతకడానికి కొన్నిసార్లు బలవంతంగా సమస్యలతో పాటు అనేక ఇతర సమస్యలను మహిళలు ఎదుర్కొనవచ్చు.

*ఆ సమస్యలను పరిష్కరించటంలో క్రింది జాగ్రత్తలను పాటించాలి*

★ వారి భావాలను, భయాలను ఇతరులతో పంచుకోవటానికి సహాయపడటం.

★ వారికి ఇష్టమైన పనులు చేసుకునేందుకు ప్రోత్సహించటం.

★ వారి భర్తలు, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని వారికి తెలియచేయటం.

★ విపత్తులు సంభవించినప్పుడు మహిళలు వారిని వారు ఎలా రక్షించుకోగలరో వారికి శిక్షణ ఇవ్వడం.

★ శిబిరాలలో ఉన్నప్పుడు మహిళలు జట్టుగా ఎలా ఉండాలో, ఒకరికి ఒకరు ఎలా సహాయ పడగలరో మాక్ డ్రిల్స్ ద్వారా తర్ఫీదు ఇవ్వడం.

★ స్వయం సహాయక సంఘంగా తయారు చేసి వారిలో వారు ఎలా సహాయపడగలరో తెలియచేయడం. వారి బాధను, వారికి ఏర్పడిన నష్టం గురించి భావాలను పంచుకునేందుకు ప్రోత్సాహించటం, పునర్నిర్మాణ కార్యాక్రమాలలో పాల్గొనటం.

★ మహిళల రక్షణకు, మహిళలే ఒక బృందంగా ఏర్పడటం, శిబిరాలలో కావలసిన వసతులను జట్టుగా సాధించుకోవడం.

★ ఇళ్ళు కట్టుకోవడానికి నష్ట పరిహారం పొందడం, జీవనోపాధి పొందడానికి, పిల్లల చదువుకు సహాయాన్ని ప్రభుత్వ సంస్థలు, మహిళల ద్వారా అమలు చేయటం. ఉదా: కడలూర్‌లోని ఒక శిబిరంలో మగవారు తమకు వచ్చిన నష్టపరిహార డబ్బుని తాగుడు కోసం ఖర్చు పెట్టడం, అక్కడ ఉన్న కార్యకర్తలు ఆ సహాయాన్ని మహిళల ద్వారా అందించటంతో అది వారి కుటుంబానికి ఉపయోగించుకోగలిగారు.

★ మహిళలు ఉన్న శిబిరాలలో భద్రత మొదలైనవి కల్పించాలి.

★ సహాయ కార్యక్రమాలలో మహిళలకు ప్రత్యేకంగా ప్రణాళిక చేయటం.

★ విపత్తుల తరువాత మహిళా సంఘాలు వారి నుంచి డేటా తీసుకోవడం, వారి ద్వారా కార్యక్రమాల అమలు చేపట్టడం.

★ సమాజంలో మహిళల నాయకత్వాన్ని పెంపొందించి విపత్తుల సమయంలో వారిని వారు సంరక్షించుకొని, ఇతరులకు సహాయపడేటట్లు తయారు చేయడం.

★ మహిళలకు ఆరోగ్య సదుపాయాలు అందేటట్లు జాగ్రత్త తీసుకోవాలి.

★ విపత్తులో పని చేసేటప్పుడు ప్రభుత్వం/ సంస్థలు మహిళా సిబ్బందిని నియమించినప్పుడు అక్కడ మహిళలో కొంత ధైర్యాన్ని నింపవచ్చు. ముఖ్యంగా మహిళ పోలీసులు, నర్సులు, మహిళ డాక్టర్స్ ఒక టీమ్‌గా వెళ్ళి వారికి సహాయాన్ని అందించవచ్చు.

★ గ్రామ అత్యవసర ప్రణాళికలో మహిళలకు/పిల్లలకు ప్రత్యేకంగా కొంత ఆర్థిక వనరులను వారి అవసరాల కోసం కేటాయించాలి.

## విపత్తులో పిల్లలు ఎదుర్కొనే సమస్యలు

ఏదైనా మార్పు కలిగినప్పుడు పిల్లలు దానికి సర్దుకునేందుకు చేతకాక చాలా క్షోభకు గురి అవుతారు. వారు పిల్లలే కదా అని జరుగుతున్న దాని గురించి వారికి ఎవరూ చెప్పరు. వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేయటం జరుగుతుంది. అందువల్ల వారికి ఏమి అర్థం కాకుండా అయోమయంగా ఉంటుంది.

కాబట్టి వారు పెద్దల సాన్నిధ్యంలో ఉండాలని కోరుకుంటారు. ఎందుచేతనంటే తమ భయాలను పోగొట్టేందుకు జరుగుతున్న దాని గురించి తెలుసుకోవటానికి వారికి అదొక్కటే మార్గం. సమస్యలను ఎలా పరిష్కరించాలో వారికి తెలియదు. భౌతికంగానూ, భావాత్మకంగాను వారు తమ పెద్దల మీద ఆధారపడతారు. శబ్దాలు, కేకలు, పరుగెత్తడం ఆందోళన మరియు కంగారు, ఆప్తుల నుండి వేరు కావడం, వారికి సుపరిచితమైన పరిసరాల నుండి దూరం కావడం, తిండి, నీరు కోసం అలమటించడం ఇవన్నీ పెద్దల కంటే పిల్లల్నే ఎక్కువగా బాధిస్తాయి.

*పిల్లల సమస్యలు:*

★ పక్క తడుపుకోవడం

★ ఆకలిలేక పోవడం

★ మాట్లాడటానికి సంబంధించిన సమస్యలు

★ చీకటిని చూసి భయపడటం

★ ఏడవటం, అరవటం

★ ఎప్పుడూ వారి పెద్దలను అంటిపెట్టుకుని ఉండాలని కోరుకోవడం

★ పెద్ద చప్పుడైతే భయపడటం

★ నిద్ర లేవగానే ఏడవటం, ఒంటరిగా నిద్రపోక పోవడం, పీడకలలు రావడం.

★ శారీరక సమస్యలు - తలనొప్పి, కడుపు నొప్పి, కళ్ళు తిరగడం.

★ కొట్టటం, పోట్లాడటం

★ ఇంట్లో లేక పాఠశాలలో అల్లరి ఎక్కువకావటం.

పై సమస్యలకు పిల్లలను వారికి నచ్చిన వారితో, పరిచితులైన పెద్దలతో ఉంచడం, పిల్లలకి తినటం, నిద్రపోవడం, ఆడుకోవడం, బడికి వెళ్ళటం వంటి క్రమబద్ధమైన కార్యక్రమాలలో పాల్గొనేలా చేయటం. వారికి కథలు చెప్పడం, ఆహ్లాదకరమైన పనుల్లో వారి దృష్టి మళ్ళించటం, స్పర్శ కల్గించుకోవటం, మాటలతో ఊరడించడం ద్వారా రక్షణ భావాన్ని కల్గించాలి.

## గ్రామ అత్యవసర ప్రణాళిక ఎందుకు?

మనిషి జీవితంలోని ప్రతి దశలో కూడా ప్రణాళిక అనేది చాలా ముఖ్యం. ప్రతి మనిషీ తన జీవితంలో ప్రతి విషయంలో అంటే పుట్టుక నుంచి చివరి రోజులు వరకు ముందే ప్రణాళిక వేస్తాడు.

అటువంటిది మనుషులకు, జీవాలకు, ఆస్తికి నష్టాన్ని కల్గించే వరదలు, తుఫాను కోసం ముందుగానే ప్రజలు ప్రణాళికలు తయారు చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఈ విధంగా వైపరీత్యాలకు ముందే ప్రణాళిక చేసుకొని వాటిని అమలు చేయడం వలన వైపరీత్యాల వలన కలిగే భారీ నష్టాన్ని తగ్గించుకోవచ్చు.

*గ్రామ అత్యవసర ప్రణాళిక చేయడం వలన లాభాలు:*

★ విపత్తుల సమయంలో అవసరమైన వనరులను సమకూర్చుకోవచ్చు.

★ ప్రణాళిక ప్రకారం అమలు ఎలా చేయాలో తరచు రిహార్సల్స్ చేయవచ్చు.

★ భవిష్యత్తులో వచ్చే విపత్తుల నుండి ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని తగ్గించుకోవచ్చు.

★ ఎవరు ఏ బాధ్యతలు చేపట్టాలో, ఎవరి సహాయంతో చేపట్టాలో తెలుస్తుంది.

★ ప్రకృతిలో ఉన్న శక్తులను గ్రహించి వాటి వలన కలిగే దుష్ఫలితాలను తగ్గించవచ్చు.

◆

## గ్రామ అత్యవసర ప్రణాళిక అంటే ఏమిటి?

తుఫాను, వరదలు వచ్చినపుడు ఆస్తి నష్టం, జీవనవనరుల నష్టం, ప్రాణనష్టాన్ని తగ్గించడానికి చేయవలసిన పనులు, కార్యక్రమాలను ఎవరు అమలు చేయాలి, ఎలా చేయాలి, అందుకు కావలసిన వనరులేమిటి అనే విషయాలన్నీ క్రమబద్ధంగా తయారు చేసుకోవడాన్నే గ్రామ అత్యవసర ప్రణాళిక అంటారు.

*గ్రామ అత్యవసర ప్రణాళిక తయారు చేయాలి?* గ్రామ అత్యవసర ప్రణాళికను ఆ గ్రామంలోని ప్రజలందరూ కలసి తయారు చేయాలి. ముఖ్యంగా ఆ గ్రామంలోని అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తులు, సంస్థలు పాల్గొనాలి.

| ప్రతినిధులు/ఫెసిలిటేటర్స్ | ప్రజలు/భాగస్వాములు | ప్రజా సంఘాలు/సంస్థలు |
|---|---|---|
| స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు | మహిళలు | మహిళా సంఘాలు |
| ప్రజా ప్రతినిధులు | యువత | రైతు మిత్ర గ్రూపులు |
| పంచాయితీరాజ్ సంస్థలు | వికలాంగులు | యువజన సంఘాలు |
| పంచాయితీ సెక్రటరీ | వృద్ధులు | గ్రామ సంఘం |
| గ్రామ రెవెన్యూ అధికారి | చేతి వృత్తుల వారు | |
| | బెస్తవారు | |
| | కూలి పని వారు | |
| | రైతులు | |

*ఎక్కడ తయారు చేయాలి ?*

గ్రామ అత్యవసర ప్రణాళికను గ్రామంలోనే గ్రామ సభ సమావేశంలో ప్రజలందరూ పాల్గొని భాగస్వామ్య చర్చల ద్వారా ప్రణాళికను తయారు చేయాలి.

ప్రణాళికలను బాగా అమలు చేయాలంటే దానిని తయారు చేసే సమావేశాలలో వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొని వారి అనుభవాలు, అవసరాలకనుగుణంగా తయారు చేయాలి.

ఈ ప్రణాళికలను ఏ గ్రామానికి ఆ గ్రామం తయారు చేసుకోవాలి. ఎందుకంటే అన్ని గ్రామాల పరిస్థితులు, వనరులు, ప్రజలు, వారు తీసుకొనే నిర్ణయాలు ఒకే రకంగా వుండవు. కనుక ప్రతి గ్రామం విడిగా వారి పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలి.

గ్రామ ప్రజలకు అనుకూలమైన సమయంలోనే సమావేశాలను ఏర్పాటు చేయాలి.

### గ్రామ ప్రణాళికలో ఉండవలసిన అంశాలు

- ★ గ్రామ విపత్తు చరిత్ర
- ★ గ్రామ భౌగోళిక అంశాలు
- ★ జనాభా, నివాస ప్రాంతాలు
- ★ వనరులు
- ★ గ్రామ బలహీనతలు

# గ్రామ అత్యవసర ప్రణాళిక

ముఖ్యంగా ఆ గ్రామంలో నిసించే వ్యక్తులు అందరి భాగస్వామ్యంతో ప్రణాళిక తయారు చేయాలి.

ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించడానికి, వారికి ప్రణాళిక తయారిలో అవసరమైన సహాయ సహకారాన్ని అందించడానికి ప్రభుత్వ ప్రతినిధి అనేక స్వచ్ఛంద సంస్థ సిబ్బంది గ్రామంలో 'ఫెసిలిటేటర్' గా వ్యవహరించాలి.



*గ్రామ అత్యవసర ప్రణాళిక తయారు చేసే విధానం:*

**గ్రామ సమావేశ ఏర్పాటు:** గ్రామంలోని సభ్యులు అందరికి అందుబాటులో వుండే స్థలంలో (గుడి, బడి, గ్రామ పంచాయితీ) సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ సమావేశానికి గ్రామంలోని అన్ని వర్గాల నుండి ప్రతినిధులు హాజరు అయ్యేటట్లు చూడాలి.

**గ్రామ సమాచారం :** ప్రజలందరు కలిసి ఆ గ్రామ పరిస్థితులను, ఇతర సమాచారాన్ని సభ్యుల భాగస్వామ్యంతో గ్రామ చిత్ర పటంలో పొందుపరచాలి. గ్రామ చిత్ర పటంలో ముఖ్యంగా క్రింది అంశాలను పొందుపరచాలి.

- ★ **నివాస ప్రాంతాలు :** ఇళ్ళ సంఖ్య పూరిళ్ళు, పెంకుటిళ్ళు మరియు పక్కా ఇళ్ళు.
- ★ **జనాభా వివరాలు :** కుటుంబాల సంఖ్య, స్త్రీలు, పురుషులు, పిల్లలు.
- ★ **గ్రామంలోని సహజ వనరులు:** పొలాలు, భూములు, అడవులు, చెరువులు
- ★ సమీపంలోని చెరువులు, సముద్రం నుంచి దూరం.
- ★ గ్రామ భౌగోళిక పరిస్థితులు, మిట్ట పల్లాలు సూచించాలి.
- ★ గ్రామానికి తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిక్కులలో ఏమున్నాయి.

★ గ్రామంలో గాలి తాకిడికి గురయ్యే ప్రాంతాలు, గురికాని ప్రాంతాలు.

★ కొండలు, గుట్టలు, ఎత్తైన ప్రాంతాలు, వాలు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు.

★ గ్రామ ప్రజల జీవనోపాదులను, వారి ఆస్తులను గుర్తించాలి. ఉదా: పడవలు, తెప్పలు, వలలు, రైతుల సాగునీటి వసతులు, పరికరాలు, ఆహార ధాన్యం ఇతర నిల్వలు, చేతి వృత్తులు.

★ గ్రామంలో మౌలిక సదుపాయాలు, ఏమి వున్నాయో, ఎక్కడ వున్నాయో పటంలో గుర్తించాలి.

ఉదా: షెల్టర్లు, సురక్షిత ప్రాంతాలు, భవనాలు, షెల్టరుగా వాడుకోవటానికి అనువైన ప్రార్థన స్థలాలు, కమ్యూనిటీ హాళ్ళు, పాఠశాలలు, త్రాగునీటి సౌకర్యాలు, వైద్య సౌకర్యాలు, టెలిఫోన్, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, ఇతర సదుపాయాలు.

## గ్రామ బలహీనతలు

ఇంతకు ముందు వచ్చిన వరదలు, తుఫానుల ఆధారంగా గ్రామస్తులు ఎటువంటి సమస్యలు రావచ్చో ముప్పుల పటంలో గుర్తించవచ్చు.

ఉదా: ఈదురు గాలులు, భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు జారిపడటం మొదలైనవి. ఈ సమస్యల వల్ల గ్రామంలో, ఏ ప్రాంతం తీవ్రంగా ప్రభావితం అవుతుందో, ఎక్కడ ఆస్తినష్టం జరుగుతుందో గుర్తించాలి. ఆ ప్రాంతంలో వున్న గోడౌన్లు, విద్యుత్ టవర్లు, ఇతర మౌలిక సదుపాయాలు, పొలాలు, పూరిళ్ళు మొదలైనవి.

వాలు ఎక్కువగా వుండి చెట్లు లేకపోవడం వల్ల వర్షానికి మట్టి పెళ్ళలు జారిపడే ప్రాంతాలు, పొలాలను, ఇళ్ళను ముంపునకు గురి చెయ్యగల చెరువులు, కాలువలు, మొదలగునవి గుర్తించాలి.

ఈ పటం ఆధారంగా గ్రామస్తులు తమ ఊరిలో భౌగోళికంగా బలహీన ప్రాంతాలు ఏవి, వాటి వల్ల ఎవరు నష్టపోతారో, ఏమి నష్టపోతారో గుర్తించగలుగుతారు.

## నష్టాలను తగ్గించటం ఎలా ?

ఆస్తినష్టం, ప్రాణనష్టం తగ్గించే వనరులు గ్రామంలో ఏమేమి వున్నాయో గుర్తించాలి.

*రక్షిత ఇళ్ళు, భవనాలు:* విపత్తు సమయంలో ప్రజలు ఆశ్రయం తీసుకోగల ఇళ్ళు, భవనాలు గుర్తించాలి.

ఉదా: సైక్లోన్ షెల్టరు, రక్షిత ఇళ్ళు, పశువులకు రక్షణ నిచ్చే మెట్టభూమి, కొండలు వంటివి.

*తరలి పోవటానికి రక్షిత మార్గాలు :*

★ విపత్తు సమయంలో ప్రజలు చేరుకోవలసిన ప్రాంతాలకు దెబ్బతినని రోడ్డు మార్గాలను గుర్తించాలి. ఒకేసారి అందరూ వెళ్ళటం కాకుండా ఎవరు ఏ ప్రాంతాలకు వెళ్ళాలి, ఏ మార్గాలలో వెళ్ళాలి అన్నవి ముందుగానే నిర్ణయించాలి.

★ విపత్తు సమయంలో అవసరమయ్యే తక్షణ వైద్య, ఆరోగ్య పారిశుద్ధ్య సౌకర్యాలను గుర్తించాలి.

★ ముందు జాగ్రత్త చర్యలు, అత్యవసర పనులు చేపట్టటానికి కావలసిన నిధులు ఎక్కడ నుండి వస్తాయో ముందు గుర్తించుకోవాలి.



★ ఉదాహరణకు అడవిపేగ గ్రామంలో ప్రజలు ప్రతి కుటుంబం వంద రూపాయల చందా వేసుకొని ఆ నిధులతో విపత్తుల కాలానికి ముందే గ్రామానికి అవసరమయ్యే ధాన్యం, బ్లీచింగ్ పౌడర్, అత్యవసర మందులు వంటివి కొని వుంచుతారు.

★ వరదలు, తుఫానుల కాలం రావడానికి ముందే షెల్టర్ల నిర్మాణం, మరమ్మత్తులు, గాలిని నిరోధించే చెట్లను నాటడం వంటి పనులను ప్రభుత్వం చేపడుతుంది. లేదా నిధులు కేటాయిస్తుంది. ఈ పనులు జరిగేలా ప్రజలు చూడాలి.

*గ్రామంలో వున్న స్వచ్ఛంద సంస్థల వివరాలు :*

గ్రామంలో పని చేస్తున్న సేవా సంస్థలు, ప్రజా సంఘాల వివరాలు కూడా సేకరించాలి. విపత్తులో వారు ఎటువంటి పాత్రను పోషించగలరో గ్రామ ప్రణాళికలో గుర్తించాలి.

*గ్రామ ప్రణాళిక అమలు :*

గ్రామ ప్రణాళిక అమలు చేయడానికి గ్రామంలో చురుకుగా, ఉత్సాహంగా పని చేస్తున్న యువతి యువకులు. మహిళా సంఘాలు, యువజన సంఘాల సభ్యులను ఎంపిక చేసి వారిని కార్యాచరణ (టాస్క్‌ఫోర్స్) కమిటీలుగా ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలను ప్రణాళిక సూచించిన పనుల ఆధారంగా ఏర్పాటు చేయవచ్చు.

ఉదా: హెచ్చరికల కమిటీ, శిబిర కమిటీ, రక్షణ మరియు తరలింపు కమిటీ మొదలగునవి, ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీలు చేస్తున్న పనిని గ్రామస్థాయి విపత్తుల యాజమాన్య కమిటీ పర్యవేక్షణ చేస్తూ వారిని కావలసిన సహాయ సహకారాలను అందించగలదు.

*గ్రామ ప్రణాళిక నమూనా:*

★ గ్రామ సమాచారాన్ని సేకరించాలి.

★ గ్రామ స్థాయి విపత్తు సంసిద్ధత కమిటిని తయారు చేయాలి.

★ పి.ఆర్.ఎ పద్ధతుల ద్వారా (సామాజిక చిత్ర పటం వనరుల పటం, ముప్పుల పటం మొదలగునవి) గ్రామ పరిస్థితి, విపత్తుల చరిత్ర విపత్తు ద్వారా సంభవించే ప్రమాదాలు, వాటి నుండి బయటపడే మార్గాలు మొదలగునవి గుర్తించాలి.

★ విపత్తుల నిర్వహణలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు, సంస్థలు, ప్రభుత్వం చేయవలసిన పనులు, మొదలగునవి ప్రణాళికలో పొందుపరచాలి.

★ ప్రణాళికలో పొందు పరచుకొన్న అంశాలను తరచు శిక్షణల ద్వారా ప్రజలలో అవగాహన కల్గించాలి. మాక్‌డ్రిల్స్ చేయించాలి.

* అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలో మార్పులు చేసుకోవాలి.

గ్రామ అత్యవసర ప్రణాళిక తయారయి, రాసుకున్న తరువాత తీసుకున్న నిర్ణయాలను గ్రామ ప్రజలందరికి తెలియజేయాల్సిన బాధ్యత కార్యాచరణ కమిటి సభ్యులది. ఎవరెవ్వరు ఏం చేయాలో, ఎక్కడికి వెళ్ళాలో స్పష్టం కావడానికి విపత్తుల కాలంలో అత్యవసర ప్రణాళికను ప్రయోగంగా ఒక్కసారి అమలు చేసి చూడాలి. విపత్తుల ను ఎదుర్కోవడానికి తయారుచేసిన అత్యవసర ప్రణాళిక గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రతి ఒక్కరికి తెలిసి వుండాలి. తాము తీసుకునే చర్యలకు అత్యవసర ప్రణాళిక సంబంధించి తెలుసుకోవాలి.

## టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఎందుకు

విపత్తు నష్టాన్ని తగ్గించటంలో ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థల పాత్ర ఎంత వున్నా ప్రజల భాగస్వామ్యం వుంటేనే ఆ కార్యక్రమం విజయవంతం అవుతుంది. అలాగే విపత్తుల నుండి ప్రజలు తమను తాము కాపాడుకోవటానికి గ్రామ అత్యవసర ప్రణాళికలో నిర్ణయించుకున్న పనులను చేపట్టటానికి కొంతమంది బాధ్యతల ను పంచుకోవలసిన అవసరం వుంది. కనుక ప్రణాళికలోని పనుల ఆధారంగా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి.

*టాస్క్‌ఫోర్స్ సభ్యులను ఎలా ఎంపిక చేయాలి*

* సభ్యుల శక్తి సామర్థ్యాలు, నైపుణ్యాలను గమనించి ఎంపిక చేసుకోవాలి.
* కమిటీ ఏర్పాటు పేపరు మీద లిస్ట్ తయారు చేయటం కాకుండా, సభ్యులతో మాట్లాడి వారి అభిరుచి, సామర్థ్యాలను గమనించి, చర్చించి వారి ఆమోదంతో కమిటీలను ఏర్పాటు చేయాలి.
* కమిటీలో అన్ని వర్గాలకు చెందిన సభ్యులు వుండేటట్లు చూసుకోవాలి.

*టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు విధానం*

* గ్రామంలో విపత్తుల గురించి, విపత్తు నిర్వహణ గురించి అవగాహన కల్గించాలి.



* గ్రామస్థుల భాగస్వామ్యంతో, విపత్తు గురించి గ్రామ అత్యవసర ప్రణాళిక తయారుచేయాలి.
* ప్రజలలో టాస్క్‌ఫోర్స్ కమిటీల అవసరం గురించి వివరించాలి. కమిటీ ద్వారా పనులు తొందర చేయవచ్చు, అలాగే బాధ్యతలు పంచుకోవచ్చు అనే నమ్మకాన్ని కల్గించాలి.
* గ్రామసభ ఆమోదంతో సభ్యుల శక్తి, సామర్థ్యాలనుబట్టి వారు ఏ కమిటీలోకి సరిపోగలరు అని చర్చించి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి.
* కమిటీ సభ్యులకు విపత్తులు గురించి, చేయవలసిన పనులు గురించి పూర్తిస్థాయిలో శిక్షణను ఇవ్వాలి.
* శిక్షణలో భాగంగా వారికి అప్పగించిన బాధ్యతలను ఎలా నిర్వహించాలో మాక్‌డ్రిల్స్ చేయాలి.
* ప్రతి నెల టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని వారి ప్రగతిని, వారు చేపట్టబోయే పనుల ప్రణాళికలను తయారు చేసుకోవాలి.

*టాస్క్‌ఫోర్స్ కమిటీ - చేయవలసిన పనులు*

గ్రామ అత్యవసర ప్రణాళికలోని బాధ్యతలను పంచుకోవడానికి, విపత్తుల నిర్వహణలోని బాధ్యతల ఆధారంగా మరియు పని భారాన్ని బట్టి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. విపత్తుల నిర్వహణలో క్రింది కమిటీలను ఏర్పాటు చేసుకోవచ్చు.

* ముందస్తు హెచ్చరికల బృందం
* వెదుకుట మరియు రక్షించు బృందం
* తరలించుట మరియు షెల్టర్ నిర్వహణ బృందం
* నీరు, పారిశుద్ధ్య కమిటీ
* వైద్య మరియు ప్రథమ చికిత్స
* సహాయ కార్యక్రమల సమన్వయ బృందం
* మృత కళేబరముల తొలగింపు బృందం
* కౌన్సిలింగ్ బృందం
* గస్తీ మరియు పహార బృందం

ప్రతి గ్రామంలో పైన వివరించిన అన్ని టాస్క్‌ఫోర్స్ కమిటీలు వుండవలసిన అవసరంలేదు. అక్కడ పరిస్థితులు, పని భారాన్ని బట్టి ఆ గ్రామస్థులు ఎన్ని కమిటీలు వుండాలో నిర్ణయించుకోవచ్చును.

***తఫాను అంచనాకు సంప్రదాయ సూచనలు***

సాధారణంగా గాలి వీస్తున్న దశ, వాతావరణ పరిస్థితులు సముద్రంలో ఎత్తుగా లేచే అలలు పరిశీలించి అంచనా వేస్తారు.

***సాంప్రదాయ సమాచార హెచ్చరికల సాధనాలు :***

1. దప్పులు, డోలక్, తదితరాలు వాయించడం.
2. దండోరా సాంప్రదాయ పద్ధతిలో
3. ప్రజల వద్దకు స్వచ్ఛంద సేవకులను, మెసెంజర్లను పంపడం.
4. గంటలు మ్రోగించడం.
5. వివిధ సందర్భాలలో వివిధ రకాల పతాకాలను ఎగురవేయడం.
6. కాగడాలను వెలిగించి ప్రదర్శించడం.

*- సిడిపిఎ*

# స్థానిక సంస్థల్లో - దళిత ప్రజా ప్రతినిధుల స్థితి

## చారిత్రక నేపథ్యం

**భారతదేశంలో గ్రామ పంచాయతీల వంటి గ్రామీణ స్థానిక సంస్థలు ప్రాచీన కాలం నుండి ఉన్నాయి. గ్రామీణ స్వపరిపాలనా అనే అంశం శతాబ్దాల నుండి ఉన్నప్పటికి, ఇప్పుడున్న స్వపరిపాలన సంస్థలు 18వ శతాబ్దం చివరి దశకంలో రూపొందాయి. ఈ శతాబ్దంలో రెండో దశకంలో క్రమబద్ధమైన సంస్థలుగా రూపు దిద్దుకోవడం ఆరంభమైంది. నైజాం స్టేట్ తెలంగాణలో 1888లో 'వస్థర-ఉల్-అమల్''ను జారీ చేసిన వాటి నుంచి ఈ సంస్థలు చట్టబద్ధంగా ఏర్పడ్డాయి. కాని తెలంగాణ ప్రాంతంలోని స్థానిక సంస్థలో నామినేట్ చేసిన అనధికారులు ఉండేవారు. అయితే స్థానిక సంస్థల మీద ప్రభుత్వం ప్రాబల్యం బాగా ఉండేది. తెలంగాణలో పంచాయితీల వ్యవస్థ ఏర్పాటుకు 1941లో మాత్రమే స్పష్టమైన శాసన నిర్మాణం చేపట్టారు. 1909లో రాయల్ కమిషన్ ప్రచురించిన నివేదిక స్థానిక పరిపాలనలో చారిత్రాత్మకమైనది. అన్ని స్థానిక సంస్థల పాలనకు ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదన అప్పటిదే. అల్ప సంఖ్యాక వర్గాల నుండి ధరఖాస్తులను స్వీకరించి నామినేట్ చేయడం, ఛైర్మన్‌ను ఎన్నుకోవడం, చట్ట పరిధిలో పన్నులు విధించడంలో స్వేచ్ఛ, స్థానిక సంస్థలపై ఇతరుల విషయాల్లో స్వేచ్ఛగా వ్యవహరించడం వంటి విషయాలు ఈ తీర్మానంలో ఉన్నాయి. ఈ సూత్రాలు 1920 మున్సిపాలిటీల చట్టంలో పొందుపరిచారు. తర్వాత వీటిని 1930లో సవరించారు.**

1867 లో గ్రామ పన్ను చట్టం ప్రవేశపెట్టారు. ఈ పన్నును గ్రామాధికారుల ద్వారా వసూలు చేసేవారు. ''స్థానిక బోర్డుల చట్టం'' 1871 నుండి అమలు చేశారు. క్రమంగా మూడు దశల జిల్లా బోర్డులు, తాలుకా బోర్డులు, పంచాయితీలు, స్థానిక అధికార విభాగాలు ఏర్పాటు చేశారు. 1920 స్థానిక బోర్డుల చట్టం క్రింద స్థానిక బోర్డుల రాజ్యాంగ స్వరూపం మారింది. 1930 అవి ప్రజాస్వామ్యరూపం దాల్చాయి. ఓటు హక్కు ఇచ్చారు.

> **స్థానిక ప్రభుత్వాలలో పాలనా సంస్కరణలు చేయాలి.**
>
> **- వెంకటస్వామి** సర్పంచ్, సింగోటం గ్రామము

## పంచాయతీల ఆవిర్భావం

1802 నాటి రెగ్యులేషన్ చట్టం నవంబర్ 29న ప్రవేశ పెట్టడంతో పంచాయతీ విధానం ప్రారంభమైంది. 1816లో నాటి 4వ నెంబర్ రెగ్యులేషన్ వల్ల గ్రామ పెద్ద, గ్రామ మున్సబ్‌గా మారాడు. అంతకు ముందే కరణం పదవిని ఏర్పాటు చేశారు. భిన్న విషయాలపై న్యాయ విచారణ జరిపి శిక్షలను నిర్ణయించేందుకు వీరికి అధికారమిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థ

రాష్ట్రంలో మొదటి పంచాయతీని 1959లో నెలకొల్పారు. అంతకు పూర్వం మద్రాసు జిల్లా బోర్డుల చట్టం - 1920, మద్రాసు గ్రామ పంచాయతీల చట్టం 1950, కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లో ఉండేవి. తెలంగాణాలో హైదరాబాద్ జిల్లా బోర్డుల చట్టం 1951, హైదరాబాద్ గ్రామ పంచాయతీల చట్టం - 1951 అమలులో ఉండేవి. 1959లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సమితి జిల్లా పరిషత్తులు చట్టాల్ని రూపొందించింది. నవంబర్, 1959 నాటికి 235 పంచాయతి సమితిలను ఏర్పాటు చేశారు. అయితే 1959లో జిల్లా బోర్డులను రద్దు చేసి ఇరవై జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేశారు. నవంబర్ 1957లో బల్వంత్‌రాయ్ కమిటి నివేదిక ననుసరించి మూడంచల వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం బిల్లున ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తుల చట్టంగా 1959 నవంబర్, 1వ తేదీన అమల్లోకి వచ్చింది. అయితే ఈ చట్టం 1963 లోను, 1978 లోను మౌలిక స్వరూపాన్ని మార్చకుండా కొన్నిమార్పులు చేశారు.

## స్థానిక సంస్థల్లో దళిత ప్రతినిధుల పాత్ర

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో దళిత, బహుజనులకు ప్రజాస్వామ్యంలో సరైన ప్రాతినిధ్యం ఉండాలని, రాజ్యాంగ ఫలాలు అందరికి అందుబాటులోనికి రావాలని సంకల్పించారు. అయితే ప్రజా స్వామ్య సౌధంలో స్థానిక సంస్థల్లో ఎందరు దళిత ప్రజాప్రతినిధులు. తమ అధికారాలను స్వేచ్ఛగా ఉపయోగిస్తున్నారు. అనేక గ్రామాల్లో దళిత జనాభా మెజార్టీగా ఉన్నప్పటికి అధికారం మాత్రం అగ్రవార్ణాలే చెలాయిస్తున్నాయి. రిజర్వేషన్ల వల్ల దళితులు ప్రజాప్రతినిధులు ఎన్నికైనప్పటికి అధికారం మాత్రం అగ్రవర్ణాలదే.

గ్రామ, మండల స్థాయిల్లోను దళిత ప్రజాప్రతినిధులు విపక్షకు గురౌతున్నారు. వీరిపై భౌతిక దాడులు. హత్యలు, మానభంగాలు వంటి అకృత్యాలు నేటికి కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లా, మండల,

గ్రామ స్థాయిల్లో ప్రధాన నిర్ణయాల్లో వీరి పాత్ర అంతంత మాత్రమే. రాష్ట్రంలో కొన్ని జిల్లాలో దళిత ప్రజలను సమావేశాలకు కూడా ఆహ్వానించరు. అయితే ఈ వివక్ష అనేక రూపాల్లో జరుగుతుంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో వివక్ష కొనసాగుతున్నది. అగ్ర కులాల వారు అగ్ర భాగాన రాజకీయ చదరంగంలో చెలామణి అవుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 65 ఏళ్ళు నిండినప్పటికి ప్రజాస్వామ్య ఫలాలు దళితులకు 'అందని ద్రాక్ష' గానే మిగిలింది. దేశ పురోభివృద్ధిలో ఉత్పత్తి కులాల భాగస్వామ్యం నూటికి ఎనభై శాతం వుంది. అయినా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ప్రకారం ఒక గ్రామానికి దళితుడు ఎన్నికైత్తే వారు ఎదుర్కొనే వివక్ష చాలానే ఉంటుంది. అగ్ర కులాల ఆధిపత్యాన్ని ఎదురించినందుకు దళిత ప్రతినిధులపై మూఢనమ్మకాల పేరుతో భీకరదాడులకు ఒడిగడుతున్నారు.

## వివక్ష రూపాలు

1. దళిత సర్పంచులను గ్రామ అభివృద్ధి నిర్ణయాల్లో పాలుపంచుకోనివ్వరు. 2. దళిత ప్రజా ప్రతినిధులను గ్రామ రచ్చబండపై కూర్చోడానికి ఆస్కారం లేదు. 3. మండల స్థాయిల్లో జరిగే ముఖ్య సమావేశాలకు దళిత ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం పంపరు. 4. గ్రామ నడిబొడ్డున వున్న దేవాలయం యొక్క రచ్చ బండపై కూర్చొని పంచాయతి చెప్పడానికి వీలులేదు. 5. పెండ్లి, చావుబతుకులకు దళిత ప్రతినిధులను ఆహ్వానించరు. 6. అందరికి సంబంధించి ఉత్సవాల్లో పాల్గొనరాదు. కుల ఆధిపత్యం పేరుతో వివక్ష కొనసాగుతున్నది. బతుకు తెరువు వనరులపై యాజమాన్య హక్కులేదు. కుల సంబంధమైన అత్యాచారాలు పెరుగుతున్నాయి. ఆధిపత్య కులాల వారు దళితులపై దౌర్జన్యాలు చేస్తున్నారు. వాటిలో మానభంగాలు (40.6%), హత్యాలు (13.5%), దాడులు (24.6%) లాంటి సర్వసాధారణ రూపంలో జరుగుతున్నాయి. దళిత ప్రతినిధులు హక్కులు అడిగినందుకు దాడులు, దౌర్జన్యాలు చేస్తున్న దళితేతరులు తమ దుర్మార్గాన్ని సమర్థించు కునేందుకు మూఢ నమ్మకాలను అంటగడుతున్నారు. ఇలాంటి కేసులు 1999-2003 సంవత్సరంలో పరిశీలిస్తే 1999లో ఏడు(7) కేసులుండగా 2000 సంవత్సరంలో 15కు, 2001లో 14కు, 2003లో 15కు పెరిగాయి. అత్యాచారాలను అరికట్టడానికి ప్రభుత్వాలు శాంతి భద్రతల యంత్రాంగం రంగంలోకి దిగాలని ఎవరైన ఆశిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి భారత రాజ్యాంగం అధికరణ 46 ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన వర్గాలకు విద్యా, ఆర్థిక ప్రయోజనాలను కల్పించవల్సిన బాధ్యత ఉన్నది. దళితులను సామాజిక అన్యాయాల నుంచి రక్షించాల్సిన బాధ్యత కూడా ఉంది.

రాష్ట్రంలో ఒక యువ ప్రజా ప్రతినిధి నామాలబాలస్వామి తన గ్రామంలో దళితులు దేవాలయంలోకి ప్రవేశించే కార్యక్రమములో ముందున్నాడు. దళితేతరుల ప్రమేయం లేకుండా దళితులు ఏ రాజకీయ వర్గానికి మద్దతు ఇవ్వాలో నిర్ణయించే శక్తి సంపాదించాడు. దళిత వ్యవసాయ కార్మికులకు చట్ట ప్రకారం కూలీలు ఇవ్వాలని పోరు సలిపాడు. కాని అగ్రకుల ఆధిపత్యం కలిగిన కొందరు ప్రణాళిక ప్రకారం మూకుమ్మడిగా బాలస్వామి ఇంటిపై అర్థరాత్రి దాడిచేసి అతన్ని ఇంటి నుండి బయటికి లాగి కొన్ని గంటలపాటు కొట్టి, ఒంటిపై కిరోసిన్ పోసి మండుతున్న గడ్డివాములోకి పడేసి సజీవంగా దహనం చేశారు. మరోఘటన మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి డివిజన్ పరిధిలోని బుద్ధారం గ్రామ గిరిజన సర్పంచు జంప్లా నాయక్‌పై ఒక రాజకీయ పార్టీ నాయకుడు (అగ్రకుల వర్గం) దాడిచేసి కులం పేరుతో దూషించాడు.

ఇదిలా ఉండగా 2003 జనవరి 4న అనంతపురం జిల్లా నర్వాల మండలం వెంకటపల్లిలో దళిత మహిళా సర్పంచును గ్రామ పెత్తందారులు ఆమెను సభలకు రాకుండా అడ్డుకొని పంచాయతి 'సీల్'ను, రికార్డ్‌లను స్వాధీనం చేసుకున్నారు.

## దళితులపై జరిగిన సంఘటనలు

- 1985 జూలై 19న కారంచెడులో జరిగిన దళితుల ఊచకోతలో ఏడుగురు మరణించారు.
- 1991 ఆగస్టు 6వ గుంటూరు జిల్లా చండూరు ఊచకోతలో తొమ్మిదిమంది దళితులు మరణించారు.
- 1998 జూలై 16న కర్నూలు జిల్లా వేంపెంటలో ఎనిమిదిమంది దళితులు సజీవ దహనం అయ్యారు.
- 2012 జూన్ 12న శ్రీకాకుళం జిల్లా లక్ష్మీ పేటలోని ఘటనలో నలుగురు దళితులు మరణించారు.

స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అనుభవించలేక, శత్రువును ప్రతిఘటించలేక దళితులు బలైపోతున్నారు. దళిత ప్రతినిధుల హక్కుల పరిరక్షణకు వివిధ చట్టపరమైన చర్యలు తీసుకున్నప్పటికి కుల వివక్ష రూపంలోగాని, దాడుల రూపంలోగాని రాష్ట్రంలో దళితులపై అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటిలో 68.8 శాతం భౌతిక దాడులకు సంబంధించినవే. ఇందులో 48.3 శాతం దాడులు, 20 శాతం హత్యలు, 19.8 శాతం మానబంగాలు దళితులపై జరుగుతాయి. 2002 నుండి 2003 సంవత్సరంలో జరిగిన 1420 సంఘటనల్లో 33.7 శాతం దాడులు దళిత మహిళలపై జరిగాయి. వీటిలో 78.7 శాతం ఘటనలు భైతిక దాడులే. హత్యలు, దాడులు, సాంఘిక బహిష్కరణలు లాంటి 734 సంఘటనల్లో 472 సంఘటనలకు (60%) కారణాలు వెల్లడయ్యాయి. ఇందులో 22.5 శాతం దళితులు సంప్రదాయ కులాల అంతస్తులను ప్రశ్నించినందుకే ఏళ్ళ తరబడి తమను అణచి వేస్తున్న కుల వ్యవస్థను ప్రతిఘటించినందుకే జరిగాయి.

ఉదాహరణకు : మహబూబ్‌నగరం జిల్లా పెబ్బేరు మండలం

రంగాపూర్ గ్రామంలో దళిత ప్రజాప్రతినిధి తన భూమిని కొన్నాడని అవమానం భరించలేక మొత్తం దళితులనే హతమార్చే ఉద్దేశంతో దళిత కాలని వాటర్ ట్యాంక్‌లో విషం కలిపారు. గ్రామ ఆచారాలను ఉల్లంఘించడానికి దళితులు ప్రయత్నించినప్పుడు, అంటరాని తనాన్ని తిరస్కరించినప్పుడు, ఆధిపత్య కులాల అణచివేతను ప్రశ్నించినప్పుడు, ప్రతీకార దాడులు జరుగుతున్నాయి.

### మహబూబ్‌నగర్ జిల్లా 2001 స్థానిక సంస్థల ఎన్నికల వివరాలు

| క్రసం | రిజర్వేషన్ | జెడ్‌పిటిసి | ఎంపిటిసి | ఎంపిపి | సర్పంచ్‌లు |
|---|---|---|---|---|---|
| 1. | ఓపెన్ | 24 | 473 | 24 | 688 |
| 2. | బి.సి. | 24 | 251 | 24 | 364 |
| 3. | ఎస్సీ | 11 | 138 | 12 | 202 |
| 4. | ఎస్టీ | 5 | 64 | 4 | 94 |
| | మొత్తం | 64 | 926 | 64 | 1348 |

పై పట్టికలో మహబుబ్‌నగర్ జిల్లా స్థానిక ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ వివరాలు చూస్తే జిల్లాలో 64 జెడ్.పి.టి.సి.లకు సంబంధించి ఓపెన్ క్యాటగిరిలో కేటాయించిన 24 స్థానాల్లో 23 స్థానాలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఎన్నిక కావడం విశేశం. అయితే ఓపెన్ కేటగిరిలో ఏ ఒక దళితుడు కూడా ఎన్నిక కాలేకపోయాడు. ఎం.పి.టి.సి.ల విషయంలోను మొత్తం ఓపెన్ కేటగిరిలో 473కు గాను 290 పురుషులకు కేటాయించగా అందులో 180 మంది అగ్రకులానికి చెందినవారే ఎం.పి.టి.సి. లుగా ఎన్నికైనారు. మిగతా కొందరు బి.సి.లు ఎన్నికయ్యారు. ఎం.పి.పి.ల విషయంలో ఓపెన్ కేటగిరిలో 24 కేటాయిస్తే అన్నింటిలో వర్గానికి చెందినవారే ఎన్నికైనారు. సర్పంచుల విషయానికి వస్తే 1348 గ్రామ పంచాయతీల్లో ఎస్సీలకు కేటాయించిన 202 గ్రామ పంచాయతీల్లో రిజర్వేషన్ కారణంగా స్థానిక సంస్థలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఓపెన్ కేటగిరిలో కేటాయించిన ఏ ఒక్క స్థానాకి దళితుడు సర్పంచు కాలేకపోయారు. దీనికంతటి కారణం సమాజమా? ప్రభుత్వమా? కుల పునాదులపై నిర్మితమైన అగ్రకులాది పత్యమా? అని ఆవేదన చెందుతున్నారు విశ్లేషకులు.

దళితులు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం లేక, చదువుకోలేక, నిరక్షరాస్యులుగా అనేక రకాల వివక్షకు గురౌతున్నారు. ఈ హీన పరిస్థితులతో సతమతమయ్యే దళితులు రాజ్యాంగ ఫలాలను అనుభవించాలంటే సమాజంలో అందరు అర్థిక అసమానతలు తొలగిపోవాలంటే సమాజంలో అందరు ఆర్థిక అసమానతలు తొలగిపోవాలంటే వీరికి సాగుభూమి, నీరు, అక్షరాస్యత మొదలగునవి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నది. దేశంలో రాజ్యాంగం పై ఎలాంటి గౌరవం ఉందో అలాంటి గౌరవం కూడా దళితులకు ఉండాలంటే సమసమాజ స్థాపన జరగాలంటే వీరందరికి స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం అందించి అగ్రకుల వర్గాల చెర నుండి రాజ్యాధికారం వైపు అడుగులు వేసే బాధ్యత ప్రభుత్వాలకు ఉందని మేధావుల భావన అప్పుడే రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్‌కు మనం, మన ప్రభుత్వాలు ఇచ్చే గౌరవం అని చెప్పవచ్చు.

**జి.ఓ.ఐ.**

## పాఠకుల స్పందన

**ఆర్యా**

స్థానికపాలన నెలవారి పత్రికలో అంశాలు మాలాంటి ప్రజా ప్రతినిధులకు కావాలసిన సమాచారం అందించుతున్నందుకు ధన్యవాదాలు. ఎం.పి.టి.సిలుకు అభివృద్ధికి కావలసిన నిధులను సేకరించడం. అందుకు ఏ అధికారులను సంప్రదించవలెనని విషయాల మీద సమాచారంను చేరిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నాం.

**అనంతరాజ్ గౌడ్**, ఎం.పి.టిసి గురుభక్షి పల్లి
**మర్రిగూడ మండలం నల్గొండ జిల్లా - 508245**
25.05.2014

**నమస్కారం**

స్థానికపాలనలోని అంశాలు యువతకు మంచి సహాయకారిగా ఉంటున్నాయి. కేరీర్‌కు సంబంధించిన అంశాలు మరిన్నింటిని అందించడంవలన ఉపయోగకరంగా ఉంటుందని మనవి

**- రామ్ గోపాల్ రెడ్డి**, భాగ్యనగర్
**503 సాయిశ్రీనివాస్ టవర్స్, కుక్కటపల్లి హైదరాబాద్ - 30**
30.05.2014

**ఆర్యా**

స్థానికపాలన లోని ఇస్తున్న విషయాలు, పంచాయతీ పాలన గూర్చి చాల ఉపయోగకరంగా ఉన్నాయి. ఆ అంశాలను రోజువారిగా పనులలో ఏ విధంగా ఉపయోగించాలనే వాటిపై మెలుకువలు కూడా (Tips) మరింత ఉపయోగపడుతుంది.

**- రాజు సర్పంచ్**
**బయ్యారం, ఖమ్మం జిల్లా**
05.06.2014

**భారతీయ బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ రుణ వితరణ అనేది ఒక ప్రధాన భాగమనడంలో సందేహంలేదు. దశాబ్దాలుగా ఈ రుణ వితరణ విస్తరిస్తున్నది కూడా! అయితే ఈ పరిస్థితి ఏమైనా గిట్టుబాటుగా ఉందా అంటే లేదని చెప్పాల్సి రావడం విచారకరం.**

స్థూల దేశీయోత్పత్తిలో రుణ వితరణ నిష్పత్తి 70 శాతం మాత్రమే. అందులో గ్రామీణ రుణాలు 36 శాతం మాత్రమే. విధానాలు పకడ్బందీగా ఉన్నప్పటికీ లోపం ఆచరణలోనే కనపడుతున్నది. దీనితో గ్రామీణ ప్రాంత రైతులకు రుణభారం ఇంకా భారీగానే ఉన్నది. వివరంగా చెప్పాలంటే కేవలం 14 శాతం మధ్యతరహా రైతులు అనగా ఒక హెక్టారు కన్నా తక్కువ భూమి ఉన్నవారు మాత్రమే సంస్థాగత రుణాలు పొందుతున్నట్లు 2009లో రికార్డయింది. మిగిలిన వారందరూ ప్రైవేటు రుణభారంలో మునిగి ఉన్నట్లే.

సంస్థాగత గ్రామీణ రుణ సౌకర్యాలలో తీవ్రమైన ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. దేశంలో అత్యంత తక్కువ జిడిపి ఉన్న బీహారులో రుణ వితరణ కేవలం 16 శాతం మాత్రమే!

ఇవ్వడం జరుగుతోంది.

అంతార్జాతీయంగా, భారతదేశ స్థాయిలో ఉత్తమ విధానాల ప్రకారం జాతీయ బ్యాంకులు మరింత ప్రభావవంతంగా నడిచేందుకు గ్రామీణ రుణ పంపిణీకి ప్రత్యేకమైన సబ్సిడరీలను (శాఖలను) ప్రారంభించాలి. అలాగే కేంద్రీకృత పద్ధతిలో కాకుండా, సిబ్బంది నేరుగా రుణగ్రహీతలతో సంభాషించి రుణ మంజూరుపై నిర్ణయం తీసుకొనేలా ఉండాలి. లేదా ప్రత్యామ్నాయంగా స్వతంత్ర సంస్థలుగా ఉన్న ప్రాంతీయ బ్యాంకులు, ఆర్‌బిఐ నియంత్రిత నాన్ బ్యాకింగ్ ఫైనాన్స్ కంపెనీలు(ఎన్‌బిఎఫ్‌సి)లతో భాగస్వామ్యం ఏర్పర్చుకోవడం ద్వారా ఆ బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్లు, లాభాలు పణంగా పెట్టకుండానే రుణ పంపిణీ లక్ష్యాలను సాధించవచ్చు. ఇలాంటి వ్యవస్థలకు సంబంధించి భారతదేశంలో, ప్రపంచంలో మంచి ఉదాహరణలు ఉన్నాయి.

జాతీయస్థాయిలో ముఖ్యమైన బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లలో ఎక్కువ ధర కలిగిన ఆస్తులు ఒక్కసారిగా రావు. నష్టాలు, ఖర్చుల నిర్వహణలో ప్రోత్సాహకాలు, సెగ్మెంట్ స్థాయిల్లో వివరణాత్మకమైన నివేదికల ద్వారా బ్యాలెన్స్ షీట్లలో పారదర్శకత, వార్షిక నివేదికలు ప్రజలకు అందించడం వంటి చర్యల ద్వారా సాధ్యమవుతుంది.

# గ్రామీణ రుణాలను మరింత బలపరచాలి

2007-12 సంవత్సరాల మధ్యకాలంలో దక్షిణాది రాష్ట్రాలు కేవలం 20 శాతం సాగుభూమితో (జాతీయ స్థాయితో పోలిస్తే) 38శాతం వ్యవసాయ రుణాలు పొందాయి. దాదాపు అంతే వైశాల్యం సాగు భూమితో తూర్పు ఈశాన్య రాష్ట్రాలు ఎనిమిది శాతం మాత్రమే పొందాయి. మధ్య భారతం 27శాతం సాగుభూమితో కేవలం 13 శాతం రుణాన్ని మాత్రమే పొందింది.

ఈ రుణాలు కూడా పంటల విధానానికి అనుగుణంగా లేవు. అధిక శాతం రుణ వితరణ ఖరీఫ్ (జూన్, జూలై, సెప్టెంబరు) మరియు రబీ (డిసెంబరు, జనవరి) సీజన్లలో అవసరమైతే 25 శాతం రుణ కేటాయింపులు మార్చి నెలలో పంపిణీ జరుగుతున్నాయి. ఈ రుణాల ప్రతిఫలం కనీస స్థాయిలో మాత్రమే ఉండటానికి ఐదు శాతం వరకు నిరర్థకమైన ఆస్తులు, అనగా ఇతర రంగాల కన్నా రెట్టింపు స్థాయిలో చేరడం వంటి అనేక సమస్యలు కారణమవుతున్నాయి.

పూర్తిస్థాయి సేవలు అందించే జాతీయ బ్యాంకులు భారతదేశంలో గ్రామీణ రుణ పంపిణీకి నేతృత్వం వహిస్తున్నాయి. అనేక సంవత్సరాలుగా పరిశీలించిన మీదుట చిన్నా మొత్తాల రుణాలు, ప్రాధాన్యతా రంగ రుణాలు ఇవ్వడంలో జాతీయ బ్యాంకుల శాఖలు విధానం ప్రస్తుత రుణంలో సరిపోదని తెలుస్తుంది. తక్కువ మొత్తం రుణాల సెగ్మెంట్‌లో నిర్వహణా ఖర్చులు (వడ్డీ ఖర్చులను మినహాయించి) అధికంగా అంటే 30 శాతం, నిరర్థక ఆస్తులు 10 శాతం వరకు ఉన్నాయి.

అయినప్పటికీ తక్కువ పారదర్శకత కలిగిన బ్యాంకుల బ్యాలెన్స్ షీట్ల విధానం ఉన్న ప్రస్తుత తరుణంలో ఖర్చులు, నష్టభయం ఎక్కువ ఉన్నప్పటికీ, అది తక్షణ ప్రాధాన్యంగా చూడకుండా ప్రాధాన్య రంగ రుణాల (పిఎస్ఎల్) లక్ష్యాలను చేరుకునేందుకు ఎక్కువ ప్రాధాన్యత

భారతదేశంలో ప్రాంతీయ బ్యాంకులు, ప్రత్యేకించి సహకార రంగంలో ఉన్న వాటికి ఖర్చు, నష్టాలు, ప్రభావశీలంగా అందుబాటులో ఉండడం వంటి మూడు అంశాలలో అనేక సానుకూలతలు ఉన్నాయి. అయితే చారిత్రాత్మకంగా అవి నిర్వహణ సమస్యలు, ప్రాంతీయ స్థాయిలో విధానపరమైన ప్రమాదాలు అంటే వర్షపాత హెచ్చు తగ్గులు, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో మార్పులు వంటి వాటితో ఇబ్బంది పడుతుంటాయి.

భారతీయ సహకార వ్యవస్థలో అనేక సంవత్సరాల అనుభవం నేపథ్యంలో మరో రెండు అంశాల్లో కూడా వైఫల్యాలు కానవస్తాయి. ప్రభుత్వం, నాబార్డు (జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు), ఆర్‌బిఐ సమిష్టి ఆలోచనతో నిలదొక్కుకున్న కొన్ని సహకార సంస్థలో ఈ సమస్యల పరిష్కారానికి కొంత కృషి సాగుతున్నది. కాని ఇంతకుముందు ప్రస్తావించిన సంస్థాగత అంశాలు మరింత సంక్లిష్టమైనవి. వాటి పరిష్కారానికి ప్రాంతీయ బ్యాంకులు, నాబార్డు కొత్త సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నది.

అంతేకాకుండా విపత్తు భీమా వంటి నష్ట నిర్వహణ ఉత్పత్తులను అభివృద్ధి చేయాలి. కొత్తగా పెద్ద సంఖ్యలో ప్రాంతీయ బ్యాంకులను ఏర్పాటు చేయడం అటుంచి, ఇప్పటికే పెద్ద సంఖ్యలో పని చేస్తున్న ప్రాంతీయ/ స్థానిక బ్యాంకుల బలోపేతంపై దృష్టి సారించి వాటి నష్ట నిర్వహణ సమస్యకు మెరుగైన ఫలితం కోసం కృషి చేయాలి. ప్రాంతీయ బ్యాంకు తరహాలోనే ఆర్‌బిఐ నియంత్రిత ప్రత్యేక ఎన్‌బిఎఫ్‌సిలకు కూడా ఖర్చు, నష్టం, ప్రభావం వంటి అంశాలలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ సంస్థలు ప్రజల నుండి డిపాజిట్ల ద్వారా కాకుండా, ఎక్కువగా క్యాపిటల్ మార్కెట్, బ్యాంకుల ద్వారా అవసరమైన రుణాలను సేకరిస్తాయి. ఫలితంగా ప్రాంతీయ బ్యాంకుల మాదిరిగా కాకుండా వీటిలో అత్యున్నత, ప్రత్యేకత కలిగిన రుణదాతలు ఉంటారు.

నిరంతరం ఈ సంస్థల నిర్వహణను పరిశీలిస్తూ, పనితీరు బాగా లేకపోతే ఇచ్చే రుణాలను తగ్గిస్తుంటారు.

కాని అంత అభివృద్ధి చెందని క్యాపిటల్ మార్కెట్‌లు, బ్యాంకుల ఆధ్వర్యంలో గట్టి నియంత్రణ, ప్రభుత్వ రుణ పంపిణీ చట్టాలు వంటి కారణాల చేత ఈ రంగం చాలా చిన్నగా ఉన్నది. ఈ సంస్థలకు సాధారణ (రిటైల్) డిపాజిట్‌ల స్వీకరణకు అవకాశం లేకుండా ప్రత్యేకమైన హోల్‌సేల్ బ్యాంకుల స్థాయి కల్పించడం ద్వారా సరైన రీతిలో వృద్ధి చెందే క్రమంలో ఎదురయ్యే ఆటంకాలను తొలగించవచ్చు. అంతేకాకుండా వాటి ప్రధానమైన లక్ష్యాన్ని సవరించకుండా క్రమానుగతంగా స్థిరత్వాన్ని పెంచాలి. ప్రస్తుతం రుణ పంపిణీ వ్యవస్థలో ఉన్న కఠినమైన, యాంత్రిక విధానం గ్రామీణ రుణ పంపిణీ వ్యవస్థ వృద్ధికి ప్రధాన ఆటంకంగా ఉన్నది. ఇవేకాకుండా నాణ్యత, పరిమాణం, గ్రామీణ రుణాల వడ్డీపై నిర్ణయం, వివిధ రుణ వనరుల వంటి అంశాలలో అనేక మార్పులు తీసుకురావాల్సి ఉన్నది.

ఇంతకుముందు చెప్పుకున్నట్లు భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారతీయ బ్యాంకింగ్ రంగ పరిమాణం చాలా చిన్నది కావడమనేది ప్రధాన సమస్యల్లో ఒకటి. వీటి సంఖ్య తక్కువగా ఉండడంతో పాటు, అవి సేకరించిన వనరుల్లో పెద్ద మొత్తం ప్రభుత్వ బాండ్లు, ఆహార రుణాలకు ఇవ్వడంలోనే సరిపోతాయి. భారత క్యాపిటల్ మార్కెట్‌లలో అటు నాన్-బ్యాకింగ్ అవసరాలు, ఇటు గ్రామీణ రుణ అవసరాలు తీర్చేందుకు సరిపడ అవకాశం ఉన్నది.

అంతేకాకుండా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న బ్యాంకులు తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇవ్వాల్సి రావడంతో పాటు, ప్రభుత్వం వడ్డీపై ఇచ్చే అదనపు సబ్సిడీనీ కూడా భరించాలి. దీంతో వ్యవసాయ రుణ విధానం పెద్ద ఎత్తున చిందరవందరగా మారి, చిన్నరైతులకు, భూమి లేని పేదలకు రుణాలను నిరాకరించే పరిస్థితి ఏర్పడుతోంది. ఇలా కాకుండా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు, నష్టావకాశాలకు అనుగుణంగా బ్యాంకులకే వడ్డీ రేటు నిర్ణయాధికారం కల్పించడం, ఒకవేళ ప్రభుత్వం వడ్డీ రాయితీ, రుణమాఫీ వంటివి ప్రకటిస్తే, వాటిని రుణ వ్యవస్థల నుండి కాకుండా నేరుగా రైతులకే చెల్లించడం వంటి ఏర్పాటు చేయాలి.

రుణ ఎగవేత సమస్యల నుండి బైటపడేందుకు మంచి పనితీరు ప్రదర్శించే గ్రామీణ రుణ పంపిణీ వ్యవస్థలు, ఇతర రుణ పంపిణీ వ్యవస్థల మధ్య ఎస్‌హెచ్‌జి రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు, సాధారణ క్రెడిట్ కార్డు సహా అన్ని రుణాలకు సంబంధించి సమాచారాన్ని సార్వజనీకరణ చేయడం ద్వారా ఎగవేతలను నివారించవచ్చు. ఆర్‌బిఐ నియంత్రిత సూక్ష్మ రుణ సంస్థల విషయంలో ఇది విజయవంతమైనది కూడా!

ప్రాధాన్యత రంగాలకు రుణ పంపిణీ విషయంలో ఒకే విధానం అమలు విషయంలో కూడా బ్యాంకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఎపిఎస్ఎల్ (అడ్జెస్టెడ్ ప్రయారిటీ సెక్టార్ లెడింగ్) మెకానిక్‌నిజమ్‌లో అత్యంత క్లిష్టమైన రంగాలు, జిల్లాల రుణాలు ఇవ్వడంలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకు నిర్దేశించిన బ్యాంకు ప్రధానంగా ఒకటి లేదా కొన్ని రంగాలు లేదా ప్రాంతాలను ఎంపిక చేసుకొని దృష్టి సారించాల్సి ఉంటుంది. అదే సమయంలో బ్యాంకింగ్ వ్యవస్థ నిర్దేశించిన ప్రాధాన్యతా రంగాల రుణ లక్ష్యాలను కూడా చేరాల్సి ఉంటుంది.

ఈ పథకంలో జిల్లా స్థాయిలో క్రిసి ఇన్‌క్లూసిక్స్ ఆధారంగా రుణ ప్రాధాన్యతలను నిర్ణయిస్తారు. ఈ విధానంలో జిల్లా స్థాయి ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ఇండెక్స్, సెక్టోరల్ వెయిటేజ్ ఆధారంగా మొత్తం వ్యవస్థలో వెనుకబడిన ఒక రంగాన్ని గుర్తిస్తారు. బ్యాంకులు 40 శాతం పిఎస్ఎల్ లక్ష్యాలను సమానంగా ఎపిఎస్ఎల్‌కు 50 శాతం లక్ష్యం నిర్దేశించాలి. సమయానుసారం రుణాలు అవసరం, పంపిణీలో తేడాలు, 40 శాతం పిఎస్ఎల్ రుణ లక్ష్యం (లేదా 50శాతం ఎపిఎస్ఎల్ లక్ష్యం) వంటి సమస్య పరిష్కారానికి బ్యాలెన్స్‌షీట్లలో రుణ పంపిణీ చేశారో వేయవద్దు. అలాగే పిఎల్ఎల్ విధానంలో రుణ పంపిణీ విషయంలో ఉన్న పక్షపాత ధోరణిని మొత్తంగా, ప్రత్యేకించి భూమి లేని పేదల విషయంలో పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలి.

## గ్రామీణ రుణ వ్యవస్థ బలోపేతానికి మార్గాలు

దీర్ఘకాలంలో పేదరిక నిర్మూలనలో వివిధ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగా ప్రాధాన్యతా రంగ నిర్వచనాన్ని పున:పరిశీలించాల్సిన అవసరం ఉంది. అందులో ఎపిఎస్ఎల్ లక్ష్యాలను నిర్దేశించడంలో ప్రాంతీయ, జిడిపిలో రంగాల వారీగా రుణాలు, తదితర అంశాలను ఉపయోగించాలి. అయితే, దీనంతటికి ప్రణాళిక సంఘం దేశంలోని ప్రతి జిల్లాకు అధికారికంగా జిడిపి సిరీస్‌ను ముద్రించాలి. అందులో జిల్లాల్లో ప్రాధాన్యతా రంగాల వివరాలను పేర్కొనాలి. అంతేకాకుండా అందులో ఆర్‌బిఐకి ఉపయోగపడే సరైన రుణ వివరాలు, విశ్లేషణల సమాచారం కూడా అందుబాటులో ఉంచాలి. అనేక కారణాల్లో భాగంగా పిఎస్ఎల్ లక్ష్యాల సాధన, బ్యాంకు బ్యాలెన్స్ షీట్ల సరైన నిర్వహణతోపాటు ఫైనాన్షియల్ మార్కెట్‌లో భాగస్వాముల మధ్య ఆస్తులు, నష్టాలు వంటివి చురుకుగా మార్పిడి చేసుకునేందుకు అవకాశం ఉండడం అవసరం. ఇలాంటి మార్కెట్‌లలో వివిధ సంస్థల మధ్య పిఎస్ఎల్(మరియు ఇతర) ఆస్తుల క్రయ, విక్రయాలు పూర్తి నాణ్యత ఆధారంగా, సంస్థాగత భేదాల రహితంగా జరుగుతాయి.

ప్రస్తుతం అలాంటి మార్కెట్‌లు లేని ఫలితంగా బ్యాంకులు పిఎస్ఎల్ లక్ష్యాలు చేరుకోకపోవడంతో అధిక జరిమానాలను చెల్లించాల్సి వస్తున్నది. ఇలాంటి రిస్క్-ట్రాన్స్‌ఫర్ మార్కెట్‌లలో బహుళ, ప్రత్యేక సంస్థలు (బ్యాంకింగ్, బ్యాంకింగేతర), స్పెషలిస్టు మధ్య భాగస్వామ్యాల అభివృద్ధికి మార్గం సుగమం అవడంతో పాటు, రుణ, మౌలిక సదుపాయలు పెరిగి చివరి గ్రామీణ గృహస్థు వరకు తక్కువ వడ్డీకి, తక్కువ రిస్క్‌తో రుణం అందుబాటులో ఉంటుంది. దీనిని సాధించేందుకు పూచికత్తు వాహకాలకు పన్ను రాయితీ హోదాను పునరుద్ధరించడం ద్వారా నష్ట బదిలీకి కీలక మలుపునివ్వాలి.

తుది రుణసేకర్తకు అన్ని రకాల వడ్డీలు కలిపి పర్చేజింగ్ బ్యాంకు నుండి ఏటా ఎనిమిది శాతానికి మించి బేస్ రేట్ ఉండరాదు. అలాగే బ్యాంకులు డాక్యుమెంట్లతో సంబంధం లేకుండా రుణాలకు పూచికత్తు ఉండే ఆస్తులు, బాండ్లు, లేదా ప్రాథమిక లేదా సెకండరీ మార్కెట్‌లలో పొందిన ఆస్తులను మెచ్యురిటీ విలువ ఆధారమని ప్రకటించాలి.

దీనికి అవకాశం కల్పించేందుకు నాబార్డ్, నేషనల్ హౌజింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బి), చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్(సిడ్బి)లు మరింత మార్కెట్ అనుకూలంగా మారాలి. వినియోగ దారుల సమాచారం (క్రెడిట్ బ్యూరోలు, ప్రత్యామ్నాయ సమాచార భండాగారం)అభివృద్ధి పరచడం, గిడ్డంగులు, ప్రత్యేకించి చిన్న రైతులకు అందుబాటులో ఉండే ఎలక్ట్రానిక్ వేర్‌హౌజింగ్ రిసీట్‌లు, భూ రిజిస్ట్రీలు, వాతావరణ కేంద్రాలు, మూవబుల్ కొల్లేటరల్ రిజిస్టరీలు, సెకండ్ హ్యాండ్ ఆస్తుల మార్కెట్ల అభివృద్ధి చేసుకోవడం వంటి అంశాలు గ్రామీణ రుణ పంపిణీ వ్యవస్థ బలోపేతంలో ఎంత కీలకమైనవి.

*- ఆర్‌బిఐ*

*అనువాదం : సిఎం&పి*

# స్థానిక ప్రభుత్వాలలో నూతన కమ్యూనిటీలు ఎదుగుదల : ఇండియాలో పంచాయతీరాజ్ సంస్థల స్థితి.

**ఆంధ్రప్రదేశ్ లోని మూడు గ్రామ పంచాయతీలు గంగదేవుని పల్లి, రామచంద్రపురం, పాండురంగా పురంలు పంచాయితీరాజ్ సర్కిల్‌లోను, రాష్ట్రల గ్రామీణాభివృద్ధి సర్కిల్స్‌లోను, పంచాయితీ రాజ్ శాఖ లోను ప్రముఖమైనవిగా ఉన్నాయి. ఇందుకు కారణాం ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి సంస్థాగల సంవత్సరంలలో 73, 74 రాజ్యాంగ సవరణలును స్ఫూర్తిగా వాటిని అభివృద్ధిలో నిలబెట్టాయి. ఈ మూడు గ్రామాల అభివృద్ధిని బట్టి సర్పంచులు, వారి గ్రామ పంచాయతీలకు పలు బహుమతులు గెలుచుకొన్నారు. ఈ గ్రామాలలో వీడియో డాక్యుమెంట్‌షన్ చేయడం జరిగింది. వాటిని శిక్షణా కార్యక్రమాలలో ఉపయోగించుతున్నారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఎన్నో అంశాలను వీటిని గూర్చి దేశమంత చాటడం జరిగింది. ఈ గ్రామాల ప్రచారం దేశం అంతా వ్యాపించింది.**

ఈ గ్రామాలలో నిర్మాణాత్మకమైన కొన్ని లక్షణాలు ఒక లాగానే ఉంటాయి. ఈ పంచాయతీలు ఇటీవలనే ఏర్పడ్డాయి. ఉదా: జి.డి.పి 1994లో మాచాపూర్ గ్రామాలు ఏర్పాటు చేశారు. పాండురంగపురం గ్రామం 1954 లో కొంత మంది కాందిశీకులుతో ఏర్పాటు అయ్యింది. ఈ మూడు గ్రామాలు తమకు తామే ప్రత్యేకతలను కలిగి ఉన్నాయి. రామచంద్రా పురంలో ఎక్కువ మంది మాదిగ కులం వారున్నారు. ఇతర కులాలు చాకలి, మంగలి, శ్రీ వైష్ణవులున్నారు. ఈ గ్రామంలో అగ్రకులాల వారు లేరు. గంగ దేవి పల్లిలో అయితే అధికంగా వెనుకబడిన కులాల వారు ఉన్నారు. ఇక్కడ షెడ్యూల్డు కులాల వారు వేరు. కేవలం ఒక రెడ్డి కుటుంబం మాత్రవే ఉంది. పాండురంగాపురంలో రెడ్డి కమ్యూనిటీ సంఖ్య పరంగా అధికంగా ఉన్నారు. కొంతమంది ఎస్.సిలున్నారు. బి.సి.లున్నట్లు సమాచారం లేదు. రెడ్డి కులస్థులందరు గుంటూరు నుండి వచ్చిన వారే ఉన్నారు. వీరు భూమిని ఖరీదు చేసి స్థానికంగా స్థిరపడ్డారు. వీరు బాగా వ్యవస్థీకృతులైనవారుగా ఎదిగారు. పాండురంగ పురంలో ఎదిగిన నాయకత్వం మిగతా రెండు గ్రామాలకు ఆదర్శ దాయకమైంది. నాయకత్వం యొక్క లక్షణాల ఫలితంగా చొరవ తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపెందుకు ప్రోత్సహం దొరికింది. ఆ ఊరి నాయకులు, ప్రస్తుత సర్పంచులు గంగదేవిపల్లి, రామచంద్రపురం వారి నాయకత్వం ప్రతిమను చూసి గ్రామాలను అభివృద్ధి పరచారు. ఆ గ్రామాలలో భూమిని కలిగి ఉండడం, వృత్తి నైపుణ్యంలు వాటి ప్రతిభను వెల్లడిస్తున్నాయి. పాండురంగపురంలో సంప్రదాయ బద్ధంగానున్న కులం, తరగతుల మధ్య ఒక దాని నొకటి ఆధిపత్యం పొందుతున్నాయి. ఉన్నత కులాలు వారు ఎక్కువ భూమిని కలిగి ఉండడం సర్వసాధరణం. గంగ దేవుని పల్లిలో కులంను బట్టి హైరార్కి లేదు. భూమి, సంపద, మధ్యతరగతి వారి వద్దనే, భూమి చేసుకొని, చిన్న వ్యాపారాలు నడుపుకొంటున్నారు. రోజు వారి వేతనం కూడా వెళతారు. వరంగల్‌కు పోయి పనులు చేసివస్తారు. రామచంద్రపురంలో ఎన్నోకులాలున్న వారి మధ్య దూరం లేదు ఆర్థికంగా గంగ దేవినిపల్లిని పోలి ఉన్నారు.

విద్యా పరంగా చూస్తే పాండురంగపురం నుండి పలువురు యువకులు అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. కొంత మంది చదువు కోసం, కొందరు వృత్తి, డిగ్రీల కొరకు పని చేసే వారున్నారు. వారు ఒక వెబ్‌సైట్ ను కూడా ఏర్పరిచి ప్రతి రోజు న్యూస్ ఉండేట్లు చూసారు. బ్లాగ్స్ ఏర్పరిచి రెగ్యూలర్ గా ఆ గ్రామం గూర్చి వివరించేవారు.

గంగదేవుని పల్లి, రామచంద్రపురం ఉన్నత విద్యలోకి వచ్చిన అంతగా పెరగలేదు. రామచంద్రపురం సర్పంచుగా ఎన్నికైన వ్యక్తి లిబియా దేశంలో పని చేసివచ్చాడు. ఆయనకు గ్లోబల్ ధృక్పథం ఉంది. పోస్టు గ్రాడ్యుయేషన్ రాజనీతి శాస్త్రం చేశాడు. డెంటల్ టెక్నాలజిస్టు, యోగాలో శిక్షణ పొందాడు. మూడు గ్రామాల వారికి సాంస్కృ తిక సంస్థలతో ఎంచిటచ్ ఉంది. పాండురంగాపురం లో పెద్ద దేవునిగుడి ఉంది. ఆ దేవుని గుడి కమిటీ ఆ గ్రామాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించుతుంది. ఆ గుడి ఆఫీసు కార్యవర్గం అంతా రెడ్డి కుటుంబం వారే పని చేస్తున్నారు. ఈ దేవాలయ కమీటి చాలా అధికారులను కలిగి ఉంది. ఆ దేవాలయ కమీటి ఎన్నోనిధులను నియంత్రించుతుంది. గంగదేవుని పల్లిలో నీటి సరఫరా కమిటీ కూడా అధికారం ను చెలాయిస్తుంది. ఆ నీటి కమిటీ వద్ద తగినంత ధనం కలిగిఉంది. గ్రామంలో ఎవరైన అక్రమాలకు పాలు పడితే వెంటనే వారికి నీటి సరఫరాను కట్ చేస్తారు నీటి కనెక్షన్‌ను ఒక సాంఘిక "నియంత్రణ ఆయుధం"గా వాడుకోవడం జరుగుతుంది. నీటి కమిటీ ఊరికి కావలసిన భూమిని ఖరీదు చేసింది. దాన్ని పంచాయతీకి అప్పగించారు. రామంచంద్రపురంలో సుప్రజా సేవా సమితిని స్థాపించారు. ఆ ఊరి సర్పంచి వకుళాభరణం ఆ గ్రామంలో చాల ముఖ్యమైన పాత్రను పోషించుతూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నారు.

ఈ మూడు గ్రామాలలో పంచాయతీ సర్పంచుల పోటీ లేకుండ ఏకగ్రీవంగా సభ్యులచే ఎన్నుకొబడిన రెండో సారి కూడా ఆయన్నే ఎనుకొన్నారు. గంగదేవునిపల్లిలో ప్రస్తుతం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రాజమౌళీ ఉన్నారు. గతంలో రెండు సార్లు తన భార్య సర్పంచుగా ఎన్నికైయింది. ఆమెతో పాటు సభ్యులందరు మహిళలే ఎన్నుకోబడడం ఒక ప్రత్యేకత మొదటి సారి ఏకగ్రీవంగా రెండో సారి

మహిళలకు వ్యతిరేకంగా పురుషులు ఎన్నికలలోపోటీ చేసిన కూడా మహిళలే సభ్యులుగా గెలిచారు. మూడో సారి శ్రీ రాజమౌళి సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు రామచంద్రపురంలో శ్రీవకుళాభరణం రెండు సార్లు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. పాండురంగాపురంలో నైతే ఎప్పుడు రెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తులే సర్పంచులుగా గెలుపొందు తున్నారు.

మూడు గ్రామాలలో సాంఘిక ఐక్యత కొట్ట వచ్చినట్టు కనిపిస్తుంది. ఖచ్చితంగా సామాజికంగా ఉన్నత కుల హెరార్కి అనుసరించకుండ వారి మధ్య సంబంధాలు ధృఢంగా పాటించారు. సాంఘిక న్యాయంగా, రాజకీయ స్థిరత్వంతో వివిధ వ్యవస్థల మధ్య కమ్యూనిటీ కట్టుబాట్లు పాటించి, కమ్యూనిటీ నీటి అవసరాలను ఖచ్చితంగాను నాయకత్వ పతిమతో గ్రామ ప్రజలకు సేవలను అందించారు. ఆ గ్రామాలలో తక్కువగా కమ్యూనిటీ వ్యవస్థలను ప్రశ్నించడం చేయని వాటిని సరిదిద్దుకోవడం చేశారు.

అన్ని గ్రామాలలో ఈ మూడు గ్రామాలలో వలె వ్యవస్థ పరమైన నిజమైన కమ్యూనిటీల మధ్య లింకేజీలు ఏర్పరచడంలో లాయిన్స్ క్లబ్‌లు, బాలవికాస సొసైటీ, ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఆంధ్రా బ్యాంకులతో సంబంధాలు నెలకొని అభివృద్ధి పథంలో గ్రామాలను నడిపారు. ఈ వ్యవస్థలు పాండురంగాపురం, గంగదేవుని పల్లి, రామచంద్రపురంలలో అభివృద్ధిని పంచుకొన్నాయి.

ఈ గ్రామాలన్నీ వారి ఊరిలో త్రాగుడును నిషేదించారు. మరుగు దొడ్లు నిర్మించుకొన్నారు. వాతావరణ సమతౌల్యం కాపాడుతూ, ఆరోగ్యంతో స్కూళ్ళలో హజర్ పెరిగింది. గ్రామ సభకు ఊరి వారందరు గ్రామ నిర్ణయాలలో పాలు పంచుకొంటున్నారు. వారు రెండు రకాలైన యంసహాయక పాలనకు ఒక కమిటీ విధులను నిర్వహించెందుకు ఏర్పాటు చేసుకొని సమర్ధ వంతమైన పనులు నిర్వహించారు. పాండురంగపురం, గంగదేవుని పల్లిలో మరో ఊరు రామచంద్రపురంలు కేబినేట్ పద్ధతిని అవలంబించారు. ముఖ్యమంత్రి, మంత్రి మండలి ఆ వార్డు మెంబర్లు మంత్రుల వలె శాఖలను నిర్వహించారు గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రభుత్వ సెక్రటరీగా వ్యవహారించడం, కౌన్సిల్ ఆఫ్ ఎల్డర్స్, గ్రామ సభ మీద కోర్టును అసెంబ్లీ వలె వ్యవహరించేది. ఈ నిర్మాణాలు, ఏర్పాటు చేయడం, ప్రక్రియలను నడిపంచి స్థానిక అవసరాకనుగుణంగా పని చేయడం జరిగింది.

మరో విధంగా గ్రామ పంచాయితీ సర్పంచులు ఆ గ్రామంలో వివిధ కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేపట్టి కమ్యూనిటీ బేసిడ్ వ్యవస్థ సుప్రజా సర్వీసు సొసైటీని రామచంద్రపురం, గంగదేవుని సర్పంచ్ తనకుతానుగా ట్రెయినర్ పర్‌ట్రెయినీ (టిఒటి) గా పనిచేశాడు. బాల వికాస కేంద్రం ఆ ప్రాంత పాత్రను నిర్వహించారు. ఈ గ్రామాలకు అపార్డ్ కమ్యూనిటీ ఆధారిత అంశాల మీద, కెపాసిటీ బిల్డింగ్ మీద ప్రత్యేకంగా శిక్షణలను యిచ్చి విజయవంతంగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడింది.

మూడు గ్రామల ఆర్థిక వ్యవస్థలు మూడు రకాలుగా ఉన్నాయి. రామచంద్రపురం తెలంగాణలోని డ్రై లాండ్ ప్రాంతంలో ఉంది మోయతుమ్మెడ నదివడ్డున ఉండటంవలన ఆ గ్రామానికి వ్యవసాయ అవసరాలకు నీటిని సరఫరా చేసారు. సర్పంచ్ తీసుకొన్న చర్యల మీద బావి నీటిని తరలించెందుకు నదికి అడ్డుకట్ట వేసి నీరును మళ్ళించు కోగలిగారు. కర్నూలు జిల్లాలోని కె.సి. కెనాల్ కేచ్‌మెంట్ ఏరియాలో వ్యవసాయానికి దోహదపడింది. గంగ దేవుని పల్లిలో మాత్రం మరో విధంగా ఉంది. ఊరు జిల్లా హెడ్ క్వార్టర్స్, బిజినెస్ సెంటర్ తక్కువ భూమిన కలిగి ఉండడం, భూమి లేని వారికి కులాలకు ప్రాంతీయ అవకాశంను నిలుపు చేసుకొనెలా అధికంగా ఆదాయం పెరిగి మార్కెట్ తో ఉత్పత్తుల లింకును ఏర్పాటు చేయాలి.

అన్ని గ్రామాలలో ముఖ్యంగా మూడు గ్రామాల్లో అధిక, సాంఘిక, రాజకీయ అభివృద్ధిని 1994 తరువాత ముఖ్యంగా 73, 74 రాజ్యాంగ సవరణకు అనుకూలంగా చేశారు. వాతావరణ చట్టం, ప్రభుత్వ అభివృద్ధి పనుల లబ్ధి/యధా తదంగా లబ్ధిదారులకు అందచేయుటకు సమానంగా సామాజిక - ఆర్థిక అవసరాల మేరకు చేయడం జరిగింది.

మార్పు ఎన్నింటినో తెస్తుంది. అవకాశాలు, స్థిరమైన నాయకత్వం మంచి వాతావరణం రాజకీయ స్పేస్‌ను 73, 74 రాజ్యాంగ సవరణలు 1993లో పంచాయతీ రాజ్ చట్టం 1996లో ఏర్పరిచారు. అందులో రాష్ట్ర ఎన్నికల కమీషన్, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్‌లు, గ్రామ సభకు ... జిల్లా పరిషత్ ప్రణాళికను ఏర్పాటులో నున్న అధికారాలు తగ్గించింది. ప్రభుత్వ పథకాలను అమలు చేయటలో రోజు రోజు పంచాయతీ రాజ్ సంస్థలను మార్పులకు గురిచేశాయి. ప్రజలు ప్రత్యక్షంగా అభివృద్ధి ప్రణాళికలను పాల్గొనే విధంగా పార్టిసిపేటరీ అభివృద్ధిపాలనను ప్రణాళికలను రూపొందించింది.

ఈ మూడు గ్రామాలలో స్కిల్ డవలవ్‌మెంటును పెంపొదించెందుకు కావలసిన సౌకర్యాలను పొందుపరచడం జరిగింది. వారే తమ గ్రామాలలో శిక్షణా తరగతులను నిర్వహించేందుకు ఎ.ఎం.ఆర్.-అపార్డ్ శిక్షణకు కావలసిన అవుట్‌రీచ్ వసతులను కల్పించారు. గ్రామ సభలు అందుకు కావలసిన భూమిని కూడా ఎ.ఎం.ఆర్.-అపార్డ్‌కు యిచ్చారు. ఆ భూమిని అపార్డ్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసారు. గ్రామ పంచాయతీలలో సి.బి.సి.టి. శిక్షణ సౌకర్యాలను ఏర్పాటు చేసి ఈ మూడు గ్రామాలు జాతీయ స్థాయిలో మోడల్ శిక్షణా గ్రామాలుగా గుర్తించబడినాయి.

గ్రామ పంచాయతీలు మూడు వివిధ జిల్లాల్లో నుండుట, వరంగల్, కరీంనగర్, కర్నూలు జిల్లలో ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగింది. ఈ మూడు గ్రామాలలో వాతావరణంను, అభివృద్ధిని సృష్టించి అభివృద్ధి చేసుకొనడం జరిగింది. అయిన ఇంకా ఎంతో చేయవలసి ఉంది. ఆ గ్రామాలలో నున్న, ఉన్న ఉత్సాహం, ఆత్మ శక్తి రాజ్యాంగ సవరణలు అమలు చేయుటలో ప్రత్యేక శ్రద్ధవలన స్థానిక స్వయపాలన ప్రభుత్వాలు విజయవంతంమైనాయి.

ఈ మూడు గ్రామాలలో గ్రామ సభలు సంస్థాగత స్థితిన సంతరించు కొన్నాయి.

**- ఆర్. సూర్యనారాయణ రెడ్డి,**
**సెంటర్ హెడ్, సి.డి.పి.ఎ., అపార్డ్**



# గ్రామీణ యువతకు స్వయం ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**గ్రామీణ ప్రాంతాలలోని యువత ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో విద్య,ఉపాధి అవకాశాలకు దూరమై అరకొర చదువులతో అటు ఏ ఉద్యోగానికి పనికి రాక ఇటు పొలం పనులు, ఇంటి పనులు చేయ లేక కన్న వారికి భారమై పలు విమర్శలను ఎదుర్కొంటూ కాలం వెళ్ళుబుచ్చడం సర్వసాధారణమైన విషయం. ఇటువంటి యువత పలు అనవసరపు ఆలోచనతో వక్రమార్గంపట్టే అవకాశం ఉంది.వీరు సమాజానికి ఎటువంటి మేలు చేయలేకపోగా మొత్తం సమాజానికే భారం అవుతున్నారనడం వాస్తవ విషయం.**

ఇట్టి యువతకు తగు శిక్షణల ద్వారా ఉపాధి కల్పనా వైపు మళ్ళించగలిగితే,వీరు కూడా జాతీయ స్థూల ఉత్పత్తిలో భాగస్వామ్యులై అటు తల్లిదండ్రులకు,సమాజానికి భారం కాకుండా ఉండటమే కాక సమాజంలో సగర్వంగా జీవించే అవకాశాన్ని కల్గించవచ్చు. ఒకసారి వారు స్వశక్తితో కొంత సంపాదన చూడగలిగితే వారిలో కష్టపడేతత్వం ఇంకా ముందుకు వెళ్ళాలనే ఆలోచనలు బలపడక మానవు.

ఈ అంశాన్ని గుర్తించిన భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ ఎనలేని ప్రాధ్యాన్యతను ఇస్తుంది. ఇందులో భాగంగా జూన్ 2011వ సం॥లో ప్రపంచబ్యాంక్ సహకారంతో జాతీయ గ్రామీణ జీవనోపాదుల కల్పనా మిషన్ ను ప్రారంభించడం జరిగింది.దీని యొక్క ముఖ్య ఆశయం గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాలు,మరియు వ్యక్తులు ముఖ్యంగా యువత ఉపాధి కల్పనా మరియు నైపుణ్యాల పెంపు శిక్షణల ద్వారా మెరుగైన లాభసాటి జీవనోపాధిని పొంది తద్వారా పేదరికంనుండి విముక్తి పొందడం.

పై ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వ పరంగా,స్వచ్ఛంద సంస్థల ద్వారా మరియు ముఖ్యంగా వివిధ ప్రభుత్వ వాణిజ్య బ్యాంకుల ద్వారా వివిధ నైపుణ్య పెంపు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూవుంది.శిక్షణ అనంతరం ఆయా వ్యక్తుల అర్హతను,అవసరాన్ని బట్టి బ్యాంకు ఋణం మరియు ప్రభుత్వ రాయితీ అందజేయడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలోని ఆయా జిల్లాల వారీగా బ్యాంకుల ద్వారా నిర్వహించబడుతున్న శిక్షణా సంస్థల వివరాలను ఒకసారి పరిశీలిద్దాం.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆయా జిల్లాలలోని నెలకొల్పబడిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల వివరములు

| S.No. | District | Name of the Bank | Date of Establishment | Postal Address with Pincode | Tel/Fax/Mobile/E-mail |
|---|---|---|---|---|---|
| 1 | **Anantapur** | RUDSETI | 08.03.1998 | The Director<br>RUDSETI<br>Beside S.K. University Stadium<br>Itukulapalli, Post:S.V.Puram<br>Anantapur-515003 | (0) (08554)255925 ,<br>(M) 09949 903530<br>rudsetiatp@yahoo.com,<br>rudseti_atp@yahoo.com |
| 2 | **Chittoor** | Andhra Bank | 13.05.2008 | The Director, ABRDT<br>Andhra Bank RSETI<br>4-60,VKRN Gardens<br>Thondavada (V), Chandragiri (M)<br>Tirupati-517 501 | (0) (08772) 272588 ,<br>(M) 098490 75566<br>abirdtpt@gmail.com, |
| | | Indian Bank | 19.09.2009 | The Director<br>INDSETI<br>2-126/6, B.V.Reddy Colony<br>Kongareddipalle<br>Chittoor -517 001. | (0) (08572) 232757 ,<br>(M) 094906 90274<br>indseti.ctr@gmail.com, |
| 3 | **East Godavari** | Andhra Bank | 14.11.1989 | The Director,ABRDT<br>Andhra Bank RSETI<br>Door No.2-40-57, Pattabhivanam<br>Opp.Ratna Plastics<br>Alcot Gardens,<br>Railway Station Road,<br>Rajahmundry- 533 101<br>District East Godavari | (0) (0883) 2428807,<br>(M) 094417 89830<br>abirdrjy@gmail.com, |
| 4 | **Guntur** | Andhra Bank | 31.07.2005 | The Director, ABRDT<br>Andhra Bank RSETI D.No.14-1-14<br>Old Bank Street, Kothapet<br>Guntur-522 001 | (0) (0863) 2336912,<br>(M) 094409 15708<br>abirdguntur@gmail.com, |
| 5 | **Kadapa (YSR)** | Syndicate Bank | 04.06.2003 | The Director<br>SYND RSETI<br>STEP Complex,<br>Industrial Delopment Area<br>Opp.Gas Filling Station<br>Near APSRTC Workshop<br>Kadapa , 516 001 | (0) (08562) 200193,<br>(M) 094409 05478<br>099850 33448<br>sirdkdp@gmail.com, |
| 6 | **Krishna** | Andhra Bank | 09.12.2001 | The Director, ABRDT<br>Andhra Bank RSETI<br>D.No.30-555, Fort Road,<br>Mustakhanpet<br>Behind Anjaneya Swamy Temple<br>Machilipatnam- 521 001<br>District, Krishna. | (0) (08672) 224415,<br>(M) 094418 19518<br>pmirdmtm@gmail.com, |
| 7 | **Kurnool** | Syndicate Bank | 04.06.2003 | The Director<br>SYND RSETI<br>Door No.87-1401/7<br>Opp Lane to Kendriya Vidyalaya<br>Near Nandyal Check Post<br>Dhanalakshmi Nagar<br>Kurnool - 518 002 | (0) (08518) 200056,<br>(M) 094409 05477<br>094908 4025<br>syndrseti.knl@gmail.com, |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 8 | **Nellore** | Andhra Bank | 22.09.2003 | The Director, ABRDT<br>Swarna Bharathi Institute of<br>Rural Entrepreneurship<br>(Andhra Bank RSETI)<br>Cyber Grameen Campus<br>Venkatachalam-524 320<br>District Nellore. | (0) (0861) 2383555,<br>(M) 099495 59714<br>rsetinellore@yahoo.in |
| 9 | **Prakasam** | RUDSETI | 21.09.1988 | The Director, RUDSETI<br>Mandal Praja Parishat Complex<br>Vetapalem-523 187<br>District Prakasam | (0) (08594) 246430,<br>(M) 098497 37034<br>rudset_vtm@yahoo.co.in |
| 10 | **Srikakulam** | Andhra Bank | 27.11.2002 | The Director, ABRDT<br>Andhra Bank RSETI<br>Collectors's Office Road<br>Near Santoshimatha Temple<br>Srikakulam-532001 | (0) (08942) 222369,<br>(M) 094903 47349<br>abrsetisklm@gmail.com,<br>bmber@andhrabank.co.in |
| | | | 25.01.2003 | The Director, ABRDT<br>Andhra Bank RSETI<br>GMR Nagar Rajam-532 127<br>District.Srikakulam. | (0) (08941) 253144,<br>(M) 098660 94383<br>ednired@rediffmail.com |
| 11 | **Visakhapatnam** | State Bank Of India | 22.03.2010 | The Diretor, SBI RSETI<br>Door No.12-4-95/1<br>PSM Plaza, Pudimadaka Road<br>Anakapalli-531 011<br>District. Visakhapatnam. | (0) (08924) 222 725,<br>( F) (08924) 222 726<br>(M) 080083 33509<br>vasa.k.rao@sbi.co.in |
| 12 | **Vizianagaram** | State Bank Of India | 26.07.2010 | The Director, SBI RSETI<br>State Bank Learning Centre<br>H.No.5-16-6/2, NCS Road<br>Opp NVR Gas Agencies<br>Vizianagaram-535 002 | (0) (08922) 274 209,<br>( F) (08922) 274 210<br>(M) 080081 12251<br>tg.raju@sbi.co.in |
| 13 | **West Godavari** | Andhra Bank | 08.10.2005 | The Director, ABRDT<br>Andhra Bank RSETI<br>D.No.24-A-7-1<br>Bammera Pothana Streat.<br>Ashok Nagar,Eluru 534 002<br>District West Godavari. | (O) (08812) 253975,<br>(M) 094417 54604<br>abirdeluru@yahoo.in |



## తెలంగాణా రాష్ట్రంలోని ఆయా జిల్లాలలోని నెలకొల్పబడిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల వివరములు

| S.No. | District | Name of the Bank | Date of Establishment | Postal Address with Pincode | Tel/Fax/Mobile/E-mail |
|---|---|---|---|---|---|
| 1 | **Adilabad** | State Bank Of Hyderabad | 03.08.2007 | The Director<br>SBH RSETI<br>Komram Bhem Complex<br>Utnoor-504311, District Adilabad | (0) (08731)275270 ,<br>(M) 098665 17989<br>rseti.utnoor.ap@gmail.com |
| 2 | **Hyderabad** | AP Government NABARD, ANB, SBH, CNB, IOB, INB,, COR. | 09.10.2007 | The Director<br>Andhra Pradesh Bankers Institute of Rural and Enterpreneurship Development<br>Old Home Science Complex<br>Behind Rajendranagar,<br>Hyderabad-500 030. | (0) (040)2002 6350<br>2002 6351 ,<br>(M) 090529 69293<br>09640 708688<br>(Asst.Director Mr.Nagesh)<br>apbireddirector@yahoo.com |
| 3 | **Khammam** | State Bank Of Hyderabad | 22.11.2006 | The Director<br>SBH RSETI,Tharuni Haat<br>Warangal "X" Road<br>Khammam- 507 003 | (0) (08472) 258557 ,<br>(M) 099496 94192<br>rseti.kham.ap@gmail.com |
| 4 | **Karimnagar** | State Bank Of Hyderabad | 20.12.2010 | The Director<br>SBH RSETI, Hall Number:05<br>Swashakthi Mahila College<br>Ambedkar Stadium Road<br>Karimnagar-505 001 | (0) (0878) 2248312 ,<br>(M) 099590 38312<br>rseti.krm.ap@gmail.com |
| 5 | **Mahabunagar** | State Bank Of India | 31.07.2010 | The Director<br>SBI RSETI, H.No.7-5-/5,<br>Near Hygriva Swamy temple<br>Sree Venkateswara Colony<br>Mahaboobnagar-509 001 | (0) (08542) 270394 ,<br>(M) 099855 31147<br>b.prasadarao@sbi.co.in |
| 6 | **Medak** | State Bank Of India | 07.06.2010 | The Director<br>SBI RSETI, Plot.No.79,<br>Sri Sai Colony, Stree No.2<br>Opp.New Collectorate Office<br>Pothireddypalli,Sangareddy<br>Medak-502 001 | (0) (08455) 271321 ,<br>(M) 094901 29839<br>rsetimedak@yahoo.com |
| 7 | **Nalagonda** | State Bank Of Hyderabad | 12.07.2006 | The Director, SBH RSETI<br>Near Mahila Pranganam<br>Ramnagar, Miryalaguda Road<br>Nalagonda-508 001 | (0) (08682) 230683,<br>(M) 09441430604<br>rseti.nlg.ap@gmail.com |
| 8 | **Nizamabad** | State Bank Of Hyderabad | 23.07.2008 | The Director, SBH RSETI<br>Beside Govt.Primary School<br>Rampur Road,(PO & Mandal )<br>Navipet Nizamabad-503 245 | (0) (08462) 276388,<br>(M)098661 24356<br>rseti.nizma.ap@gmail.com |
| 9 | **Ranga Reddy** | State Bank Of Hyderabad | 08.08.2005 | The Director<br>SBH RSETI<br>TTDC-DRDA Complex<br>Chilkur, Moinabad Mandal<br>District Ranga Reddy - 500 075 | (0) (08413) 201086,<br>(M)09490347349<br>abretisklm@gmail.com<br>bmber@andhrabak.co.in |
| 10 | **Warangal** | State Bank Of Hyderabad | 25.11.2002 | The Director, SBH RSETI,<br>Sanskruti Vihar,<br>TTDC Building,<br>Hasanparthy- 506 371<br>District Warangal | (0) (08702) 564766,<br>(M)09441821848<br>rseti.wgl.ap@gmail.com |

**ఆయా బ్యాంకులు ఈ క్రింది తెలిపిన శిక్షణా కార్యక్రమాలు అందజేస్తువున్నాయి.**

## Standard Course Models for Entrepreneurship Development Programmes
## Rural Self Employment Training Institute (RSETIs)

| Sl. No. | Name of the Programme | Duration in Days. |
|---|---|---|
| **A** | **General EDPs** | |
| **1** | Rural Entrepreneurship Development Programme(REDP) | 12 days |
| **2** | Prime Minister Entrepreneurship Generation Programme (PMEGP) | 11 days |
| **B** | **Agricultural EDPs** | |
| **3** | Comprehensive Agriculture & Allied Activities | 14 days |
| **4** | Comprehensive Horticulture | 13 days |
| **5** | Sericulture | 8 days |
| **6** | Dairy Farming | 6 days |
| **7** | Poultry | 6 days |
| **8** | Piggery | 6 days |
| **9** | Mushroom Cultivation | 6 days |
| **10** | Sheep rearing | 6 days |
| **11** | Cultivation of Medicinal & Aromatic Plants | 6 days |
| **12** | Bee Keeping | 6 days |
| **13** | Dairying and Vermi Composting | 10 days |
| **14** | Rubber Tapping | 10 days |
| **15** | Pisciculture (Inland Fisheries) | 6 days |
| **16** | Plant Nursery Management | 6 days |
| **17** | Commercial Floriculture | 6 days |
| **18** | Advance Dairy Management | 21 days |
| **C** | **Process EDPs** | |
| **19** | Electric Motor Rewinding & Pump set Maintenance | 30 days |
| **20** | Servicing of TV/DVD and Other Digital Electronics | 30 days |
| **21** | Tractor Servicing,Maintenace and Repairs | 30 days |
| **22** | Plumbing and Sanitary Works | 30 days |
| **23** | Refrigeration and Air-conditioning Course (RAC) | 30 days |
| **24** | Multi Phones Service Training Programme | 30 days |
| **25** | Computer Tally | 30 days |
| **26** | Two Wheeler servicing | 30 days |
| **27** | Beauty Parlour Management | 30 days |
| **28** | Digital Designing and Publication (DTP) | 45 days |
| **29** | Computer Hardware (A+) and Networking (N+) | 45days |
| **30** | Basic Photography & Videography | 21 days |
| **31** | Domestic Electrical Appliances Repair | 30 days |
| **32** | Sewing Machine servicing And Repairs | 15 days |
| **33** | Aluminum Fabrication | 21 days |
| **34** | Invertor & UPS manufacturing and Servicing | 21 days |
| **35** | Light Motor vehicles (LMV) driving | 15 days |
| **36** | Men's Parlour Management | 30 days |
| **D** | **Product EDPs** | |
| **37** | Germs and Artificial Jewellery | 30 days |
| **38** | Hand Embroidery | 15 days |
| **39** | Food Processing & Bakery Products | 15 days |
| **40** | Dress Designing for Men | 21 days |
| **41** | Dress Designing Programme for Women | 21 days |
| **42** | Stained Glass Etching & Painting | 15 days |
| **43** | Lambani Kasuti & Karnatak Kasuti | 15 days |
| **44** | Agarabathi Making | 15 days |
| **45** | Jute Products Manufacturing | 15 days |
| **46** | Soft Toys Making | 15 days |
| **47** | Preparation of Domestic Products | 15 days |
| **48** | Flexi Board and Lamination | 10 days |
| **49** | Embroider And Fabric Painting | 15 days |
| **50** | Paper Cover,Paper Bag,Envelop & File Making | 10 days |
| **51** | Apparel Designing Course | 30 days |
| **52** | Jardosi & Maggam Work | 21 days |
| **53** | Handicraft manufacturing | 30 days |
| **54** | Manufacture of Utility items from waste | 15 days |
| **55** | Computer Tally | 30 days |
| **56** | Computerized Financial Accounting | 30 days |
| **57** | Computer- Data entry operation | 30 days |
| **E** | **Other EDPs(Skill Up graduation)** | |
| **58** | Advanced Digital Photography | 10 days |
| **59** | Digital Film Making | 10 days |
| **60** | Servicing of Digital Tele Vision & Digital Electronics | 10 days |
| **61** | Maintene of Domestic Equipment | 15 days |
| **62** | Computerized Sticker Cutting | 7 days |
| **63** | Exclusive Disigner wear | 10 days |
| **64** | Export Oriented Jewellery Making | 10 days |
| **65** | Original Stain Glass Painting | 10 days |
| **66** | Laptop Maintenance and servicing | 10 days |
| **67** | Advanced mobile servicing | 10 days |
| **68** | Advanced Beauty Parlour | 10 days |

ఇంకో ముఖ్య విషయమేమిటంటే ఆయా బ్యాంకుల ద్వారా నిర్వహించే అన్ని శిక్షణా కార్యక్రమాలకు హజరయ్యే అభ్యర్థులకు సంబంధిత సంస్థల వారే ఉచిత భోజన మరియు వసతి సౌకార్యలతో పాటుగా అభ్యర్థులకు రాను పోను చార్జీలు కూడా చెల్లించెదరు.శిక్షణ పొందగోరు యువత వారికి అందుబాటులోగల శిక్షణా సంస్థ అధికారులను పై చిరునామా ద్వారా నేరుగా సంప్రదించి పూర్తి వివరాలు పొందవచ్చు.

కావున గ్రామీణప్రాంతాలలోని యువత ముఖ్యంగా భారత్ నిర్మాణ్ వాలంటీర్లు ఈయొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,స్వయం ఉపాధిలో శిక్షణ పొంది కన్నావారికి సమాజానికి భారం కాకుండా అభివృద్ధి పథంలో పయనించి మెరుగైన జీవనాన్ని కొనసాగించవచ్చు.

**జి.జయపాలరెడ్డి,** సలహాదారుడు,సి.ఎన్.ఆర్.ఎమ్., అపార్డ్.

# ఆంధ్రప్రదేశ్ లో తాటి, ఈత బెల్లం పరిశ్రమ అభివృద్ధి అవకాశాలు

**మన రాష్ట్రంలో వుండే తాటి, ఈత చెట్లసంఖ్య, వీటిమీద ఆధారపడి జీవించే గీత పనివారల సంఖ్యను బట్టి తాటి, ఈత బెల్లపు పరిశ్రమను అభివృద్ధి చేయటానికి ఎంతో అవకాశం ఉంది. బీడుభూముల్లో, వ్యాపారాత్మకంగా కూడా తాటి చెట్లను పెంచి బెల్లం, పంచదార ఉత్పత్తులే కాకుండా, ఇతర ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా ఎంతో లాభాన్ని పొందే అవకాశాలున్నాయి.**

తాటి, ఈత చెట్ల నుండి తయారుచేసిన బెల్లం తియ్యగాను, మధురంగాను ఉండటమే కాకుండా, దీనిలో కావలసిన పోషక పదార్థాలు సమృద్ధిగా వుండటం వలన మనం మంచి ఆహార పదార్థంగా వాడుకోవచ్చు. మన రాష్ట్రంలో ఉన్న వినియోగించబడని తాటి, ఈత చెట్ల సంపదను వినియోగంలోకి తీసుకోస్తే లక్షాలాది గ్రామీణ బీద ప్రజలకు ఉపాధి కల్పించవచ్చు.

### తాటి, ఈత బెల్లపు గత చరిత్ర

మనదేశంలో తాటి, ఈత చెట్ల నుండి తీయబడిన రసం (నీరా) నుంచి బెల్లం, పంచాదార చేయడం సుమారు 4 వేల సంవత్సరాల క్రితం నుండి సాంప్రదాయంగా వస్తున్న ఒక గ్రామీణ పరిశ్రమ, మనదేశంలో మొదటి పారిశ్రామీకరణ, బెంగాల్‌లో 1837లో పామ్ పంచదార ఫ్యాక్టరీతో మొదలయింది. 19వ శతాబ్దాంతానికి సుమారు 35 వేల టన్నుల పంచాదార విదేశాలకు ఎగుమతి అయినట్లు రికార్డులు చెప్తున్నాయి.



అలాగే 1911 సంవత్సరంలో మనదేశంలో 3 లక్షల టన్నుల బెల్లం, 4.8 లక్షల టన్నుల పామ్, పంచదార ఉత్పత్తి అయినట్లు తెలుస్తుంది. 1983 నుండి 1986 వరకు, మూడు సంవత్సరాలలో సంవత్సరానికి సరాసరి 8,100 టన్నుల తాటి, ఈత బెల్లం ఉత్పత్తి చేసినట్లు అంచనా.

అప్పట్లో మనదేశంలో తాటి, ఈత, కొబ్బరి, పామాయిల్ చెట్ల నుండి రసాన్ని తీసి, పంచాదార, బెల్లం తయారీ, తద్వారా పొందే ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని, మహాత్మాగాంధీ వార్ధాలో బెల్లపు పరిశ్రమ, ఇతర ఉత్పత్తుల అభివృద్ధికి సంబంధించిన పనులకు అంకురర్పాణ చేశారు.

మహాత్మాగాంధీ సహకారం, మార్గదర్శకతంలో భారతీయ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అసోసియేషను 'పామ్ బెల్లం' డిపార్టుమెంటును ప్రారంభించి దాని ద్వారా అనేక రాష్ట్రాలలో అభివృద్ధి చర్యలు చేపట్టటానికి ఆ ప్రావిన్షియల్ ప్రభుత్వాలను కలవడం జరిగింది. అప్పట్లో చెరకు పంచదార పరిశ్రమలు అభివృద్ధికి ప్రభుత్వం తీసుకొన్న ప్రత్యేక శ్రద్ధ, ప్రోత్సాహం వలన పామ్ బెల్లం, పంచాదార పరిశ్రమలు బాగా దెబ్బతిన్నాయి.

1937లో ప్రావిన్షియల్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పుడు మధ్యపాన నిషేధం అమలు పరచబడింది. బొంబాయి, మదరాసు రాష్రాలలో మధ్యపాన నిషేధం వలన ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు ఇతర ఉపాధిని కల్పించటానికి పామ్ బెల్లపు పరిశ్రమను ప్రోత్సహించారు. తరువాత కాలక్రమేణా జరిగిన ప్రభుత్వ మార్పుల వలన, మళ్ళీ మద్యపాన నిషేదాన్ని ఎత్తివేశారు. దీనివలన తాటిబెల్లపు పరిశ్రమ అభివృద్ధికి ఒక ప్రత్యేక సెక్షను ఏర్పాటు చేశారు.

సాంప్రదాయకంగా ఈ బెల్లం తయారీలో వున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోనేగాక, యితర రాష్ట్రాలలో కూడా యీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఇందులో ముఖ్యమైనవి - గీత కార్మికులకు, శిక్షణ, నీరా నిల్వచేయడం, నీరాను సంగ్రహించటానికి కావలసిన, మెరుగు పరచబడిన పరికరాలు, నీరా నుండి బెల్లం తయారీ ప్రదర్శనలు, వస్తు ప్రదర్శనలు ఏర్పాటు చేయడం మొదలైనవి.

మళ్ళీ 1951లో జాతీయ పాలసీగా మద్యపాన నిషేధం విధించినపుడు, ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు తాటి బెల్లం, పంచాదార ఇతర ఉత్పత్తుల తయారీ మంచి ఆధారమైంది. ప్రస్తుతం 'భారతీయ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమీషను' పరిధిలో



'డైరెక్టరేటు ఆఫ్ పామ్ గుర్ ఇండస్ట్రీ' ఆధ్వర్యంలో ఈ పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి.

### పామ్ బెల్లం, పంచాదార తయారీకి ఉపయోగపడు చెట్లు

పామ్ బెల్లం, పంచాదార తయారీకి ముఖ్యంగా నాలుగు చెట్ల నుండి తీసిన నీరాను ఉపయోగిస్తారు. ఇవి తాటి (PALMYRAH), ఈత (DATE), కొబ్బరి (COCONUT), సాగో (PALM OIL), ఇందులో 98 శాతం తాటి, ఈత చెట్ల నుండి తీసిన నీరా నుండి బెల్లం, పంచాదార తయారు చేయబడుతుంది. తాటి, ఈత చెట్లు ఉష్ణమండలం (Tropical), సమశీతోష్ణ మండలం (Sub Tropical) ప్రాంతాలలో వృద్ధి చెందుతాయి.

తాటి చెట్లు 100 సంవత్సరాలకు పైగా జీవించినా దిగుబడినిచ్చే కాలం 50 సంవత్సరాల వరకు వుంటుంది. ఇది 25-40 అడుగుల ఎత్తు వరకు పెరిగి, 15వ సంవత్సరం నుండి నీరా తీయటానికి అనుకూలంగా వుంటుంది. ఈత 15-25 అడుగుల ఎత్తు వరకు పెరిగి నీరా తీయటానికి 5-7 సంవత్సరాల వయస్సులో సిద్ధంగా ఉంటుంది. ఇది 40-50 సంవత్సరాల వరకు జీవిస్తుంది.

మనదేశంలో తాటి,ఈత చెట్లు 17 కోట్లు వున్నట్లు అంచనా. వీటిలో నీరా తీయటానికి అనుకూలమైనవి 13 కోట్లు. మన దేశంలో సుమారు 15 రాష్ట్రాలలో యీ చెట్ల నుండి నీరా తీసి బెల్లం చేయటం, ఇతర ఉత్పత్తులు వుంటే, వీటిలో 92 శాతం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలలో వుంది.

ఒక తాటి చెట్టు నుండి సంవత్సరానికి సుమారు 150 లీటర్ల నీరా (సుమారు రూ. 600 విలువ గల 20 కేజీల బెల్లం తయారు చేయవచ్చు), అదే ఈత చెట్టు అయితే 120 లీటర్ల నీరా (రూ. 420 విలువ గల 14 కిలోల బెల్లం) లభిస్తుంది. ఈ చెట్ల నుండి గ్రహించిన తియ్యటి రసాన్ని నీరాగా అంటే నేరుగా సేవించటానికి సరఫరా చేస్తే ఇంకా ఎక్కువ ఆదాయం లభిస్తుంది.

### తాటి, ఈత చెట్ల నుండి గ్రహించిన నీరా నుండి తయారుచేసిన పదార్థాల పోషకపు విలువలు

తాటి, ఈత చెట్ల నుండి గ్రహించిన నీరా నుండి బెల్లం, పంచాదార, కాండీ తయారుచేసుకోవచ్చు. బెల్లం, పంచదారను ఉపయోగించి చాక్‌లెట్లు, పానీయాలు మొదలైనవి తయారుచేసుకోవచ్చు. నీరాను ఇగురబెట్టగా వచ్చిన ఘనపదార్థం చిక్కటి ద్రావకాన్ని పామ్ బెల్లం అంటారు. ఈ తియ్యటి పదార్థంలోను నీరాలో గల అన్ని ముఖ్యమైన పోషక విలువలు, విటమిన్లు, ఖనిజ లవణాలు ఉంటాయి. ద్రవపాకం నుండి గడ్డకట్టే దశలో తగిన సాంకేతిక పద్ధతులను అవలంభించి పామ్ బెల్లం, పామ్ పంచదార, కాండీలను తయారుచేయవచ్చు. పామ్ బెల్లం, పామ్ పంచాదార, కాండీలలో మానవుని ఆరోగ్యానికి కావలసిన పోషకపదార్థాలు ఎన్నో ఉన్నాయి.

పామ్ పంచదార ఉపయోగించి చేసిన స్వీట్లు, పామ్‌కోలా, పామ్‌టా మొదలయిన పానీయాలు, పండ్ల జామ్, జెల్లీలు ఎంతో మధురంగా, రుచికరంగా వుంటాయి. నీరు (84.72%), మాంసకృత్తులు (0.19%), ఖనిజ లవణాలు(0.26%), కార్బోహైడ్రేట్లు (14.35%), కాల్షియం (0.15%), భాస్వరం (0.011%), ఇనుము (0.26%) వుంటాయి. దీని నుండి తయారు చేసిన బెల్లంలో ప్రొటీన్లు (0.24%), సుక్రోసు (57.57%), గ్లూకోజు (16.60%), ఖనిజ లవణాలు (2.24%), పంచదార కాని ఇతర పదార్థాలు (19.40%) వుంటాయి.



పామ్ బెల్లంలో ఎక్కువగా విటమిన్-బి, విటమిన్-సితో పాటు కాల్షియం, భాస్వరం, ఇనుము ఎక్కువగా ఉంటాయి. దీనిలో థయామిన్ (విటమిన్-బి) 21 మి.గ్రా., రిబోఫ్లావిన్ 432మి.గ్రా., నికోటినిక్ ఏసిడ్ 5.24మి.గ్రా., ఏస్కార్బిక్ ఏసిడ్ 11 మి.గ్రా, వుంటాయి.

అదే నీరా తయారు చేసిన పంచాదారలో ప్రొటీన్లు (0.24%), ఖనిజ లవణాలు (0.5%), కార్బోహైడ్రేట్లు (98.4%) నికోటినిక్ ఏసిడ్ (4.02 మి.గ్రా / 100గ్రా.లకు) రిబోఫ్లాలిన్ (229 మైక్రో గ్రా./100గ్రా.) వుండి 100 గ్రా.లకు 398 కేలరీల శక్తి ఉంటుంది.

పామ్ బెల్లంలో ఔషధగుణాలున్నాయి. రక్త హీనతను తగ్గించటానికి పామ్ బెల్లం వాడినట్లు పురాతన గ్రంథాలలో పేర్కొనటం జరిగింది. టైఫాయిడ్ జ్వరం, డయేరియా వచ్చినప్పుడు రోగికి పామ్ బెల్లపు ద్రావణం యిచ్చి దానిని అతిసులువుగా నివారించవచ్చు. తాటి, ఈత చెట్ల నీరాను నేరుగా మద్యంగా వినియోగించటం వల్ల బెల్లం, పంచదార తయారీ నేడు దాదాపుగా ఆగిపోయింది.

*- పుట్టా సోమన్న చౌదరి, కాకినాడ*



నిజామాబాద్ జిల్లాలో...





నిజామాబాద్ జిల్లాలోని భారత్ నిర్మాణ వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమాన్ని జూన్ 19 & 20 తేదీల్లో నిర్వహించారు.

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల



అనంతపురం జిల్లాలో...





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలోని బండమీదపల్లె గ్రామంలో ఇండ్లు కాలిపోయిన వారికి బియ్యం, వంటసామాగ్రి ఉచితంగా అందజేస్తున్న బి.ఎన్.విలు

విశాఖపట్నం జిల్లాలో ...







అరకు మండలంలోని బరియాకులు వలస గ్రామంలో నీటి సమస్య పరిష్కారంను గూర్చి బి.ఎన్.వి.లు వివరిస్తున్న దృశ్యాలు.

# అపూర్వ విజయాలు

తూర్పుగోదావరి జిల్లాలో ...







జూన్ 27, 2014న తాళ్ళరేవు మండలం, ఇంజరం గ్రామంలో 'పిల్లల మనుగడ మరియు అభివృద్ధి' పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిఎన్‌విలు.



# భూమి రికార్డుల ప్రాముఖ్యత

**భూమి ఉన్న వారికి, లేని వారికి, భూమితో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ ఎప్పుడో ఒకప్పుడు భూమి రికార్డుల అవసరం పడుతుంది. ఎందుకంటే భూమికి సంబంధిచిన వివిధ వివరాలు ఈ భూమి రికార్డులలో ఉంటాయి. భూమి ఎంతకాలం నుంచి సాగు చేస్తున్నా/ అనుభవిస్తున్నా/ స్వాధీనంలో ఉన్నా రికార్డుల్లో పేరు లేకపోతే చట్టపరంగా హక్కుదారులు కాలేరు. ఇంతటి ముఖ్యమైన రికార్డుల గురించి తెలుసుకోవడం చాలా అవసరం. భూమి రికార్డులు మూడు రకాలు - శాశ్వత భూమి రికార్డులు, గ్రామ భూమి లెక్కలు మరియు వ్యక్తిగత భూమి రికార్డులు.**

### రెవెన్యూ రికార్డులు / శాశ్వత రికార్డులు

శాశ్వత భూమి రికార్డుల్లో సేత్వార్ / రీసెటిల్‌మెంట్ రిజిష్టర్, పొలం కొలతల పుస్తకం (FMB)/టిప్పన్, గ్రామ నక్శలు ముఖ్యమైనవి.

*రీసెటిల్‌మెంట్ రిజిష్టర్ / సేత్వార్ / సెటిల్‌మెంట్ ఫెయిర్ అడంగల్:* జమిందారీలను రద్దు చేసిన ప్రాంతాలలో సర్వే సెటిల్‌మెంట్ జరిపి సెటిల్‌మెంట్ శాఖ రూపొందించినదే సెటిల్‌మెంట్ ఫెయిర్ అడంగల్. బ్రిటీష్ ప్రభుత్వం రైత్వారీ విధానాన్ని అమలు పరచిన గ్రామాలలో వారు రూపొందించిన రిజిష్టర్‌ను డైగ్లాట్ లేక సెటిల్‌మెంట్ రిజిష్టరు అంటారు. ఇవి రెండూ ఒకే విధమైన ప్రతిపత్తిని కలిగి ఉంటాయి.

అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో సేత్వారు అని అంటారు. ఒక్కొక్క గ్రామానికి సర్వే సెటిల్‌మెంట్ పూర్తిచేసి వీటిని తయారుచేశారు. అన్ని గ్రామ లెక్కలకు మూలస్తంభం వంటిది. గ్రామం గుడికట్టు అనగా మొత్తం విస్తీర్ణం తెలియజేసేది. ఈ రిజిష్టర్‌లో ఒక రెవెన్యూ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూముల సర్వే నంబర్లు, వాటి వర్గీకరణ, శిస్తు వివరాలు, పంటల వివరాలు, వాటి దిగుబడి, నీటి పారుదల తదితర వివరాలతో సహా పొందుపరచబడి ఉంటాయి.

*గ్రామ పటం:* శాశ్వత ఏ రిజిష్టరు ప్రకారం గ్రామంలోని మొత్తం భూములు అన్నింటిని రేఖా చిత్ర పటంలో చూపించేదే గ్రామ పటం. ఒక్క మాటలో చెప్పాలంటే గ్రామ భౌతిక రూపం గ్రామ పటంలో కనిపిస్తుంది.

గ్రామ పటంలో భూములను గుర్తించటానికి గ్రామ పటం ఉపయోగపడుతుంది.

*పొలం కొలతల పుస్తకం (ఎఫ్. ఎం. బి)/ టిప్పన్:* శాశ్వత ఏ రిజిష్టరు ప్రకారం గ్రామంలో గల భూములన్నింటిని సర్వే నంబరు వారీగా, సబ్ డివిజన్ నంబరు వారీగా కొలతలు, విస్తీర్ణంతో సహా తెలియచేసే రిజిష్టరు. ఇందులో ఒక్కొక్క సర్వే నంబరుకు ఒక్కొక్క పటం ఉంటుంది. వీటన్నింటిని వరుస క్రమంలో పెట్టి తయారు చేసినదే పొలం కొలతల పుస్తకం. దీనినే ఆంధ్రా ప్రాంతంలో ఎఫ్.ఎం.బి. అని, తెలంగాణ ప్రాంతంలో 'టిప్పను' అని పిలుస్తారు. ఈ రికార్డు సరిహద్దు వివాదాలను పరిష్కరించటానికి ఉపయోగపడుతుంది.

గ్రామ రెవెన్యూ అధికారిచే గ్రామ భూముల వివరాలు మొత్తం 11 గ్రామ లెక్కలుగా నిర్వహించబడతాయి. మండల తహసీల్దారు పర్యవేక్షణలో ఉంటాయి.

### గ్రామ రెవెన్యూ లెక్కలు

*గ్రామ లెక్క నం.1:* ప్రభుత్వ భూములు, కౌలుకు ఇవ్వబడిన భూములు, దరఖాస్తు భూములు, అన్యాక్రాంతములు, దరఖాస్తు కింద పట్టాదారు ఇవ్వదగే విస్తీర్ణం తెలియజేసే రిజిష్టర్.

*గ్రామ లెక్క నం.2:* భూముల ఆధీనంలో మార్పులను తెలియజేసే రిజిష్టర్.

*గ్రామ లెక్క నం.3:* పహాణీ/ అడంగల్ - భూమి అనుభవము, ఆక్రమణ, సాగుబడి తెలియచేయు రిజిష్టరు.

*గ్రామ లెక్క నం.4:* భూకమతం మరియు భూమి శిస్తు డిమాండు రిజిష్టర్

*గ్రామ లెక్క నం.5:* డిమాండు, వసూలు మరియు విలువ తెలియజేసే లెక్క.

*గ్రామ లెక్క నం.6:* రోజువారి వసూలు తెలియజేయులెక్క.

*గ్రామ లెక్క నం.7:* యిర్సాలునామా.

*గ్రామ లెక్క నం.8:* జలాధారాలను తెలిపే రిజిష్టర్.

*గ్రామ లెక్క నం.9:* భూమి శిస్తు చెల్లింపునకు రశీదు.

*గ్రామ లెక్క నం.10,11 :* జనన, మరణాలు నమోదు చేసే రిజిష్టరు.

## వ్యక్తిగత భూమి రికార్డులు

ఒక వ్యక్తికి వివిధ రకాలుగా భూమి సంక్రమించవచ్చు. అలా సంక్రమించిన భూమికి హక్కుదారు ఆ వ్యక్తి అని చెప్పటానికి రుజువు వారికి అందించబడిన వ్యక్తిగత భూమి రికార్డులు మరియు కొన్ని ప్రత్యేక సందర్భాలలో జారీ చేయబడిన సర్టిఫికెట్‌లు. ఆ రికార్డులే మన చేతిలో ఉన్నప్పుడు మాత్రమే మన భూమికి భద్రత, పూర్తి హక్కు.

- పట్టాదారు పాస్ పుస్తకం/టైటిల్ పట్టా
- డీ ఫారమ్/డికెటి పట్టా/అసైన్‌మెంట్ పట్టా
- రిజిష్టర్డ్ దస్తావేజు
- సాదాబైనామా లేదా 13-బి సర్టిఫికెట్
- 30-ఇ సర్టిఫికెట్ (రక్షిత కౌల్దారు సర్టిఫికెట్)
- ఓఆర్‌సీ సర్టిఫికెట్ (ఇనాంభూమిపై ఆక్యుపెన్సీరైట్స్ సర్టిఫికెట్)
- దాన పత్రం (గిఫ్ట్ డీడ్)
- దేవాదాయ భూమి కౌలు తీసుకుని ఉంటే కౌలు రశీదు
- అటవీ భూమిలో సాగులో ఉన్న గిరిజనులకు ఇచ్చే అటవీ భూముల హక్కు పత్రం.(ఆర్ఓఎఫ్ఆర్ఏ)

*శాశ్వత రికార్డులు :*

- సెటిల్‌మెంట్ ఫెయిర్ అడంగల్/ డైగ్లాట్/ సేత్వార్/ రిసెటిల్‌మెంట్ రిజిష్టర్
- పొలం కొలతల పుస్తకం (ఎఫ్. ఎం. బి/టిప్పన్)
- గ్రామ నక్ష / గ్రామ పటం

## గ్రామ లెక్కలు

*గ్రామ లెక్క నం. 1:* ప్రభుత్వ భూములు, కౌలుకు ఇవ్వబడిన భూములు, దరఖాస్తు భూములు, అన్యాక్రాంతమైన భూముల వివరాలు తెలియజేయు రిజిష్టరు.

*గ్రామ లెక్క నం. 2:* మార్పుల రిజిష్టరు.

*గ్రామ లెక్క నం. 3:* పహాణీ / అడంగళ్.

*గ్రామ లెక్క నం. 4:* భూకమతం మరియు భూమి శిస్తు రిజిష్టరు.

*గ్రామ లెక్క నం. 4ఎ :* ప్రభుత్వ ఆక్రమణ రిజిష్టరు.

*గ్రామ లెక్క నం. 5:* డిమాండు మరియు విలువ తెలియచేసే రిజిష్టరు.

*గ్రామ లెక్క నం. 6:* రోజువారీ వసూలు రిజిష్టరు.

*గ్రామ లెక్క నం. 7:* ఫిర్యాదు నామా.

*గ్రామ లెక్క నం. 8:* జలాధారములను తెలుపు రిజిష్టరు.

*గ్రామ లెక్క నం. 9:* భూమి శిస్తూ చెల్లింపునకు రశీదు.

*గ్రామ లెక్క నం. 10:* జనన నమోదు.

*గ్రామ లెక్క నం. 11:* మరణ నమోదు.

**ఈ లెక్కలో భూమి వివరాలను తెలిపేవి 1,2,3,4,4ఎ,8.**


**ఆర్థిక వివరాలను తెలిపేవి 5,6,7,9.**

**జనరల్ వివరాలను తెలిపేవి 10,11.**




*వ్యక్తిగత రికార్డులు*

- పట్టాదారు పాస్ పుస్తకం / టైటిల్ డీడ్
- డీ - ఫారమ్ పట్టా / డికెటి పట్టా/
- సైన్‌మెంట్ పట్టా
- రిజిష్టర్ దస్తావేజు
- సాదాబైనా లేదా 13-బి సర్టిఫికెట్
- 38-ఇ సర్టిఫికెట్
- ఓ ఆర్ సి సర్టిఫికెట్ (ఆక్యూపెన్సి రైట్స్ సర్టిఫికెట్)
- దాన పత్రం
- దేవదాయ భూమి కౌలు రశీదు
- అటవీ భూమిలో సాగులో ఉన్న గిరిజనులకు ఇచ్చే అటవీ భూముల హక్కు పత్రం



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ వివరాలు

**నూతనంగా ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా జూన్ 8న పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తెలుగు దేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో మొదటి విడతగా ఇద్దరు ఉపముఖ్య మంత్రులకూ, 17 మంది క్యాబినెట్ హోదా మంత్రులకు స్థానం లభించింది.**



## నారా చంద్రబాబు నాయుడు - ముఖ్యమంత్రి

జూన్ 8, 2014న ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా, సుదీర్ఘ కాలం ప్రతిపక్షనేతగా పని చేశారు.

నారా చంద్రబాబు నాయుడు 1950 ఏప్రిల్ 20 తేదీన చిత్తూరు జిల్లా నారావారి పల్లెలో జన్మించారు. ఎన్. చంద్రబాబు నాయుడు విద్యార్థి దశ నుండి రాజకీయ అవగాహన కలిగిన నాయకుడు.

1972 లో బి.ఎ. డిగ్రీని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ నుండి పొందారు. అనంతరం పోస్టు గ్రాడ్యుయేషన్‌లో ఎం.ఎ అర్థశాస్త్రం చేశారు. 1975-77 మధ్య యువజన కాంగ్రెస్ నాయకుడుగా పని చేశారు. 1978లో మొదటి సారి శాసనసభకు ఎన్నికయ్యారు.

1980-83 మధ్య కాలంలో రాష్ట్రప్రభుత్వంలో సినిమాటోగ్రఫి శాఖా మంత్రిగా పనిచేశారు. 1983 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరిన చంద్రబాబునాయుడు 1984లో ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని గవర్నర్ రామ్‌లాల్ తొలగించినప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణలో ఉద్యమాన్ని నడిపించారు.

1985లో టిడిపి ప్రధానకార్యదర్శిగా పనిచేశారు. 1989లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయినపుడు ప్రతి పక్షనేతగా పార్టీలో కీలకపాత్ర పోషించారు. 1994లో తిరిగి టిడిపి ఎన్‌టిఆర్ నాయకత్వంలో ఘనవిజయం సాధించడానికి ఎంతగానో కృషి చేశారు.

అనంతరం 1995లో ముఖ్యమంత్రిగా తెలుగుదేశం శాసనసభా పక్షం చేత ఎన్నుకోబడిన చంద్రబాబు 1999లో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటులో, 1998 లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారు.

1999-2004లో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పాటులో ముఖ్యమైన పాత్ర పోషించారు. 2004 నుండి 2014 వరకు రాష్ట్ర శాసనసభలో ప్రతి పక్షనేతగా వ్యవహరించారు. ఇప్పుడు మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## మంత్రులు - శాఖల వివరాలు

**చంద్రబాబు నాయుడు** (ముఖ్యమంత్రి) : సాధారణ పరిపాలన, న్యాయం, విద్యుత్తు, మౌలిక వసతులు, పెట్టు బడులు, పరిశ్రమలు, వాణిజ్యం, ప్రభుత్వ రంగ సంస్థలు, సినీమాటోగ్రఫీ, పర్యాటకం, మంత్రులెవరికీ కేటాయించని ఇతర శాఖలు నిర్వహిస్తారు.

**కె.ఇ. కృష్ణమూర్తి** *(ఉప ముఖ్యమంత్రి)* : రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు.

**నిమ్మకాయల చినరాజప్ప** *(ఉప ముఖ్యమంత్రి)*: హోమ్, విపత్తుల నిర్వహణా శాఖలు.

**శ్రీ యనమల రామకృష్ణుడు** *(ఆర్థిక మంత్రి)* : ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభావ్యవహారాలు శాఖలు కూడా నిర్వహిస్తారు.

**శ్రీ అయ్యన్న పాత్రుడు** *(పంచాయతీ రాజ్ శాఖా మంత్రి)* : గ్రామీణ నీటి సరఫరా, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. (ఉపాధి హామీ) కార్యక్రమాలు వంటి శాఖలు నిర్వహిస్తారు.

**బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి** *(అటవీ శాఖామంత్రి)* : పర్యావరణం, సైన్స్, టెక్నాలజీ, సహకార శాఖలు సైతం చూస్తారు.

**దేవినేని ఉమామహేశ్వర రావు** *(నీటి పారుదల శాఖమంత్రి)*: ఆ శాఖతో పాటు ఆయకట్టు అభివృద్ధి, జలవనరుల నిర్వహణ వ్యవహారాలు కూడా పర్యవేక్షిస్తారు.

**పి. నారాయణ** *(మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి)* : టౌన్‌ప్లానింగ్, పట్టణ నీటి సరఫరా శాఖలు కూడా నిర్వహిస్తారు.

**శ్రీమతి పరిటాల సునీత** *(పౌర సరఫరాల శాఖ మంత్రి)* : ఆ శాఖతో పాటు ధరల నియంత్రణ, ఆహారం, వినియోగ దారుల వ్యవహారాలు కూడా చూస్తారు.

**ప్రత్తిపాటి పుల్లారావు** *(వ్యవసాయ శాఖమంత్రి)* : ఆ శాఖ తో పాటు మార్కెటింగ్, గోదాములు, ఆహార శుద్ధి, పశు సంవర్ధకం, పాడి పరి శ్రమాభివృద్ధి శాఖలు కూడా నిర్వహిస్తారు.

**కామినేని శ్రీనివాస్** *(వైద్య ఆరోగ్య శాఖ మంత్రి)* : వైద్య, విద్యా శాఖను కూడా పర్యక్షిస్తారు.

**గంటా శ్రీనివాసరావు** *(ఉన్నత విద్యా శాఖా మంత్రి)* : ఆ శాఖతో పాటు ప్రాథమిక, మాధ్యమిక సాంకేతిక విద్యాశాఖలు సైతం నిర్వహిస్తారు.

**పల్లె రఘునాథరెడ్డి** *(సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి)* : ఐ.టి. కమ్యూనికేషన్స్, మైనార్టీ సంక్షేమం, తెలుగు భాష, సంస్కృతి, సాధికారత ఎన్.ఆర్.ఐ. సంబంధాలు చూస్తారు.

**శ్రీమతి పీతల సుజాత** *(మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి)* : ఆ శాఖతో పాటు గనులు, భూగర్భ శాఖ, వికలాంగుల, వృద్ధుల సంక్షేమం, సాధికారతలు పర్యవేక్షిస్తారు.

**అచ్చెన్నాయుడు** *(కార్మిక మంత్రి)* : ఉపాధి కల్పన, ఫ్యాక్టరీలు, యువజన వ్యవహారాలు, క్రీడలు, నైపుణ్యం, అభివృద్ధి శాఖలు నిర్వహిస్తారు.

**శిద్దా రాఘవ రావు** *(రవాణా శాఖ మంత్రి)* : రోడ్లు, భవనాల శాఖ కూడా కేటాయించారు.

**శ్రీమతి కిమిడి మృణాళిని** *(గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి)* : హౌసింగ్, పారిశుద్ధ్యం శాఖలు కూడా నిర్వహిస్తారు.

**కొల్లు రవీంద్ర** *(బి.సి. సంక్షేమ శాఖ మంత్రి)* : అబ్కారీ చేనేత, సాధికారత శాఖలు కూడా కేటాయించారు.

**రావెళ్ళ కిశోర్‌బాబు** (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి): ఆ శాఖతో పాటు గిరిజన సంక్షేమం సాధికారతలు కూడా నిర్వహిస్తారు.

**పైడి కొండ మాణిక్యాల రావు** : దేవాదాయ శాఖ మంత్రిగా వ్యవహరిస్తారు.

## ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు

| | | |
|---|---|---|
| అరకు (ఎస్టీ) | కొత్తపల్లి గీత | వైకాపా |
| శ్రీకాకుళం | కె. రామ్మోహన్ నాయుడు | టి.డి.పి. |
| విజయనగరం | అశోక గజపతి రాజు | టి.డి.పి. |
| విశాఖపట్నం | కె. హరిబాబు | బిజెపి |
| అనకాపల్లి | ఎం. శ్రీనివాసరావు | టి.డి.పి. |
| కాకినాడ | తోట నర్సింహం | టి.డి.పి. |
| అమలాపురం (ఎస్సీ) | డా॥ పి. రవీంద్రబాబు | టి.డి.పి. |
| రాజమండ్రి | ఎం. మురళీమోహన్ | (టి.డి.పి.) |
| నర్సాపురం | గోకరాజు గంగరాజు | బి.జె.పి. |
| ఏలూరు | మాగంటి బాబు | టి.డి.పి. |
| మచిలీపట్నం | కొనకళ్ల నారాయణ | టి.డి.పి. |
| విజయవాడ | కేశినేని శ్రీనివాస్ | టి.డి.పి. |
| గుంటూరు | గల్లా జయదేవ్ | టి.డి.పి. |
| నర్సరావుపేట | రాయపాటి సాంబశివరావు | టి.డి.పి. |
| బాపట్ల (ఎస్సీ) | శ్రీరాం మల్యాద్రి | టి.డి.పి. |
| ఒంగోలు | వై.వి. సుబ్బారెడ్డి | వైకాపా |
| నంద్యాల | ఎస్.పి.వై. రెడ్డి | వైకాపా |
| కర్నూలు | బుట్టా రేణుక | వైకాపా |
| అనంతపురం | జె.సి. దివాకర్ రెడ్డి | టి.డి.పి. |
| హిందూపురం | నిమ్మల కిష్టప్ప | టి.డి.పి. |
| కడప | వై.యస్.అవినాష్ రెడ్డి | వైకాపా |
| నెల్లూరు | మేకపాటి రాజమోహన్‌రెడ్డి | వైకాపా |
| తిరుపతి (ఎస్సీ) | వరప్రసాద రావు | వైకాపా |
| రాజంపేట | పి.వి. మిథున్ రెడ్డి | వైకాపా |
| చిత్తూరు (ఎస్సీ) | ఎన్. శివప్రసాద్ | టి.డి.పి. |





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి స్పీకరుగా **డా॥ కోడెల శివప్రసాదరావు,** డిప్యూటీ స్పీకరుగా **శ్రీ. మండలి బుద్ధ ప్రసాద్** ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఆంధ్రప్రదేశ్‌లో విజేతలైన శాసనసభ్యులు

## శ్రీకాకుళం జిల్లా

| | |
|---|---|
| బి. అశోక్ (టి.డి.పి.) | ఇచ్ఛాపురం |
| గౌతు శ్యామసుందరశివాజీ (టి.డి.పి.) | పలాస |
| కె. అచ్చెన్నాయుడు (టి.డి.పి.) | టెక్కలి |
| కలమట వెంకటరమణ (వై.కా.పా) | పాతపట్నం |
| గుండ లక్ష్మీదేవి (టి.డి.పి.) | శ్రీకాకుళం |
| కూన రవికుమార్ (టి.డి.పి.) | ఆముదాల వలస |
| కిమిడి కళా వెంకట్రావు (టి.డి.పి.) | ఎచ్చెర్ల |
| బగ్గు రమణమూర్తి (టి.డి.పి.) | నరసన్నపేట |
| కంబాల జోగులు (వై.కా.పా) | రాజాం |
| వి. కళావతి (వై.కా.పా) | పాలకొండ |

## విజయనగరం జిల్లా

| | |
|---|---|
| బి. చిరంజీవులు (టి.డి.పి.) | పార్వతీపురం |
| పి. రాజన్నదొర (వై.కా.పా) | సాలూరు |
| సుజయకృష్ణ రంగారావు (వై.కా.పా) | బొబ్బిలి |
| మృణాళిని (టి.డి.పి.) | చీపురుపల్లి |
| కె.ఎ. నాయుడు (టి.డి.పి.) | గజపతినగరం |
| నారాయణస్వామి నాయుడు (టి.డి.పి.) | నెల్లిమర్ల |
| మీసాల గీతా (టి.డి.పి.) | విజయనగరం |
| కె. లలిత కుమారి (టి.డి.పి.) | శృంగవరపుకోట |

## విశాఖపట్నం జిల్లా

| | |
|---|---|
| గంటా శ్రీనివాసరావు (టి.డి.పి.) | భీమిలి |
| వెలగపూడి రామకృష్ణ బాబు (టి.డి.పి.) | విశాఖపట్నం తూర్పు |
| విష్ణుకుమార్ రాజు (బి.జె.పి) | విశాఖపట్నం ఉత్తరం |
| వాసుపల్లి గణేష్‌కుమార్ (టి.డి.పి.) | విశాఖపట్నం దక్షిణం |
| పి.జి.వి.ఆర్. నాయుడు (టి.డి.పి.) | విశాఖపట్నం పశ్చిమం |
| పల్లా శ్రీనివాసరావు (టి.డి.పి.) | గాజువాక |
| క.ఎస్.ఎన్.ఎస్. రాజు (టి.డి.పి.) | చోడవరం |
| బి.ముత్యాలనాయుడు (వై.కా.పా) | మాడుగుల |
| కిడారి సర్వేశ్వరరావు (వై.కా.పా) | అరకువ్యాలీ |
| డి. ఈశ్వరి (వై.కా.పా) | పాడేరు |
| పి. జి. సత్యనారాయణ (టి.డి.పి.) | అనకాపల్లి |
| బండారు సత్యనారాయణ మూర్తి (టి.డి.పి.) | పెందుర్తి |
| పంచకర్ల రమేష్‌బాబు (టి.డి.పి.) | యలమంచిలి |
| వంగలపూడి అనిత (టి.డి.పి.) | పాయకరావుపేట |
| సి.హెచ్. అయ్యన్న పాత్రుడు (టి.డి.పి.) | నర్సీపట్నం |

## తూర్పుగోదావరి జిల్లా

| | |
|---|---|
| దాడిశెట్టి రాజా (వై.కా.పా) | తుని |
| వరుపుల సుబ్బారావు (వై.కా.పా) | ప్రత్తిపాడు |
| ఎస్.వీ.ఎస్.ఎన్. వర్మ (ఇండి) | పిఠాపురం |
| పిల్లి అనంతలక్ష్మి (టి.డి.పి.) | కాకినాడ రూరల్ |
| నిమ్మకాయల చినరాజప్ప (టి.డి.పి.) | పెద్దాపురం |
| నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (టి.డి.పి.) | అనపర్తి |
| వనమాడి వేంకటేశ్వరరావు (టి.డి.పి.) | కాకినాడ సిటీ |
| తోట త్రిమూర్తులు (టి.డి.పి.) | రామచంద్రాపురం |
| దాట్ల సుబ్బరాజు (టి.డి.పి.) | ముమ్మిడివరం |
| అయితాబత్తుల ఆనందరావు (టి.డి.పి.) | అమలాపురం |
| గొల్లపల్లి సూర్యారావు (టి.డి.పి.) | రాజోలు |
| పులపర్తి నారాయణమూర్తి (టి.డి.పి.) | గన్నవరం |
| చిర్ల జగ్గిరెడ్డి (వై.కా.పా) | కొత్తపేట |
| వి. జోగేశ్వరరావు (టి.డి.పి.) | మండపేట |
| పెందుర్తి వెంకటేష్ (టి.డి.పి.) | రాజానగరం |
| ఆకుల సత్యనారాయణ (బి.జె.పి) | రాజమండ్రి సిటీ |
| గోరంట్ల బుచ్చయ్య చౌదరి (టి.డి.పి.) | రాజమండ్రి రూరల్ |
| జ్యోతుల వెంకటఅప్పారావు (వై.కా.పా) | జగ్గంపేట |
| వంతుల రాజేశ్వరి (వై.కా.పా) | రంపచోడవరం |

## పశ్చిమ గోదావరి జిల్లా

| | |
|---|---|
| కొత్తపల్లి శామ్యూల్ జవహర్ (టి.డి.పి.) | కొవ్వూరు |
| బూర్గుపల్లి శేషారావు (టి.డి.పి.) | నిడదవోలు |
| పితాని సత్యనారాయణ (టి.డి.పి.) | ఆచంట |
| నిమ్మల రామానాయుడు (టి.డి.పి.) | పాలకొల్లు |
| బండారు మాధవనాయుడు (టి.డి.పి.) | నర్సాపూర్ |
| పి. రామాంజనేయులు (టి.డి.పి.) | భీమవరం |
| వేటుకూరి శివరామరాజు (టి.డి.పి.) | ఉండి |
| అరిమిల్లి రాధాకృష్ణ (టి.డి.పి.) | తణుకు |
| పి. మాణిక్యాలరావు (బి.జె.పి) | తాడేపల్లిగూడెం |
| గన్ని వీరాంజనేయులు (టి.డి.పి.) | ఉంగుటూరు |
| చింతమనేని ప్రభాకర్ (టి.డి.పి.) | దెందులూరు |
| బడేటి బుజ్జి (టి.డి.పి.) | ఏలూరు |
| ముప్పిడి వెంకటేశ్వరరావు (టి.డి.పి.) | గోపాలపురం |
| మొడియం శ్రీనివాసరావు (టి.డి.పి.) | పోలవరం |
| పీతల సుజాత (టి.డి.పి.) | చింతలపూడి |

## కృష్ణా జిల్లా

| | |
|---|---|
| కొక్కిలిగడ్డ రక్షణనిధి (వై.కా.పా) | తిరువూరు |
| మేకా ప్రతాప్ అప్పారావు (వై.కా.పా) | నూజివీడు |
| వల్లభనేని వంశీమోహన్ (టి.డి.పి.) | గన్నవరం |
| కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (వై.కా.పా) | గుడివాడ |
| కామినేని శ్రీనివాస్ (బి.జె.పి) | కైకలూరు |
| కాగిత వెంకట్రావు (టి.డి.పి.) | పెడన |
| కొల్లు రవీంద్ర (టి.డి.పి.) | మచిలీపట్నం |
| మండలి బుద్ధప్రసాద్ (టి.డి.పి.) | అవనిగడ్డ |
| ఉప్పులేటి కల్పన (వై.కా.పా) | పామర్రు |
| బోడె ప్రసాద్ (టి.డి.పి.) | పెనమలూరు |
| జలీల్ ఖాన్ (వై.కా.పా) | విజయవాడ వెస్ట్ |
| బొండా ఉమామహేశ్వరరావు (టి.డి.పి.) | విజయవాడ సెంట్రల్ |
| గద్దె రామ్మోహన్‌రావు (టి.డి.పి.) | విజయవాడ ఈస్ట్ |
| దేవినేని ఉమామహేశ్వరరావు (టి.డి.పి.) | మైలవరం |
| తంగిరాల ప్రభాకర్‌రావు (టి.డి.పి.) | నందిగామ |
| శ్రీరాం రాజగోపాల్ (టి.డి.పి.) | జగ్గయ్యపేట |

## గుంటూరు జిల్లా

| | |
|---|---|
| కొమ్మలపాటి శ్రీధర్ (టి.డి.పి.) | పెదకూరపాడు |
| తెనాలి శ్రావణ్‌కుమార్ (టి.డి.పి.) | తాడికొండ |
| ఆళ్ల రామకృష్ణారెడ్డి (వై.కా.పా) | మంగళగిరి |
| ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (టి.డి.పి.) | పొన్నూరు |
| నక్కా ఆనందబాబు (టి.డి.పి.) | వేమూరు |
| అనగాని సత్యప్రసాద్ (టి.డి.పి.) | రేపల్లె |
| ఆలపాటి రాజేంద్రప్రసాద్ (టి.డి.పి.) | తెనాలి |
| కోన రఘుపతి (వై.కా.పా) | బాపట్ల |
| రావెల కిశోర్‌బాబు (టి.డి.పి.) | ప్రత్తిపాడు |
| మోదుగుల వేణుగోపాలరెడ్డి (టి.డి.పి.) | గుంటూరు వెస్ట్ |
| ఎం. ముస్తాఫా (వై.కా.పా) | గుంటూరు ఈస్ట్ |
| ప్రత్తిపాటి పుల్లారావు (టి.డి.పి.) | చిలకలూరిపేట |
| గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (వై.కా.పా) | నరసరావుపేట |
| కోడెల శివప్రసాదరావు (టి.డి.పి.) | సత్తెనపల్లి |
| జి.వి. ఆంజనేయులు (టి.డి.పి.) | వినుకొండ |
| యరపతినేని శ్రీనివాసరావు (టి.డి.పి.) | గురజాల |
| పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (వై.కా.పా) | మాచర్ల |

## ప్రకాశం జిల్లా

| | |
|---|---|
| పి.డేవిడ్ రాజు (వై.కా.పా) | ఎర్రగొండపాలెం |
| శిద్దా రాఘవరావు (టి.డి.పి.) | దర్శి |
| ఇ. సాంబశివరావు (టి.డి.పి.) | పర్చూరు |
| జి. రవికుమార్ (వై.కా.పా) | అద్దంకి |
| ఎ. కృష్ణమోహన్ (ఇండి) | చీరాల |
| ఆదిమూలపు సురేష్ (వై.కా.పా) | సంతనూతలపాడు |
| దామచర్ల జనార్దన్ (టి.డి.పి.) | ఒంగోలు |
| పోతుల రామారావు (వై.కా.పా) | కందుకూరు |
| డి.బి.వి.స్వామి (టి.డి.పి.) | కొండెపి |
| జంకె వెంకటరెడ్డి (వై.కా.పా) | మార్కాపురం |
| ముత్తుముల అశోక్‌రెడ్డి (వై.కా.పా) | గిద్దలూరు |
| కదిరి బాబూరావు (టి.డి.పి.) | కనిగిరి |

## శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

| | |
|---|---|
| ఆర్. ప్రతాప్‌కుమార్‌రెడ్డి (వై.కా.పా) | కావలి |
| మేకపాటి గౌతంరెడ్డి (వై.కా.పా) | ఆత్మకూరు |
| పి. శ్రీనివాసరెడ్డి (టి.డి.పి.) | కోవూరు |
| పి. అనిల్‌కుమార్ యాదవ్ (వై.కా.పా) | నెల్లూరు సిటి |
| కె.శ్రీధర్‌రెడ్డి (వై.కా.పా) | నెల్లూరు రూరల్ |
| కాకాణి గోవర్ధన్ రెడ్డి (వై.కా.పా) | సర్వేపల్లి |
| పాశం సునీల్‌కుమార్ (వై.కా.పా) | గూడూరు |
| కె.సంజీవయ్య (వై.కా.పా) | సూళ్లూరుపేట |
| కురుగొండ్ల రామకృష్ణ (టి.డి.పి.) | వెంకటగిరి |
| బొల్లినేని రామారావు (టి.డి.పి.) | ఉదయగిరి |

## వై.యస్.ఆర్. కడప జిల్లా

| | |
|---|---|
| జయరాములు (వై.కా.పా) | బద్వేలు |
| మల్లికార్జునరెడ్డి (టి.డి.పి.) | రాజంపేట |
| ఎస్.బి. అంజాద్‌బాషా (వై.కా.పా) | కడప |
| కె. శ్రీనివాసులు (వై.కా.పా) | కోడూరు |
| జి. శ్రీకాంత్‌రెడ్డి (వై.కా.పా) | రాయచోటి |
| వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి (వై.కా.పా) | పులివెందుల |
| పి. రవీంద్రనాథరెడ్డి (వై.కా.పా) | కమలాపురం |
| ఆదినారాయణరెడ్డి (వై.కా.పా) | జమ్మలమడుగు |
| ప్రసాదరెడ్డి (వై.కా.పా) | ప్రొద్దుటూరు |
| రఘురామిరెడ్డి (వై.కా.పా) | మైదుకూరు |

## కర్నూలు జిల్లా

| | |
|---|---|
| శోభానాగిరెడ్డి (వై.కా.పా) | ఆళ్లగడ్డ |
| బుడ్డా రాజశేఖర్‌రెడ్డి (వై.కా.పా) | శ్రీశైలం |
| వై. ఐజయ్య (వై.కా.పా) | నందికొట్కూరు |
| ఎస్వీ మోహన్‌రెడ్డి (వై.కా.పా) | కర్నూలు |
| గౌరు చరితారెడ్డి (వై.కా.పా) | పాణ్యం |
| భూమా నాగిరెడ్డి (వై.కా.పా) | నంద్యాల |
| బీసీ జనార్దన్ రెడ్డి (టి.డి.పి.) | బనగానపల్లె |
| బుగ్గన రాజేంద్రనాథ్ (వై.కా.పా) | డోన్ |
| కె.ఇ. కృష్ణమూర్తి (టి.డి.పి.) | పత్తికొండ |
| ఎం. మణిగాంధీ (వై.కా.పా) | కోడుమూరు |
| బి. జయనాగేశ్వరరెడ్డి (టి.డి.పి.) | ఎమ్మిగనూరు |
| వై. బాలనాగిరెడ్డి (వై.కా.పా) | మంత్రాలయం |
| వై. సాయిప్రసాద్‌రెడ్డి (వై.కా.పా) | ఆదోని |
| గుమ్మనూరు జయరాం (వై.కా.పా) | ఆలూరు |

## అనంతపురం జిల్లా

| | |
|---|---|
| కె.శ్రీనివాసులు (టి.డి.పి.) | రాయదుర్గం |
| వై. విశ్వేశ్వర్‌రెడ్డి (వై.కా.పా) | ఉరవకొండ |
| జితేంద్రగౌడ్ (టి.డి.పి.) | గుంతకల్లు |
| జె.సి.ప్రభాకర్ రెడ్డి (టి.డి.పి.) | తాడిపత్రి |
| యామిని బాల (టి.డి.పి.) | శింగనమల |
| వి.ప్రభాకర్ చౌదరి (టి.డి.పి.) | అనంతపురం అర్బన్ |
| హనుమంతరాయ చౌదరి (టి.డి.పి.) | కళ్యాణదుర్గం |
| పరిటాల సునీత (టి.డి.పి.) | రాప్తాడు |
| కె. ఈరన్న (టి.డి.పి.) | మడకశిర |
| ఎన్. బాలకృష్ణ (టి.డి.పి.) | హిందూపురం |
| బి.కె. పార్థసారధి (టి.డి.పి.) | పెనుగొండ |
| రఘునాథరెడ్డి (టి.డి.పి.) | పుట్టపర్తి |
| సూర్య నారాయణ (టి.డి.పి.) | ధర్మవరం |
| చాంద్ బాషా (వై.కా.పా) | కదిరి |

## చిత్తూరు జిల్లా

| | |
|---|---|
| శంకర్ (టి.డి.పి.) | తంబళ్ళపల్లి |
| చింతల రామచంద్రారెడ్డి (వై.కా.పా) | పీలేరు |
| దేశాయి తిప్పారెడ్డి (వై.కా.పా) | మదనపల్లి |
| పి. రామచంద్రారెడ్డి (వై.కా.పా) | పుంగనూరు |
| చెవిరెడ్డి భాస్కరరెడ్డి (వై.కా.పా) | చంద్రగిరి |
| వెంకటరమణ (టి.డి.పి.) | తిరుపతి |
| బి. గోపాలకృష్ణారెడ్డి (టి.డి.పి.) | శ్రీకాళహస్తి |
| తలారి ఆదిత్య (టి.డి.పి.) | సత్యవేడు |
| ఆర్.కె. రోజా (వై.కా.పా) | నగరి |
| కె. నారాయణ స్వామి (వై.కా.పా) | గంగాధర నెల్లూరు |
| సత్యప్రభ (టి.డి.పి.) | చిత్తూరు |
| డా॥ సునీల్ కుమార్ (వై.కా.పా) | పూతలపట్టు |
| ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి (వై.కా.పా) | పలమనేరు |
| నారా చంద్రబాబునాయుడు (టి.డి.పి.) | కుప్పం |

**ఈ రోజుల్లో కమ్యూనికేషన్ (వార్తను లేదా సందేశాన్ని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి అందించడం) చాలా ప్రాధాన్యం వహిస్తున్నది. ఎందుకంటే భౌగోళిక అఖాతాలను దూరంచేసి, ప్రపంచంలోని ఒకవైపు నుంచి మరో వైపుకు సందేశాలను అందించే శక్తి కమ్యూనికేషన్ విధానంలో ఉంది.**

ఈ రోజు కమ్యూనికేషన్ యంత్రాంగం ఎంత శక్తివంతంగా ఉందంటే పత్రికా గోష్ఠిలో ప్రధానమంత్రి చేసిన ఒక ప్రకటన కొన్ని నిమిషాలలోనే ప్రపంచమంతటా విస్తరించి ప్రచారంలోకి వస్తుంది. చంద్రుని ఉపరితలంలో అడుగు పెట్టిన అంతరిక్ష యాత్రికుడు తన అనుభవాలను నేరుగా భూమండలానికి రేడియో సందేశాల ద్వారా పంపిస్తున్నాడు. అంతరిక్ష నౌకలో అమర్చిన కెమెరాలు చంద్రగోళపు టెలివిజన్ ఫొటోలు తీసి పంపిస్తున్నాయి.

ప్రపంచంలోని వివిధ భాగాలలో సంభవించిన సంఘటనల రేడియో ఫొటోలు వీలైనంత వేగంగా వార్తా పత్రికలలో ప్రచురితమయి పాఠకులకు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. అంతరిక్షంలోని కమ్యూనికేషన్ ఉపగ్రహాల ద్వారా టెలివిజన్ కార్యక్రమాలు ప్రపంచంలోని ఒక భాగం నుంచి మరో భాగానికి ప్రసారమవుతున్నాయి. క్షణాలలో ప్రసారం చెయ్యగలిగే యాంత్రిక వ్యవస్థ రూపొందడం వల్ల ఇవన్నీ సాధ్యమవుతున్నాయి. తత్ఫలితంగా కాలాన్ని, దూరాన్ని ప్రస్తుతం మనం ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకోగలుగుతున్నాం.

# సామూహిక కమ్యూనికేషన్ ప్రాముఖ్యత
# (Importance of Mass Communications)

### ప్రాధాన్యత

ప్రజాస్వామ్య సమాజంలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలను అభివృద్ధి పరచడంలో కూడా కమ్యూనికేషన్ చాలా ప్రముఖపాత్ర వహిస్తుంది. కమ్యూనికేషన్ ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నది. ఆధునిక ప్రపంచంలో కమ్యూనికేషన్‌కు మహత్తర ప్రాధాన్యం కలిగి ఉందనడంలో సందేహం లేదు.

### కమ్యూనికేషన్ అంటే ఏమిటి?

ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సమాచారాన్ని, సందేశాలను, అభిప్రాయాలను ప్రసారంచేసే ఒక కళగా కమ్యూనికేషన్‌ను నిర్వచించారు. మరో పద్ధతిలో చెప్పాలంటే కార్యాచరణకు దారితీసే రీతిలో ఏదైనా ఒక సందేశాన్ని ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికీ, ఒక బృందం నుంచి మరో బృందానికీ చేరవేసే క్రియా విధానమే కమ్యూనికేషన్.

ఒక మనిషికి ఆహారం, నివాసం ఎంత అవసరమో, అతనికి, ఇతరులకు మధ్య కమ్యూనికేషన్ కూడా అంతే అవసరం. మానవుల అస్తిత్వానికి, అభ్యుదయానికి కమ్యూనికేషన్ అత్యావశ్యకం. మానవుడి చరిత్ర ఎంత ప్రాచీనమైనదో కమ్యూనికేషన్ ఏదో ఒక రూపంలో ఉందనే చెప్పాలి. మానవుడి జీవితంతోనే కమ్యూనికేషన్ ప్రారంభమయింది.

మొదట మనిషి జీవితం గుహలో ప్రారంభమైంది. గుహలోని గోడమీద గీసిన చిత్రం బహుశా కమ్యూనికేషన్‌కు సంబంధించిన మొదటి చర్య. పసిబిడ్డ పుట్టీ పుట్టడంతోనే వేసే కేక కమ్యూనికేషన్‌కు సంబంధించిన మొదటి చర్య అని ఈ రంగానికి చెందిన విద్వాంసులు, విద్యార్థులు అభిప్రాయ పడుతున్నారు. గ్రామంలో చాటింపు చేసేవాడు అతను ఉపయోగించే డప్పు చాలాకాలం నుంచి ఉన్న శక్తివంతమైన కమ్యూనికేషన్ సాధనాలు - ఈ కమ్యూనికేషన్ సాధనాల ఖర్చు చాలా తక్కువ. అయితే, ముద్రణ యంత్రాన్ని రూపొందించడంతో కమ్యూనికేషన్ రంగంలో విప్లవం ప్రారంభమయింది. కాని, ఈ శతాబ్దంలో రేడియో, ఫిల్మ్ (చలనచిత్రం), టెలివిజన్ తదితర సాధనాలు అభివృద్ధి పొందిన తరువాత కమ్యూనికేషన్ ప్రభావం చాలా స్పష్టంగా కన్పించింది.

కమ్యూనికేషన్ ఉపగ్రహ ప్రయోగం మరో ముందడుగు. కమ్యూనికేషన్ రంగంలోని అత్యాధునిక సాధనాలకు ప్రబల నిదర్శనం ఈ ఉపగ్రహ కేంద్రం. ప్రపంచంలోని ప్రధాన సంఘటనల విశేషాలు ఈ ఉపగ్రహం ద్వారా ప్రతి ఇంటికి క్షణాలలో తెలిసిపోతున్నాయి. కమ్యూనికేషన్ సిద్ధాంతం, దాని వర్గీకరణ, వికాసం గురించి తెలుసుకున్నట్లయితే ఆసక్తికరంగా ఉంటుంది. కమ్యూనికేషన్ పద్ధతులను మూడు తరగతులుగా విభజించవచ్చు.

1. ముఖాముఖి (ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి) కమ్యూనికేషన్.
2. బృంద సంబంధ కమ్యూనికేషన్.
3. ముఖాముఖి కమ్యూనికేషన్
(Person to Person Communication)

ముఖాముఖి స్థాయి నుంచి కమ్యూనికేషన్ ప్రక్రియ ఎంతో అభివృద్ధి పొందింది. మొదట మానవుడు తన కోరికలను, భావాలను ముఖాముఖి పద్ధతి ద్వారానే ఇతరులకు వెల్లడించేవాడు. ఆధునిక కమ్యూనికేషన్, సౌకర్యాలు లేని రోజుల్లో ముఖాముఖి పద్ధతి అత్యుత్తమమైనదిగా పరిగణిచడం జరిగింది. ప్రజలకు సమాచారాన్ని అందజేయడంలో ఈ పద్ధతి ఇప్పటికీ అనుసరిస్తున్నారు.

**బృందసంబంధ కమ్యూనికేషన్** (Group Communication)

మానవుడు సంఘజీవి. సామాజిక స్వభావం కారణంగా మానవుడు తన సహచరులతో కలిసి ఏదో ఒక బృందంగా లేదా వర్గంగా ఏర్పడతాడు. తాను ఏ బృందంలో నివసిస్తున్నాడో ఆ బృందం ప్రభావానికి అతడు

ఎప్పుడు లోనౌతూ ఉంటాడు. తత్పరిణామంగా, ఒక బృందం ప్రజలకు సమాచారాన్ని అందించడానికి బృంద సంబంధ కమ్యూనికేషన్ అభివృద్ధి చెందింది. ఒక బృందానికి ఉమ్మడి ప్రయోజనాలు, ఆశయాలు ఉంటాయి. కమ్యూనికేషన్ శక్తివంతంగా ఉండడానికి ఆ బృందానికి సంబంధించిన ఉమ్మడి విషయాలు మాత్రమే చర్చించబడతాయి.

## సాముహిక కమ్యూనికేషన్

జనాభా పెరగడంతో, రేడియో, టెలివిజన్, ఫిల్మ్ (చలనచిత్రం) వంటి కమ్యూనికేషన్ సాధనాలు కనిపెట్టడంతో సాముహిక కమ్యూనికేషన్ అవసరం గుర్తించబడింది. అధిక సంఖ్యలో ఉన్న ప్రజలను ఉద్దేశించిన సందేశాన్ని ముఖాముఖి కమ్యూనికేషన్ ద్వారా లేదా బృంద సంబంధ కమ్యూనికేషన్ ద్వారా అందజేయడం చాలా కష్టం. అధిక సంఖ్యాకులైన, వైవిధ్యంగల ప్రజలకు సమాచారాన్ని, భావాలను, అభిప్రాయాలను అందజేయడానికిగాను వివిధ ప్రచార సాధనాలను ఉపయోగించడం ప్రారంభమయింది. ఇదే సాముహిక కమ్యూనికేషన్ విధానం.

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఆకాశవాణి (ఆలిండియా రేడియో) ద్వారా ప్రధానమంత్రి ఇచ్చిన సందేశం సామూహిక కమ్యూనికేషన్‌కు ఒక నిదర్శనం. అధిక సంఖ్యలో ఉన్న ప్రజలకు సమాచారాన్ని, భావాలను, ఆలోచనలను, అభిప్రాయాలను అందజేయడానికి రూపొందించిన ప్రచార సాధనలు (కమ్యూనికేషన్ యంత్రాంగం) వార్తా పత్రికలు, టెలివిజన్, రేడియో, చలన చిత్రాలు.

## ప్రత్యేక లక్షణాలు

ఇతర విధాల కమ్యూనికేషన్‌కు భిన్నమైన సామూహిక కమ్యూనికేషన్ ప్రత్యేక లక్షణాలను కొన్నింటిని ఇక్కడ చర్చిద్దాం. ముఖాముఖి బృందసంబంధ కమ్యూనికేషన్‌లలో వలె గాకుండా సామూహిక కమ్యూనికేషన్‌లో సామూహిక ప్రచార సాధనాలు, ప్రేక్షక (శ్రోతల) సమూహాలు కూడి ఉన్నాయి. ఆధునిక కమ్యూకేషన్ సాధనాలయిన రేడియో, సినిమా, టెలివిజన్, ముద్రిత పదజాలం మొదలయినవి సామూహిక కమ్యూనికేషన్‌కు అత్యవసరాలు.

సామూహిక ప్రచార సాధనాలు ఉన్నంత మాత్రాన అది ఎప్పుడూ సామూహిక కమ్యూనికేషన్ కాబోదు. సినిమాథియేటర్లలో ప్రదర్శించడానికి ఉద్దేశించిన చలనచిత్రం సామూహిక కమ్యూనికేషన్‌గా పరిగణించబడుతుంది. కాని, ఏదైనా ఒకరి పెళ్లికి సంబంధించిన చలనచిత్రం తయారుచేసి దానిని ఇంట్లో ప్రదర్శించినట్లయితే అది సామూహిక కమ్యూనికేషన్ కాజాలదు. సామూహిక ప్రేక్షకుల లేదా శ్రోతల స్వభావం మీద సామూహిక కమ్యూనికేషన్ విధానం ఆధారపడి ఉంటుంది. ఒకేసారి అధిక సంఖ్యాకులయిన ప్రజలకు సందేశం అందించాలంటే సామూహిక కమ్యూనికేషన్ ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుంది.

## కమ్యూనికేషన్ ప్రక్రియ

సామూహిక కమ్యూనికేషన్ ప్రక్రియ అంతా అయిదు సూత్రాల సిద్ధాంతం మీద ఆధారపడి ఉంటుంది.

*ఈ అయిదు అంశాలు : ప్రచారకుడు (కమ్యూనికేటర్), సందేశం, ప్రచార సాధనం, గ్రహిత, గ్రహీతల ప్రతిచర్య*

*ప్రచారకుడు* **(Communicator)**: ఏదైనా ఒక విషయానికి సంబంధించిన సందేశాలను, ఆలోచనలను, అభిప్రాయాలను ప్రజలకు అందించే కమ్యూనికేషన్ ప్రక్రియలో నిమగ్నమయిన సామూహిక కమ్యూనికేషన్ నిపుణుడే ప్రచారకుడు. ప్రేక్షకుల మీద లేదా శ్రోతల మీద అత్యధిక ప్రభావం కల్గించడానికి ఏమి చెప్పాలో, ఏ విధంగా చెప్పాలో ఈ ప్రచారకుడికి తెలిసి ఉండాలి. నిపుణుడైన ప్రచారకునికి రచనా ప్రతిభ, ప్రసంగ ప్రావీణ్యం, వివిధ సామూహిక ప్రచార సాధనాలను ఉపయోగించే సామర్థ్యం ఉండాలి. ప్రజాసంబంధాల అధికారి కూడా ఒక ప్రచారకుడే.

*సందేశం* **(Message)**: ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి పంపే కమ్యూనికేషన్ సారాంశమే సందేశం. దీనిని కమ్యూనికేషన్ ప్రక్రియలో వస్తు విషయం అని కూడా అంటారు. పదాలు, చిత్రాలు, సంకేతాలు సందేశంలో భాగంగా ఉంటాయి. ప్రతి ప్రచారకుడికీ ఒక ఉద్దేశం ఉంటుంది. దానిని దృశ్య రూపంలోకానీ, శ్రవ్యరూపంలో కానీ-ఆవతలి వ్యక్తికి సందేశ రూపంలో అందజేయడమే.

ఉదాహరణకు కుటుంబ నియంత్రణ సంస్థకు చెందిన సామూహిక ప్రచార అధికారి లక్ష్యం 'చిన్న కుటుంబం' సందేశాన్ని ప్రజలకు అందజేయడం. కుటుంబ నియంత్రణ కమ్యూనికేషన్ విషయంలో ఆరోగ్యం, చిన్న కుంటుంబాల ఆర్థిక స్థితిగతులు, జనాభా సమస్య, కుటుంబ నియంత్రణ పద్ధతులు మొదలైన భిన్న అంశాలు ఉంటాయి. కమ్యూనికేషన్ ప్రక్రియలో సందేశం అనేది కీలక అంశం. దానిని సాధ్యమైనంత ఎక్కువ ప్రేక్షకులను ఆకర్షించే విధంగా రూపొందించాలి. అది ప్రజలకు కార్యాచరణలోకి దింపేటట్లుగా ఉండాలి. కుటుంబ నియంత్రణ కమ్యూనికేషన్ విషయం (Content) పేలవంగా ఉంటే అది ప్రేక్షకులపైన అంతగా ప్రభావం చూపక పోవచ్చు. విషయం ఎంత బలంగా ఉంటే దాని ప్రభావం ప్రజల మీద అంత బలంగా పడుతుంది.

*ప్రచార సాధనం* **(Channel)**: ప్రచార సాధనం సందేశాన్ని అందించడానికి తోడ్పడుతుంది. ప్రచారకుడు తన సందేశం ఎవరికైతే ఉద్దేశించిందో వారికి అదే విధంగా ఎంపిక చేసిన మార్గం ద్వారా పంపిస్తాడు. ప్రచురణలు, వార్తా పత్రికలు, రేడియో, టెలివిజన్, సినిమా తదితర దృశ్య, శ్రవ్య ప్రచార సాధనాలు. ఇవన్నీ సామూహిక కమ్యూనికేషన్ల సాధనాలు. ప్రచార సాధనాలన్నీ పరస్పర సంబంధం కలిగి ఉంటాయి. విధుల విషయంలోనూ, సిబ్బంది విషయంలోనూ ఈ ప్రచార సాధనాలు ఒకదానిపై మరొకటి ఆధారపడక తప్పదు.

సమర్థమైన కమ్యూనికేషన్ ప్రక్రియలో ప్రచార సాధనాన్ని ఎంపిక చేసుకోవడం ముఖ్యమైన అంశం. నైపుణ్యంగల ప్రచారకుడు ఒక సందేశాన్ని ప్రేక్షకులకు అందజేయడానికి తగిన దశలో సరైన సాధనాన్ని ఎంపిక చేసుకుంటాడు. కొన్ని సందర్భాలలో అతడు ఒక్క సందేశాన్ని ప్రజలకు అందించడానికి బహుళ ప్రచార సాధనాలను ఎంపిక చేసుకొంటాడు. చిన్న కుటుంబం విషయంలో ప్రజల దృక్పథంలో మార్పు కలిగించేందుకు కుటుంబ నియంత్రణ సందేశం అన్ని ప్రచార సాధనాల ద్వారా ప్రచారమవుతుంది. సినిమా, రేడియో, నాటకం, పత్రికలు, ప్రకటనలు, పోస్టర్‌లు, ప్రచురణలు, ప్రదర్శనలు మొదలైన సాధనాలను కుటుంబ నియంత్రణ ప్రచార ఉద్యమంలో

ఉపయోగిస్తారు.

*శ్రోతలు* ***(Audience)***: ప్రచారకుడు ప్రసారం చేసిన సందేశాన్ని ప్రచార సాధనం ద్వారా గ్రహించే అతడు గ్రహీత (రిసీవర్). గ్రహీతలు ఎక్కువగా విస్తృత ప్రజానీకమే. మనం ఏదైనా వ్రాస్తే అది ఎవరో ఒకరు చదవాలి. అదేవిధంగా ఒక సినిమాను ప్రదర్శిస్తే అది చూసేవారు ఉండాలి. ఒక ప్రసంగం ప్రసారమైనప్పుడు అది వినేవారు ఉండాలి. ఆ వినే వ్యక్తి కమ్యూనికేషన్ శ్రోత లేదా ప్రేక్షకుడు. కమ్యూనికేషన్ ప్రక్రియలో ఇతడు అత్యంత ప్రధానమైన వ్యక్తి.

గ్రహీత అంతగా ఆసక్తి చూపకపోతే సందేశం సత్ఫలితాలను సాధించజాలదు. ప్రచారకుని ఆలోచన ప్రతిఒక్క గ్రహీత మనసునూ తెలుసుకునేదై ఉండాలి. గ్రహీతల మనస్సును దృష్టిలో ఉంచుకునే ప్రచార కార్యక్రమాన్ని రూపొందించాలి. అందుచేత ప్రచారకులకు ప్రేక్షకులు తెలిసి ఉండాలి. వారి ధోరణులు, ఆసక్తి మొదలైన అంశాలు తెలిసి ఉంటేనే వారికి తగిన విధంగా కార్యక్రమాలను రూపొందించవచ్చు.

*గ్రహీతల ప్రతిచర్య* ***(feedback)***

సామూహిక కమ్యూనికేషన్ ప్రక్రియలో 'ఫీడ్‌బ్యాక్' మరొక ప్రధానమైన అంశం. దీనితో కమ్యూనికేషన్ ప్రక్రియ సంపూర్ణత పొందుతుంది. ఫీడ్‌బ్యాక్ అంటే సందేశంపట్ల ప్రేక్షకుల స్పందన. ఇది ప్రచారకుడు లేదా యాజమాన్యం తన సందేశాన్ని, విధానాన్నీ ప్రేక్షకుల స్పందన ప్రచారకునికి నేరుగా అందవచ్చు లేదా వివిధ ప్రసార సాధనాల ద్వారా అందవచ్చును. ఏ విధానంపైనైనా ప్రజల నాడిని పట్టుకోవాలంటే యాజమాన్యానికి 'ఉత్తరాల శీర్షిక' (Letters to the Editor) మంచి ఫీడ్‌బ్యాక్ గా పనిచేస్తుంది.

కమ్యూనికేషన్‌ల ప్రక్రియను మొత్తం ఒక ప్రశ్నలో ఇమిడించవచ్చు ఎవరు, ఏం చెబుతున్నారు. ఏ సాధనం ద్వారా, ఎవరికి, ఏ ప్రభావం (Effect)తో,

ఎవరు................ ప్రచారకుడు

ఏం చెబుతున్నారు................ సందేశం లేదా వస్తు విషయం

ఏ మార్గం............................ ప్రసార సాధనం (మాధ్యమం)

ఎవరికి......................... గ్రహిత లేదా ప్రక్షకుడు

ఏ ప్రభావంతో ..................... ఫీడ్‌బ్యాక్ లేదా గ్రహీతలపై సందేశం యొక్క ప్రభావం.

## కుటుంబ సంక్షేమ ప్రచారం

కుటుంబనియంత్రణలో కమ్యూనికేషన్‌ల ప్రక్రియను చిత్రీకరించేందుకు ఇప్పుడు మనం ఒక ప్రయోగాత్మక ఉదాహరణను చర్చిద్దాం.

నళిని కుటుంబ నియంత్రణ సంస్థలో పని చేస్తున్న విస్తరణ బోధకురాలు. ప్రజలకు కుటుంబనియంత్రణకు సంబంధించిన విషయాలు తెలవడం ఆమె నీలిమ అనే గృహిణి ఇంటికి వెళుతుంది. నళిని నీలిమకు కుటుంబ నియంత్రణ అవసరాన్ని గురించి వివరించాలి. నీలిమను కుటుంబ నియంత్రణ పాటించేందుకు ఒప్పించాలి.

తన సందర్శన ఉద్దేశాన్ని వ్యక్తీకరించేందుకై ఒక సందేశాన్ని సృష్టించే ప్రచారకురాలు నళిని. సందేశం ఏమంటే, 'సంతోషకరమైన, చీకూ చింతాలేని జీవితానికై నీళిమ కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి'.

అంతేగాకుండా నళిని ప్రజల ఆరోగ్యం, సామాజిక ఆర్థిక అవసరాల దృష్ట్యా కుటుంబ నియంత్రణ ఎంత ఆవసరమో కూడా వివరిస్తుంది. నీళిమ అందుకునేందుకు వీలుగా, సందేశాన్ని ధ్వని తరంగాల ద్వారా ప్రసారం చేస్తుంది. ఇదే మార్గం లేదా ప్రసార సాధనం. నీళిమ ఈ సందేశాన్ని అందుకొని, దానికి ప్రతిస్పందిస్తుంది. సంతోషకరమైన కుటుంబ జీవితాన్ని అందుకొని, దానికి ప్రతిస్పందిస్తుంది. సంతోష కరమైన కుటుంబ జీవితానికి కుటుంబ నియంత్రణ అత్యుతమ మార్గం అని నళిని అంటుంది.

కుటుంబ నియంత్రణ పాటించడానికి నీలిమ తన అంగీకారాన్ని తెలియజేస్తూ, 'నళినీ మీ సలహాకు అభివందనలు' అంటుంది.

నీళిమ గ్రహీత లేదా ప్రేక్షకురాలు. కుటుంబ నియంత్రణ పాటించాడానికి ఆమె అంగీకారం తెలపడం ఫీడ్‌బ్యాక్ అవుతుంది. వ్యక్తి నుంచి వ్యక్తికి సందేశం (Person to Person Communication) అందడంలో ఇది ఒక చిన్న ఉదాహరణ.

*సామూహిక ప్రసార సాధనాలు* ***(Mass Media):*** ప్రజలకు సమాచారాన్ని అందజేయడంలో, వారిని ప్రభావితులను చేయడంలో, ఉత్సాహపరచడంలో, ఒప్పించడంలో, వినోదాన్ని అందజేయడంలో ప్రసారసాధనాలు చాలా ఉపయోగకరమైన పాత్ర నిర్వహిస్తాయి. ప్రసార సాధనాల ద్వారా ప్రజలకు సమాచారాన్ని, ఆలోచనలనూ అందజేయడంలో మాత్రమే కాక ప్రసార సాధనాలు ప్రజల అభిప్రాయాలూ, వారి ధోరణులను కూడా ప్రతిబింబిస్తాయి. వాటివల్ల ఏ సంస్థ అయినా విజయవంతంగా పని చేయడానికి అవకాశాలు ఏర్పడతాయి.

*ప్రసార సాధనాలను మూడు రకాలుగా విభజించవచ్చు.*

1. వార్తా పత్రికలు, ఇతర పత్రికలు, పత్రికా ప్రకటనలు, పుస్తకాలు, కరపత్రాలు, ఉత్తరాలు, ఫొటోగ్రాఫ్‌లు, పోస్టరులు, కంటికి ఇంపైన హెడ్డింగ్‌లు
2. రేడియో వంటి శ్రవ్య సాధనాలు, (చెవితో వినేవి).
3. కంటితో చూసి, చెవితో వినే ఇతర సాధనాలు అంటే సినిమాలూ, టెలివిజన్‌లు, వీటిని దృశ్య శ్రవ్య సాధనాలు అంటారు.

## కార్టన్ ఐటమ్

*జనబాహుళ్య ప్రచారం ఆయిదు అంశాల చిత్ర వివరణ:*

ప్రచారకర్త, ఇవ్వదలచిన సందేశం కుటుంబ నియంత్రణ. ప్రేక్షకులకు (వార్తా పత్రికలు రేడియో మొదలైనవి) ప్రచార సాధనం ద్వారా అందించడమైంది. సందేశంపై ప్రేక్షకుల అభిప్రాయాలు ప్రత్యక్షంగా గాని లేదా ఒక ప్రచార సాధనం ద్వారా తిరిగి సందేశకుని చేరుతాయి.

*- సి.ఎం.వి, అపార్డు*

# భారతదేశంలో సుపరిపాలన – పాలనా సంస్కరణల తీరు

**భారతదేశానికి 1947లో వలస పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1950లో గణతంత్ర రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చుకున్నాం. మారిన పరిస్థితులకు, స్వతంత్ర దేశంలో ప్రజాకాంక్షలకు అనుగుణంగా ఆనాటి నుంచే సుపరిపాలన దిశగా పాలనా వ్యవస్థ నిర్మాణంలో సంస్కరణలకు అవిరామ కృషి సాగుతోంది. వలస పాలకులు అడపాదడపా సంస్కరణలు చేపట్టినా అవన్నీ తమ ప్రభుత్వాన్ని బలోపేతం చేసుకోవడానికి ఉద్దేశించినవే.**

స్వాతంత్ర్యానంతరం 1950లో గోర్వాలా కమిటీ నివేదిక నుంచి 1953, 57 సంవత్సరాల్లో పాల్ యాపిల్‌బీ నివేదికల దాకా పాలనా సంస్కరణల వెల్లువ కొనసాగింది. ఈ పరిణామాలవల్ల 1964లో ఉన్నతస్థాయి 'ప్రథమ పాలన సంస్కరణల కమిషన్' ఏర్పాటైంది. పాలన, విధానాలకు సంబంధించి అనేక అంశాలపై ఇది 20 నివేదికలిచ్చింది. వీటిలోని సిఫారసుల అమలు ద్వారా 'మాయలేడి' వంటి సుపరిపాలన లక్ష్యం కోసం భారత ప్రభుత్వం నేటికీ అన్వేషిస్తూనే ఉంది. ఇందుకు కారణాలనేకం.

నిర్వహణ విధాన నమూనాను అనుసరించాలని నిర్ణయించుకుంది.... అది (అ) మరింత వ్యూహాత్మకంగా, ఫలితాలు లక్ష్యంగా (సామర్థ్యం, ప్రభావం, సేవా నాణ్యత) గల, నిర్ణయాత్మకతతో పాటు (ఆ) ప్రభుత్వ సంస్థల, కార్యాలయాల పనితీరులో నాణ్యతను మెరుగుపరిచేలా ఉండాలని నిశ్చయించుకుంది. పారదర్శకత, ప్రతిస్పందన తత్వం, జవాబుదారీతనం, భాగస్వామ్యం, పౌరహిత నిర్వహణ వంటి ఆదర్శాలను ఇమడ్చుకున్న - సరికొత్త పని సంస్కృతిని ప్రతిబింబించే - పరిపాలన మార్పులను ఆకాంక్షించింది. అలాగే (ఇ) మారుతున్న ధోరణులు, ప్రవర్తన, వైఖరిపరంగా అధికార యంత్రాంగ పునర్నవీకరణకు నిర్ణయించింది. యథాతథ స్థితిని సమర్థించడం కాకుండా ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణల ప్రవేశానికి అనుగుణంగా తాను పోషించాల్సిన కీలకమైన ఉత్ప్రేరక పాత్రను గుర్తించేలా అది రూపొందాలని కోరుకుంది. అంతేకాకుండా పని సంస్కృతిలో సంప్రదాయ విలువలు, నిబంధనలలో మార్పులతోపాటు విస్తృత సామూహిక సామాజిక లక్ష్యాల దిశగా కొత్త సాంకేతిక ఆవిష్కరణలు, విజయాల విలువ, పోటీతత్వం, నిష్పాక్షికత, సమానత్వం తదితరాలను ఆమోదించేందుకు సిద్ధంగా ఉండాలని భావించింది.

ప్రధానంగా 1970, 80 దశకాల్లో రాజకీయ అనిశ్చితివల్ల పాలనా సంస్కరణలు అంత చురుగ్గా సాగలేదు. తదనంతర కాలంలో ప్రజాపాలన సైద్ధాంతిక, ఆచరణాత్మక మార్పులకు లోనవడంతోపాటు 'నూతన ప్రజా పాలన' (ఎన్‌పీఏ) భావన ఆవిష్కారం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇవన్నీ కలగలసి డాక్టర్ వీరప్ప మొయిలీ నేతృత్వాన 'ద్వితీయ పాలన సంస్కరణల కమిషన్' 2005లో ఏర్పాటు కాగా, 2007లో నివేదిక సమర్పించింది. మొత్తం మీద ఈ పరిణామాలన్నీ దేశంలో పరిపాలనను ప్రభావితం చేశాయి.

### నూతన ప్రజా నిర్వహణ (ఎన్‌పీఎం) నమూనా - భారతదేశంలో పరిపాలన

నూతన ప్రజా నిర్వహణ (ఎన్‌పీఎం)గా ప్రాచుర్యంలోకి వచ్చిన ఓ కొత్త ప్రజా పరిపాలన నిర్వహణ విధానం 1990 దశాబ్దం తొలినాళ్లలో అమెరికా సహా పారిశ్రామిక దేశాలలో వేళ్లూనుకోవడం ప్రారంభించింది. ప్రజా పరిపాలన ప్రపంచీకరణ ఫలితంగా ఎన్‌పీఎం భావన, దాని అనుబంధ సంస్కరణలు వర్ధమాన దేశాలకూ విస్తరించాయి. ఆ విధంగా పారదర్శక, ప్రజా సంక్షేమ దృష్టిగల నిబద్ధత, జవాబుదారీతనం, ప్రతిస్పందన, సమగ్రతలతో కూడిన శ్రద్ధాపూర్వక ప్రభుత్వాన్ని ఎన్‌పీఎం నమూనా అందించింది.

### భారత పాలన రంగంలో ఎన్‌పీఎం భవన ప్రవేశం

అభివృద్ధి చెందిన దేశాలలో పరిణామాల ప్రభావం 1990 దశకం చివరలో భారతదేశం మీద కూడా పడింది. పరిపాలన వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు పునర్నిర్మించడం అవసరమని ప్రభుత్వం భావించింది. ఆ మేరకు ప్రజా పరిపాలన దిశగా ఓ సూత్రప్రాయ ఉత్తమ

### 21వ శతాబ్దం ప్రజల ముంగిట పాలన, నిర్వహణాభివృద్ధిలో భారత్

రచయిత ఓ చోట నొక్కి చెప్పినట్లు ప్రభుత్వ వైఫల్యాలకు దాని నిర్మాణంలోని కొన్ని అంశాలను నిందించడం పొరపాటు. గడచిన 65 ఏళ్లకు పైగా కాలంలో ప్రభుత్వ, పాలన వ్యవస్థ సౌధం అక్కడక్కడ నెర్రెలివ్వడం, రంగు వెలసిపోవడం సర్వసాధారణం. కానీ, వర్ధమాన ప్రపంచంలో అనేక ఇతర దేశాల పాలన సౌధాలు కుప్పకూలిన లెక్కలేనన్ని ఉదాహరణలను పరిశీలిస్తే - భారత పాలన వ్యవస్థ మొత్తంమీద గట్టిగా నిలబడటమే కాదు.... కాలానుగుణంగా ఎదురైన ఒడుదుడుకులను ప్రశంసనీయంగా తట్టుకుంటూ మనగలిగిందనే చెప్పవచ్చు.

అయితే, అలా మనుగడ సాగించడంతోపాటు గడచిన సదీర్ఘ కాలంలో వ్యవస్థలోకి పాకిన అనేక తీవ్ర అక్రమాలు 'రాజ్యాంగాన్ని అమలు చేయడంకన్నా దాన్ని రచించడమే సులభం' అన్న వుడ్రో విల్సన్ సూక్తిని నిజం చేశాయి. దేశంలో పాలన వ్యవస్థను నడపాల్సిన మౌలిక బాధ్యతగల రాజకీయ, కార్యనిర్వాహక మేధావుల ద్వంద్వ విలువలే ఈ ఉల్లంఘనలకు అత్యంత ప్రాథమిక, ప్రధానమైన కారణం.

ఒక రెండోది... దేశంలోని అన్ని వర్గాలవారి మధ్య రాజ్యాంగ హక్కులు, పాలనాధికారాల కోసం ఉత్సాహపూరిత పోటీ పెరుగుతూ వచ్చింది. కానీ, వాటికి అనుబంధంగా ఉండాల్సిన కర్తవ్య నిష్ఠమీద మాత్రం ఎవరూ శ్రద్ధ చూపలేదు. ఇక గణతంత్ర దేశంగా అవతరించిన తర్వాత తొలి రెండు దశాబ్దాల్లో ప్రజల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైఖరిలోని ప్రధాన లక్షణమైన సహనం కాస్తా అధికారం కోసం పోరాటంలో ఎక్కడో ఓ చోట మాయమైంది.

మూడోది... అటు ప్రజా ప్రతినిధులలో, ఇటు పాలన యంత్రాంగంలో జవాబుదారీతనం, ప్రతిస్పందన తత్వం పూర్తిగా మృగ్యమై బాధ్యతాయుత

ప్రభుత్వ లక్షణాన్ని నీరుగార్చాయి. రాజకీయ చాణక్య ప్రదర్శన, పరస్పర విమర్శలే తప్ప ప్రజల అవసరాలు, ఆకాంక్షలు తీర్చడంలో సాధించిన విజయం అతి స్వల్పమే. గొప్ప గొప్ప విధానాలు (పాలసీ), ప్రణాళికలు (ప్లాన్), కార్యక్రమాలు (ప్రోగ్రామ్), పథకాలు (ప్రాజెక్టు) లెక్కకుమిక్కిలిగా తయారు చేయడమంటే మనకు మంచినీళ్ల ప్రాయం.

కానీ, ఈ నాలుగు 'పి'లను చక్కగా ఆచరణలో పెట్టే ప్రణాళిక, చిత్తశుద్ధి లోపించింది. ఫలితం... 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అనే పరిస్థితి ఏర్పడింది. కాకపోతే అప్పుడప్పుడూ ప్రగతి రథం కొద్దిగా కదిలి స్వల్ప వృద్ధి నమోదు చేసిందంతే! ఇది చాలదన్నట్లు భారత్‌లో ప్రజల ఫిర్యాదులు, సమస్యలపై అధికార యంత్రాంగం చాలా నెమ్మదిగా, మందకొడిగా, కొన్ని సందర్భాల్లో అమానుషంగా కూడా స్పందిస్తుంది. ప్రపంచంలోని అధికార యంత్రాంగాల్లో అత్యంత అవినీతిమయమైనదిగా పేరు పడటం అన్నిటికన్నా దారుణమైన విషయం.

నాలుగోది... దేశంలో పేదలు మరింత పేదలవుతూ వారి సంఖ్య పెరిగింది. అడ్డూ ఆపూ లేని జనాభా పెరుగుదల ఆర్థిక ప్రగతిని దాదాపు తుడిచిపెట్టేసింది. మన దేశానికి ఆర్థికంగా బలమైన మధ్యతరగతి వర్గం, శక్తివంతమైన సాఫ్ట్‌వేర్ పరిశ్రమ, అణు సామర్థ్యం ఉన్నాయి. కానీ, భారతపౌరులు భారీ సంఖ్యలో ఇంకా పేదరికంలో మగ్గుతూ, అవకాశాల లేమితో కుంగిపోతూ పూట గడవాలంటే నానా కష్టాలూ పడక తప్పడంలేదు.

ప్రభుత్వ సామర్థ్యం నేటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు. పెట్టుబడులకు, అభివృద్ధికి ప్రభుత్వపరంగా వనరుల కొరత తీవ్రంగానే ఉంది. స్థానిక స్వపరిపాలన సంస్థలు నిధులలేమితో అల్లాడుతున్నాయి. కీలకమైన విద్య, ఆరోగ్యం, సంక్షేమం, మౌలిక సదుపాయాలు..... అన్నిటినీ మించి ప్రజలకు అత్యంత అవసరమైన రక్షిత మంచినీరు వంటి ప్రాథమిక అవసరాలు తీరడమన్నది నేటికీ కలగానే ఉంది. దశాబ్దం కిందటితో పోల్చితే అనేకమంది పేదలు ప్రస్తుతం మరింత దుస్థితిలో కూరుకుపోయారు.

పరిస్థితులు ఇలా ఉన్నప్పుడు 'ఐక్యరాజ్య సమితి ప్రగతి కార్యక్రమం' (యుఎన్‌డీపీ) రూపొందించే వార్షిక 'మానవాభివృద్ధి నివేదిక' భారతదేశం అట్టడుగు స్థానంలోనే ఉంటోందని పేర్కొనడంలో ఆశ్చర్యం ఏముంటుంది?

## సుపరిపాలనకు అవసరమైన వ్యూహాలు

ఈ పరిణామాల నేపథ్యంలో సుస్థిర ప్రగతి దిశగా దేశానికి తోడ్పడగల విధానాలు, వ్యూహాలు ఏమిటన్న ప్రాథమిక ప్రశ్న తలెత్తడం సహజం. సుపరిపాలన వ్యవస్థకు అవసరమైన నిర్మాణాత్మక, వ్యవస్థాగత ఆవిష్కరణలతోపాటు అవినీతిరహిత సుస్థిర ప్రగతికి 'నైతిక దృఢ నిశ్చయం' చాలా ముఖ్యం.

పాలనలో ఆ దృఢ నిశ్చయాన్ని గుర్తించడం ద్వారా సమాజ సేవకు నిజమైన అర్థం చెప్పేవిధంగా, సర్వేజనా సుఖినోభవంతు అన్న సూక్తికి అనుగుణంగా తమ కృషిని మళ్లించడం సాధ్యమవుతుంది. ఆ దిశగా సాగుతూ సర్వజన శ్రేయం సాధించాలంటే ప్రతి వ్యక్తి 'నైతిక బాధ్యత, జవాబుదారీతనం, త్యాగనిరతి, సహానుభూతి, సామాజిక న్యాయం, నిజాయతీలతో కూడిన కృషికి అంకితం కావాల్సి ఉంది. ఒక్కమాటలో చెబితే ఈ నైతిక దృఢ నిశ్చయమే సుపరిపాలన, అవినీతిరహిత సుస్థిర ప్రగతికి పునాది.

## నిర్ణాయక సుపరిపాలన నమూనా స్వీకారం

ప్రస్తుత పరిస్థితుల రీత్యా మంచి నిర్వహణ విధానానికి అనువైన నిర్ణాయక నమూనాను స్వీకరించడం మనకిప్పుడు తక్షణావసరం. ఆ నమూనాలో రాజకీయ/నిర్వహణాత్మక, సుపరిపాలన నైతిక కోణాలను పొందుపరచాలి. అవేమిటంటే...

(అ) నిర్ణయాధికారం దిశగా మరింత వ్యూహాత్మక లేదా ఫలితాలే లక్ష్యంగా (సామర్థ్యం, ప్రభావం, సేవా నాణ్యతలతో) సాగడం.

(ఆ) అత్యంత కేంద్రీకృత వ్యవస్థాగత నిర్మాణాన్ని తొలగించి - వనరుల కేటాయింపు, లక్షిత వర్గాలకు సేవలందించడం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకోగలిగే సరికొత్త గ్రామీణ, పట్టణ, పురపాలక అంగాలతో కూడిన వికేంద్రీకృత నిర్వహణ వ్యవస్థను ప్రవేశపెట్టాలి.

(ఇ) తక్కువ వ్యయంతో అమలు చేయగల విధానాల ద్వారా లభించే ఫలితాలను ప్రజలకు నేరుగా అందించగలిగే ప్రత్యామ్నాయాల అన్వేషణకు సౌలభ్యం ఉండాలి.

(ఈ) పనితీరు మెరుగుకు కీలక అధికారాలు - బాధ్యతల మేళవింపుపై దృష్టి నిలపాలి. సమర్థ సేవలందించే యంత్రాంగపు ఒప్పందాలు అందులో భాగంగా ఉండాలి.

(ఉ) ప్రజలకు ప్రభుత్వ సేవలందించే వ్యవస్థల మధ్యనే కాకుండా అంతర్గతంగానూ పోటీ వాతావరణాన్ని సృష్టించాలి.

(ఊ) కేంద్ర స్థాయిలో వ్యూహాత్మక సామర్థ్యాలను బలోపేతం చేయాలి. బహిర్గత మార్పులు, భిన్న ప్రయోజనాలకు తగినవిధంగా, వేగంగా, తక్కువ వ్యయంతో ప్రభుత్వం స్పందించేందుకు అవి అనువుగా ఉండాలి.

(ఎ) ఫలితాలు, వాటి సంపూర్ణ వ్యయ నివేదికల రూపకల్పనకు అవసరమైన జవాబుదారీతనం, పారదర్శకత ఉన్నతస్థాయిలో ఉండాలి.

(ఏ) ఈ మార్పులన్నిటికీ మద్దతు, ప్రోత్సాహం ఇవ్వగల సేవలవారీ వ్యయ అంచనాల రూపకల్పన, నిర్వహణ వ్యవస్థలు ఏర్పాటు కావాలి.

(ఐ) సరికొత్త ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు స్వీకరించడంతోపాటు రాజకీయ, పాలన వ్యవస్థల స్థాయిలో అవినీతి నిర్మూలనకు తగిన యంత్రాంగాన్ని రూపుదిద్దడం, ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలను బలోపేతం చేయడం. (ఒ) పురాతన అధికార యంత్రాంగపు పద్ధతుల స్థానే అత్యాధునిక పాలన విధానాన్ని అమలులోకి తెచ్చి, సేవా వ్యవస్థలను మెరుగుపరచడం ముఖ్యం. ఇందుకోసం నూతన ప్రజా నిర్వహణ (ఎన్‌పీఎం) సిద్ధాంతంలో అనువైన సూత్రాలను భాగం చేసుకోవాలి.

(ఓ) ప్రభుత్వ వ్యవస్థలు, కార్యాలయాల పని వాతావరణాన్ని మెరుగుపరచాలి. సరికొత్త పని సంస్కృతిని, మారిన పాలన భాగస్వాముల ప్రవర్తనను ఇది ప్రతిబింబించాలి. అలాగే పారదర్శకత, ప్రతిస్పందనాత్మకత, జవాబుదారీతనం, భాగస్వామ్య తత్వం, పౌరహిత నిర్వహణ సూత్రాలను అందులో పొందుపరచాలి.

## ప్రభుత్వ - ప్రైవేటు రంగాల సహోత్తేజం

ప్రపంచీకరణ, తదనుగుణంగా చోటు చేసుకున్న వేగవంతమైన ఆర్థిక, సాంకేతిక మార్పులు ఆధునిక పాలన పద్ధతులను గణనీయంగా ప్రభావితం చేశాయనడంలో సందేహం లేదు. అంతర్జాతీయీకరణ పరిస్థితులలో పరిపాలన వాస్తవ నమూనాను ప్రభుత్వ - ప్రైవేట్ పాత్రధారుల పాలన సామర్థ్యంతో పోల్చి చూడవచ్చునన్న వాదన ఉంది. అలాగే అది ప్రజా శ్రేయస్సుకు మూలమైన సామూహిక వ్యూహంతో అనుసంధానమై ఉంటుందని మేధావులు అంటారు.

అయితే, ఇక్కడో కీలక ప్రశ్న ఉద్భవిస్తుంది. ప్రైవేట్ పాలన కార్యకలాపాలు విస్తృత సామాజిక ప్రయోజనాలకు ప్రతిస్పందించేలా వినియోగించుకోగలమన్న హామీ ఇలా సాధ్యం? అందువల్ల జవాబుదారీతనం అన్నది కీలకమవుతుంది. దాంతోపాటు ఈ రోజుల్లో 'మంచి ప్రభుత్వం' ఒక అంశంగా 'ప్రభుత్వ - ప్రైవేటు సామాజిక భాగస్వామ్యం' అనే ఓ కొత్త నమూనాపైనా చర్చ సాగుతోంది. ఇందులో లాభార్జన దృష్టికి అతీతంగా ఇటు ప్రైవేట్ భాగస్వామ్య సంస్థలు, అటు ప్రభుత్వం సమాజ శ్రేయస్సు కోసం ఉమ్మడిగా కృషి చేస్తాయి.

భారత్ వంటి అనేక వర్ధమాన దేశాల్లో ఈ నమూనాను అమలు చేస్తూ, విజయాలు సాధిస్తున్న ఉదాహరణలు కూడా ఉన్నాయి లాభర్జన ధ్యేయం నుంచి లక్ష్యసాధన దిశగా దృష్టి మళ్లించిన కారణంగా అభివృద్ధి ప్రక్రియకు ఇది ప్రధానంగా దోహదం చేస్తుంది. ఇలాంటి లాభార్జన దృష్టిలేని సంస్థలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ప్రయోజనాలకు వారధిగా నిలుస్తాయి. తద్వారా అభివృద్ధిలో పారిశ్రామిక రంగ ప్రమేయం పెరిగేలా నిర్దిష్ట ప్రోత్సాహక, ఆర్థిక అడ్డంకులను అధిగమించేందుకు తోడ్పడతాయి. ఇందులో భాగంగా అనేకరకాల ప్రజోపయోగ ఉత్పత్తులతో పాటు సురక్షిత, ప్రభావవంతమైన ఆవిష్కరణకూ సహాయకారులవుతాయి.

### సుపరిపాలనకు ప్రాథమిక అవసరం జవాబుదారీతనం

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ప్రజా సంబంధ కార్యక్రమాల్లో పాలుపంచుకునే ప్రభుత్వోద్యోగులు, ఇతరుల ప్రతిస్పందనాత్మకతకు జవాబుదారీతనం భావనను కొలమానంగా పరిగణిస్తే - విభిన్న సంస్థాగత ఏర్పాట్లు భిన్నతరహాల ప్రతిస్పందనాత్మకతకు సానుకూలమవుతాయా? అన్న ప్రశ్న ఉద్భవిస్తుంది.

అయితే, దీన్ని అంచనా వేసేందుకు వివిధ కోణాల సమాహారమైన పద్ధతులను అనుసరించాల్సి ఉంటుంది. సంప్రదాయ విధానాల పై ఆధారపడిన లేదా ఎగువ నుంచి దిగువకు సాగే చర్యలు జవాబుదారీతనం సంస్కృతిపై ఏ మొత్తం మార్గదర్శకంగా నిలవబోవు. సేవలందించే వ్యవస్థలు/ఏజెన్సీల వంటి మరింత సంక్షిప్త రూపాల దిశగా వెళుతున్నందువల్ల ఇతర స్థాయిలలో జవాబుదారీతనం అంచనాకు గతిశీల ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుంది.

పరిణామం, అనుసరణ, కొన్ని సందర్భాల్లో సంక్షోభాలు వంటివి కూడా ఈ ప్రక్రియలో భాగమవుతాయి. ఈ అన్ని సందర్భాల్లోనూ సంస్థాగత అభివృద్ధి వాటిలో ఇమిడి ఉండాలి. బలమైన పార్లమెంటరీ కమిటీలు, పరిష్కర్తల వ్యవస్థ బలమైన పాత్ర పోషించడం ద్వారా ఎగువ నుంచి దిగువకు పాలన సౌధం మరింత శక్తివంతం అవుతుంది.

ఫలితాలే ధ్యేయంగా గల, సంయుక్త పద్ధతులను అనుసరించే వ్యవస్థలలో సమర్థ సమాంతర జవాబుదారీతనానికి ఉపకరణాలు భిన్నంగా ఉండాలి. ఈ రెండు విషయాల్లోనూ తక్షణ ప్రతిస్పందన సమాచారం లేదా సృజనాత్మకతలపై దృష్టి సారిస్తే సంస్థాగత ప్రక్రియ పున పరిశీలనకు ఓ మార్గంగా ఉపయోగపడతాయి. అదే సమయంలో పున:నియంత్రణ ప్రతికూలతలకు తావుండదు. ఇలాంటి సరికొత్త జవాబుదారీతనం తనదైన చర్యలు, ప్రమాణాలు, నిబంధనల వ్యవస్థను రూపొందించుకునేందుకు కొంత సమయం తీసుకుంటుంది. బహుముఖ జవాబుదారీతనం అంటే.... బహుళ చర్యలు, కొత్త నిర్దేశాకాలతో (కాంసిడైన్ - 2002, 21-40) కూడిన ప్రధానమైన దశ కావచ్చు.

### ఈ సుపరిపాలన భావన, సమాచార సాంకేతికత

సమాచార సాంకేతికత (ఐటీ-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) విప్లవంతో సుపరిపాలనకు దాన్నో సాధనంగా స్వీకరించడంపై దృష్టి సారించారు. ప్రపంచమంతా ఇప్పుడు దీన్ని గురించే చర్చించుకుంటోంది. ప్రభుత్వం పౌరుల మధ్య ఈ-పరిపాలన సున్నిత, సజావైన సంబంధాలను నెల కొల్పుతుంది. మానవ ప్రమేయంతో సాగే పాలనకు ఇది పూర్తి ప్రత్యామ్నాయం కాకపోయినా దాన్ని పరిమితంగా అమలు చేయడం కూడా దైనందిన కార్యకలాపాలు చక్కగా సాగిపోయేందుకు తోడ్పడుతుంది.

స్థూలంగా ప్రభుత్వం-పౌరుల మధ్య సాగే నాలుగు సాధారణ లావాదేవీల్లో సంతృప్తికర పాత్ర పోషిస్తుంది: అవేమిటంటే.....

(1) బిల్లులు, పన్నులు, వినియోగ రుసుములు, తదితరాల చెల్లింపు.

(2) ఆస్తుల క్రయవిక్రయాలు, జనన-మరణ నమోదు, వాహనచోదక అనుమతి (ఉదాహరణకు తమిళనాడు రాష్ట్రంలో 72 రకాల దరఖాస్తుల ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) వగైరా....

(3) సమాచారం కోరడం.

(4) ఫిర్యాదులు దాఖలు చేయడం.

ఈ-పరిపాలన వల్ల పట్టణాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య దూరం తరిగిపోతుంది. సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవచ్చు. వ్యయాన్ని పరిమితం చేయవచ్చు. పాలన వ్యవస్థలో లోపాలను అరికట్టవచ్చు. కార్యాలయాల్లో సిబ్బంది నిరంకుశత్వం బెడద ఉండదు. కౌంటర్ల దగ్గర బారులు తీరాల్సిన బాధ ఉండదు.

అయితే, ఈ-పాలన అన్నది సుపరిపాలనకు ఒక ఉపకరణం మాత్రమేగానీ, ప్రతిస్పందించే అధికారులకు ప్రత్యామ్నాయం కాజాలదన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి.

అంతేకాదు.... రాజకీయ వ్యవస్థ దీన్ని ఆమోదించగలగాలి. లేకపోతే అది అధికార యంత్రాంగం చేతిలో ఆటబొమ్మగా మారే ప్రమాదం ఉంది. అయితే, అత్యధిక జనాభా నిరక్షరాస్యులుగా ఉన్న భారత్‌వంటి దేశంలో సరికొత్త అవిష్కరణలను వినియోగంలోకి తేవడం పై ఆసక్తిగలవారికి ఈ కొత్త విధానంలో పాలన సౌధం పునర్నిర్మాణం ఒక సవాలే.

### పౌర ప్రాధాన్యంగల సుపరిపాలన భావన

ఈ కార్పొరేట్ సహస్రాబ్ది వాటాదారుల... అంటే పౌరుల ప్రయోజనాలు ప్రధానంగా గల ఓ కొత్త పరిపాలన భావనను మన దృష్టిలోకి తెచ్చింది. పారదర్శకత, జవాబుదారీతనం, ప్రతిభ పునాదులుగా నిర్వహణ, 'ఇతరుల కోసం తాపత్రయపడే' నైతికత, నీతిసూత్రాల పాత్రను ఇది సూచిస్తుంది. ఒక నైతిక సంస్థ, అందునా ప్రభుత్వం కొన్ని విలువలతో ప్రజల పక్షాన నిలవడమే కాదు... ఓ సానుకూల దృక్పథంతో నడుస్తుంది. తద్వారా సంస్థలో ప్రతి సభ్యుడు అంతర్గతంగా సొంత భావనను, విశ్వసనీయతను పాటించే సంస్కృతిని సృష్టిస్తుంది.

ఆచరణాత్మక విధానాల్లో విలువలతో విధులు నిర్వహించే దిశగా అన్ని విస్తృత స్థాయిలలో చర్చకు నాయకులు బాధ్యత తీసుకునేలా చూస్తుంది. ప్రభుత్వం, ప్రజా పాలనలో ఆధునికీకరణ ప్రభుత్వ బాధ్యతలను పునర్నిర్వచిస్తుంది.

ఈ 21వ శతాబ్దపు ఐటీ/ఈ-రాజ్య వ్యవస్థ ప్రభుత్వ, వాణిజ్య, సామాజిక రంగాల మధ్య విధులు, బాధ్యతలను పునర్విభజిస్తుంది. ఇందుకోసం నాణ్యత నియంత్రణ, బడ్జెట్/వ్యయ లబ్ధి విశ్లేషణల వంటి ఆధునిక నిర్వహణ మెలకువలను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. భవిష్యత్తులో ప్రభుత్వాధికార యంత్రాంగాలు ప్రజలకు సేవలందించడంలో ఫలితాలు లక్ష్యంగా పనిచేస్తాయి. ప్రజాపాలనలో ప్రాథమిక మార్పులు తేవడానికి ఆధునిక నిర్వహణ, ఈ-ప్రభుత్వం రెండు కేంద్రాలుగా తమ వంతు పాత్ర పోషిస్తాయి. అంటే స్వల్ప వ్యయంతో అధిక ఫలం లక్ష్యంగాగల పరి పాలన అన్నమాట.

ఈ-ప్రభుత్వ పథకాలన్నవి ప్రభుత్వాంగాలను, యంత్రాంగాలను ఆధునికీకరించేవి మాత్రమే కాదు. ప్రజానీకానికి ప్రభుత్వ విధానాల ను మరింత పారదర్శకంగా అందుబాటులోకి తెచ్చేవిగా ఉంటాయి. దీంతోపాటు సిబ్బంది మరింత జవాబుదారీగా ఉండాలని డిమాండ్ చేసేలా వారిలో చైతన్యం తెస్తాయి.

### సుపరిపాలన కోసం అవినీతిపై పోరాటం

ఇప్పటిదాకా మనం చర్చించుకున్న దాన్ని బట్టి నాణ్యతమైన పరిపాలన అన్నది అవినీతి రహిత పాలన వ్యవస్థ ద్వారా మాత్రమే సాధ్యమని స్పష్టమవుతోంది.

*సుస్థిర అభివృద్ధి కోసం అవినీతిపై పోరాటానికి ఏం కావాలంటే...*

(అ) అవినీతి వర్తనులకు అవకాశాలు తగ్గించడం, ప్రోత్సాహకాలు నిలిపివేయడంతోపాటు ప్రభుత్వాధికారులలో జవాబుదారీతనం భావనను ప్రోది చేయడం

(ఆ) తప్పుచేసిన వారిపై నిర్దిష్ట వ్యవధిలో సత్వర విచారణ, తగిన శిక్ష పడేవిధంగా అవినీతి నిరోధక చర్యలను ప్రభావంతంగా అమలు చేయడం. దాంతోపాటు అవినీతి నిరోధక చర్యల అమలుకు ఓ గట్టి రాజకీయ సంకల్పం, ప్రణాళికల అమలుకు కట్టుబాటు కలిగి ఉండటం. న్యాయ, పాలన చర్యల అమలులో కిందిస్థాయి నుంచి ప్రజా భాగస్వామ్యం కల్పించడం. తద్వారా ప్రజా జీవనంలో అవినీతికి వ్యతిరేకంగా జనాన్ని చైతన్యపరచడం అవసరం.

*ఈ ప్రాథమిక పరిస్థితుల కల్పనతోపాటు అవినీతిపై పోరాటానికి...*

(అ) జాతీయ స్థాయిలో సమన్వయ సంస్థ ఏర్పాటు. అవినీతి వ్యతిరేక వ్యూహం, దాని అమలు పర్యవేక్షణ దీని బాధ్యతలుగా ఉండాలి. ఈ సంస్థ పనితీరును పరిశీలించే అధికారాలుగల పౌర పర్యవేక్షక వ్యవస్థ ఉండాలి.

(ఆ) అవినీతి కేసుల పరిశోధన, దర్యాప్తు కోసం ఉన్నతస్థాయి, స్వతంత్ర విచారణ సంస్థ ఏర్పాటు కావాలి.

(ఇ) ఇటువంటి కేసులను త్వరగా తేల్చేవిధంగా ఏకబిగిన విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు.

(ఈ) ఎన్నికల చట్టాలు, ఆర్థిక నియంత్రణల పూర్తిస్థాయి ప్రక్షాళన, సంస్కరణలు తేవాలి. అవినీతికి పాల్పడితే కఠిన దండన తప్పదన్న సంకేతాలతో అలాంటి ఆలోచన కలగకుండా చూడటం.

(ఉ) కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో మంత్రిత్వ శాఖలు, విభాగాల సంఖ్యను వీలైనంత తగ్గించడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశించడాన్ని నిరుత్సాహపరచడం.

(ఊ) అవినీతి నిరోధక వ్యవస్థలకు ప్రత్యేక సాంకేతిక తోడ్పాటు అందించడం.... అవినీతి నిరోధంపై ఉన్నత స్థాయిలో సదస్సుల నిర్వహణ లేదా వ్యూహాత్మక సంప్రదింపులు లేదా విదేశాల్లో దాచిన నల్లధనం వెలికితీతకు అంతర్జాతీయ పరిశోధన సంస్థల సేవల స్వీకరణ... కావాలి.

## నల్లధనం వెలికితీత - పన్ను సంస్కరణల అవసరం

నల్లధనం వెలికితీతవైపు భారత్ ఇప్పుడు శరసంధానం చేసింది. పన్నుల ఎగవేతదారులు దాచిన నల్లధనంపై ప్రభుత్వం 2012 మే 21న పార్లమెంటుకు శ్వేతపత్రం సమర్పించింది. దీంతోపాటు విదేశాల్లో భారతీయ కుబేరులు దాచిన ధనరాశులపై స్వతంత్ర సంస్థల అంచనాలను కూడా వెల్లడించడం ద్వారా అవినీతి నిర్మూలన దిశగా తొలి అడుగు వేసింది. నల్లబజారుకు కారణమయ్యే కొరతల గురించి ఎట్టకేలకు దేశ విధాన నిర్ణేతలు బహిరంగంగానే ఆత్మశోధన చేసుకుంటున్నారు.

వనరులను మూలకు నెట్టేసే నియంత్రణ యంత్రాంగం, అప్రమత్తత లోపించిన పోలీసు వ్యవస్థ, దేశంలో సమాంతర ఆర్థిక వ్యవస్థ ఎల్లలెరుగకుండా పెరిగేందుకు కారణమవుతోంది. ఈ పరిస్థితుల్లో నల్లధనం నిరోధానికి ఇతరత్రా చర్యలతోపాటు గణక నిపుణుల జవాబుదారీతనాన్ని పెంచడం, అవినీతిపై పోరాడేవారికి రక్షణ కల్పించడం, సామాజిక విలువలను ప్రోదిచేయడం వంటి చర్యల గురించి శ్వేతపత్రంలో చర్చించారు.

## ద్రవ్యోల్బణం అదుపు - ధరల పెరుగుదల నియంత్రణ

ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరంగా చేయాల్సిన పని ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం. అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతూ ప్రజలను ఆర్థిక ఒత్తిడిలోకి నెట్టేస్తున్న దుష్టశక్తి ఇదే. ఈ విషయంలో తాత్కాలిక ఉపశమన చర్యలకన్నా నిర్దిష్ట విధానం చేపట్టడం తక్షణావసరం.

పాలనలో నైతిక నిబద్ధత, స్వచ్ఛతకు హామీ ఇవ్వాలంటే అవినీతికి తావుండరాదు. ప్రజా జీవితానికి సంబంధించి ప్రతి అంశంలో ప్రభావవంతమైన చట్టాలు, నియమ నిబంధనలు ఉండటం ఎంత ముఖ్యమో - వాటిని సజావుగా, కచ్చితంగా అమలు చేయడం అంతే ప్రధానం. ప్రభుత్వ వ్యయంలో కోత, ఉద్యోగుల సంఖ్య తగ్గింపు, వ్యవస్థాగత విలువల్లో మార్పువంటి తన లక్ష్యాల నుంచి ఉద్భవించిన కొన్ని నైతికపరమైన సమస్యలను నూతన ప్రజా నిర్వహణ (ఎన్‌పీఎం) ఉద్యమం ఎత్తిచూపింది.

ప్రైవేటీకరణ గురించి ఎన్‌పీఎం నొక్కి చెబుతున్నా, రాజ్యానికి అంతిమంగా నిర్వాహక బాధ్యత ఉంటుందన్న వాస్తవాన్ని అది మార్చజాలదు. అన్ని రాజకీయ, పాలన ప్రక్రియలను రాజ్యం పర్యవేక్షించాల్సి ఉంటుంది. పౌరుల సంతృప్తితోపాటు సమర్థత, ప్రభావశీల, జవాబుదారీతనాలను ఆచరించడంపైనా దృష్టి పెట్టాల్సి ఉంది. ఎన్‌పీఎం భావన ప్రభుత్వ పారదర్శకతను, వినియోగదారు ప్రధాన యోచనను ప్రోత్సహిస్తుంది. ప్రజా సేవలను కాంట్రాక్టుకు ఇవ్వడం, వెలుపలి మార్గాల్లో అందించడం వంటి వినూత్న రూపాలకు ప్రాధాన్యమిస్తుంది. రాజ్యం తరపున ప్రజలకు సేవలందించడంలో పౌర ఉద్యోగులతోపాటు ప్రైవేటు, బయటి సంస్థల కొత్త విధి నిర్వహణదారుల నైతిక నిబద్ధతపై దృష్టి పెడుతుంది.

భారత పాలన వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తెచ్చే దిశగా ఇటీవల వరుస సంస్కరణలు చేపటట్టడంతోపాటు అనేక వ్యూహాలు రచించారు (జైన్ - 2006, పిపి 539-65).

*అవేమిటంటే....*

(అ) ప్రభుత్వ విభాగాల్లో పౌర సేవపత్రం ఏర్పాటు

(ఆ) సమాచార హక్కు చట్టం - 2005

(ఇ) క్షేత్రస్థాయిదాకా ఈ-పరిపాలన. వీటితోపాటు పరిపాలనలో నైతికతపై రెండో పరిపాలన సంస్కరణల కమిషన్ సిఫారసు (2007) లను కూడా అమలు చేసే అవకాశాలున్నాయి.

ఈ మేరకు ప్రతిపాదిత ప్రజా సేవల బిల్లు, మేల్కొలుపు (విజిల్ బ్లోయింగ్) చట్టం, లోక్‌పాల్ చట్టం తేనున్నారు. తద్వారా అవినీతిపై పోరాడే ధీరుల రక్షణకు కట్టుబడతామని, ప్రభుత్వంలో ఎంత ఉన్నతస్థాయిలోని వారైనా అవినీతి అధికారుల ఆటకట్టుకు సిద్ధమని చాటుకోనున్నారు. ప్రజా ప్రతినిధులలో, న్యాయ వ్యవస్థల్లో, స్వచ్ఛంద సంస్థలలో, నైతిక విలువల ప్రోదికి చర్యలు తీసుకోనున్నారు.

సంక్లిష్ట పార్లమెంటరీ ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగమైన చట్టసభ ఆరు దశాబ్దాల ఉజ్వల మనుగడను పూర్తి చేసుకున్న నేపథ్యంలో 'మాయ లేడి' వంటి మెరుగైన పాలనను ఈ నమూనా పట్టి తేగలదని చెబుతున్నారు.

***ఈ నేపథ్యంలో పార్లమెంటరీ ప్రక్రియలకు పునరుత్తేజం ఇచ్చేందుకు భారత్ చేపట్టాల్సిన రాజకీయ, ఆర్థిక సంస్కరణలు ఎలా ఉండాలంటే...***

స్వేచ్ఛ, సమానత్వం, త్యాగం వంటి మన వ్యవస్థాపక ఆదర్శాలను పునఃశోధించి, ఇతర దేశాల్లోనూ వాటిని ప్రతిబింబింపజేయాలి. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య ప్రక్రియలు, సుపరిపాలనను ప్రోత్సహించే దిశగా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), అంతర్జాతీయ ఎన్నికల వ్యవస్థల సంస్థ 2012 మే 17న ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి.

*ఈ ఒప్పందం అత్యంత బలంగా చెప్పిందేమిటంటే...*

"వర్ధమాన ప్రజాస్వామ్యాలకు భారత్ ఒక విశిష్ట నమూనా కాగలదు. ప్రపంచవ్యాప్తంగాగల ఎన్నికల నిర్వహణ వ్యవస్థల మధ్య చర్చలకు వేదికగా నిలుస్తూ ప్రజాస్వామ్య విలువలకు, ఎన్నికల నిర్వహణ నైపుణ్యాలనికి కీలక నిధిలా సేవలందించగలదు.

*జి.ఓ.ఐ.*




**ఏ మంచి ఆశయ సిద్ధికైన సంకల్పం ఉండాలి. ఆ సంకల్పాన్ని కార్యరూపం చేయటానికి ఎవరో ఒకరు పూనుకోవాలి. లేదా అవకాశం కలిసి వస్తే సినిమాలో ఆర్టిస్టులుగా అయిన వారున్నారు.**

భారతదేశంలో ప్రతిరంగంలో కులం ఆధిక్యత నడుస్తుంది. దానితో ప్రతిభ ఉన్న వ్యక్తులు పైకి రాలేక పోవుచున్నారు. అయినా కొంతమంది తమ ప్రతిభతో ఏ రంగంలోనైనా రాణించవచ్చునని చెప్పవచ్చును.

ఇప్పటికే ఇండియా సినిమా రంగంలో షెడ్యూల్డు కులాలు, జాతుల వారు ఒక్కరో, ఇద్దరున్నారు. దేశంలోని ఇతర భాషలలోని సినిమాలలో వీరు పేరు తెచ్చుకొన్నారు.

ఏదో విధంగా దళితులపై డబ్బు ఖర్చు చేస్తాం. వారు ఎదగలేదు 'ఎక్కడ వేసిన గొంగలి అక్కడే' అనే చందంగా తీసుకొనకుండా ఉన్నతమైన చిత్తశుద్ధితో దళితులను, విద్యార్థుల స్థాయిలోని కొత్త అభిరుచులున్న వారిని గుర్తించి సినిమారంగంలో శిక్షణ ఇప్పించడం ఒక వినూత్న ప్రయోగంగా చెప్పవచ్చును.

టేలెంట్/జిజ్ఞాసను దళిత విద్యార్థుల నుండి బయటకు తీసుకోవడం అనేది విప్లవాత్మకమైన చర్య. దళితుడు అనగానే అంటరానివాడు, అజ్ఞానుడు అనే గీతను తొలగించటానికి ప్రయత్నించడం ఎంతో సాహసమైన చర్య. ఆ కోవలో సినీ క్రియేషన్స్‌తో పొత్తు పెట్టుకొని సినిమా

# గురుకుల పాఠశాల విద్యార్థులకు సినిమా నిర్మాణంపై శిక్షణ

తమిళంలోని సినిమాలో -పాఠకురాలు జిక్కి, ఇళయ రాజా దర్శకులుగా భాగ్యరాజా తదితరులను పేర్కొనవచ్చు.

అదే ఆంధ్రప్రదేశ్‌లోని సినిమాలో హాస్యనటుడు బాబుమోహన్, (కేరెక్టర్ ఆర్టిస్టు) ముంబాయిలోని హిందీ సినిమాలో జానీ వాకర్ (విజయవాడ)కు చెందిన క్రిష్టియన్ దళితులు, కెమెరామెన్ (తెలుగు) కె.ఎస్. ఆర్ స్వామి తదితరులు దళితులే.

శ్రామిక వర్గంలోను ఫైటర్స్‌గా ఎంతోమంది పని చేస్తున్న తెరవెనుకనే తప్ప తెరముందుకు రావడం ఉండదు. అందుకు కారణాలు:

1. కులం (అంటరానిదిగా)ఎంచబడడం 2. అవగాహనా లోపం 3. ఇచ్ఛ ఉన్న చొరవ లేకపోవడం.

ఎస్.సి, ఎస్.టిలు సినిమా రంగంలోకి రావడం లేదు. వచ్చిన ఆ పోటీకి తట్టుకోలేక బయటపడడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలవారు ఆ గురుకుల సెక్రటరీ శ్రీ ఆర్. ప్రవీణ్ కుమార్, ఐ.పి.ఎస్ చొరవతో సినిమాల్లో కూడా దళితుల ప్రవేశిస్తే బాగుంటుందని ఎంచి రాక్ మ్యూజిక్‌లోను సినిమా ( production) డైరెక్షన్/ దర్శకత్వం ఏక్టింగ్‌లలో గురుకులంలోని దళిత విద్యార్థులను కూడా సినిమా/చిత్ర రంగంలో ప్రవేశించటానికి చొరవ తీసుకొని అన్ని రంగాలలో తగిన నిష్ణాతులతో శిక్షణ ఇప్పించే నిర్ణయం ఉన్నతమైనది.

66 కళలలో శిక్షణనివ్వడం మంచి పని పని.

సినిమా అరవై ఆరు కళల సమ్మిళితం. 60 సంవత్సరాల జీవితాన్ని 120 నిమిషాలలో మనిషి పుట్టుక, విద్యా, చదువు, ఎదుగుదల, సంపాదన అనే వాటితో నాలుగు స్టేజ్‌లలో మనిషి జీవితాన్ని ఎంతో సులభంగా చూపించేది సినిమా. సినిమా మనిషిని పైకి తెస్తుంది, దిగ జారుస్తుంది. దొంగతనం, జారత్వం కళలతో కూడా కుమ్మక్కై మనిషిని ఇదే జీవితం అనే చూపిస్తుంది. దళితులవి ఎన్నో సినిమాలొచ్చాయి, 'ఓసే రాములమ్మ, జీవన బంధం'.

అలాంటి మాయ కళలలో దళితుల ప్రవేశానికి ప్రయత్నించడం, ఆ ప్రయత్నంలో జిజ్ఞాస ఉన్న విద్యార్థి నిలబడగలడు. వేదనల గురిలో కలిసి పోతాడు. 66 కళల సిమ్మిశ్రమైన సినిమాలో దళితులు కూడా ప్రవేశించాలని కోరుకోవడం తప్పులేదు. 25 మందిని వదలి ఏ రంగమైనా ముందుకుపోలేదు. కనుక గురుకుల పాఠశాల సంస్థ వీరిని నిష్ణాతులుగా తీర్చిదిద్దగలదని ఆశిద్దాం.

ఇప్పటికే సాంఘిక సంక్షేమశాఖ గురుకుల సొసైటీ దళిత బాలుడు, బాలికను పర్వతారోహణలో విజయవంతంగా నిలబెట్టిన దేశంలోనే ఘనత దక్కించుకుంది, కనుక ఈ రంగంలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ!

*- సి.ఎం.పి, అపార్డు*

# అభివృద్ధి - ప్రణాళికలు

**అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పడటమే కాదు. ప్రజలందరికి త్రాగు నీరు, తిండి, బట్ట, ఇల్లు లాంటి కనీస అవసరాలు మరియు విద్య, వైద్యం, ఉపాధి లాంటి సామాజిక అవసరాలు కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు నిరంతరం పెరిగేలా చేయడమే వాస్తవ అభివృద్ధి అవుతుంది. అందుకు ఇంత వరకు రకరకాల అభివృద్ధి వ్యూహాలను అనుసరిస్తూ వచ్చాం. ప్రస్తుతం సాధికారితో వ్యూహం అనుసరిస్తున్నాం. స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ఒక ప్రణాళిక ప్రకారం నడవటం అవసరం. ప్రజలందరు అభివృద్ధి కార్యక్రమాలలో, ప్రణాళికల రూప కల్పనలో భాగస్వామ్యం వహించటం వల్ల అవి విజయవంతమవుతాయి. జిల్లా ప్రణాళిక కమిటి ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడంతో మండల ప్రణాళికకు ప్రాధాన్యత ఏర్పడింది. గ్రామ స్థాయిలో రూపొందే సూక్ష్మ ప్రణాళికలు మండల స్థాయిలో క్రోడికరించడం, మండల పరిషత్‌కు చెందిన 13 సెక్టార్లను దృష్టిలో ఉంచుకొని మండల ప్రణాళికను రూపొందించడం జరుగుతుంది. మండల పరిషత్ 13 సెక్టార్లలో వ్యవసాయ. అనుబంధ రంగానికి పెద్ద పీట వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. వ్యవసాయాభివృద్ధిలో మండల సమగ్ర అభివృద్ధి ఇమిడి వుంది. దానిని సాదించడంలో మండల పరిషత్ పాత్ర గురుతరమైనది.**

**ప్రధాన అంశాలు :**

- అభివృద్ధి - అభివృద్ధి వ్యూహాలు
- ప్రణాళికలు - ప్రజల భాగస్వామ్యం - జిల్లా ప్రణాళిక కమిటీ
- ప్రణాళిక దశలు - సూక్ష్మస్థాయి ప్రణాళిక
  మండల ప్రణాళిక - మండల పరిషత్ ప్రాధాన్యతా రంగాలు
- వ్యవసాయ అభివృద్ధి - మండల పరిషత్ పాత్ర

**లక్ష్యాలు/ఉద్దేశాలు :**

- నిజమైన అభివృద్ధి అంటే ఏమిటో గుర్తించగలగడం.
- ప్రణాళికలలో ప్రజల భాగస్వామ్య అవసరాన్ని గుర్తించగలగడం.
- వివిధ స్థాయిలలో ప్రణాళికా రచనా విధానాన్ని వివరించగలగటం.
- వ్యవసాయాభివృద్ధిలో మండల పరిషత్ పాత్ర గుర్తించగలగడం.

**1. పునశ్చరణ :** అంతకు ముందు జరిగిన సెషన్‌లో ఏ విషయాలను చర్చించారు? అని అడగాలి. బడ్జెటు, ఆదాయ వ్యయాలను గురించి చర్చించామని పార్టిసిపెంట్స్ చెబుతారు. 'మండల పరిషత్' నిధిగా కొన్ని లక్షల రూపాయలను కేటాయించాల్సిన అవసరం ఏంటి? అని అడిగి మండల 'అభివృద్ధి కోసం' అనే సమాధానం రాబట్టాలి.

**సెషన్ పరిచయం :** పై సమాధానం రాబట్టిన తర్వాత మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం మండల పరిషత్ ప్రధానమైన విధి అని తెలియజేసి, ప్రస్తుత సెషన్‌లో మనం అభివృద్ధి - ప్రణాళికలు - వ్యవసాయ రంగం గురించి చర్చించబోతున్నాం అని తెలియజేయాలి.

**2. మనం ఏం చేశాం ?**

అభివృద్ధి చర్చ కొనసాగించే ముందు యం.పి.టి.సి. గా ఎన్నికైన ఈ మూడు సంవత్సరాల్లో మండలంలోని ప్రజల కొరకు మీరేం కృషి చేస్తారు? అని అడిగి, వారు ఏం పనులు చేశారో రాబట్టాలి. సమాధానంగా ఎక్కువ మంది సభ్యులు రొడ్లు, డ్రైనేజీలు, పాఠశాల, డ్వాక్రా, కమ్యూనిటి భవనాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మించామని చెబుతారు. ఇవన్నీ ఫెసిలిటేటర్ బోర్డు నమోదు చేసి మూడు సంవత్సరాల్లో వాళ్ళు చేసిన కృషిని బట్టి వారిని అభినందించాలి.

**3. అభివృద్ధి భావన**

ఒక ప్రాంతాన్ని లేదా ఒక గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే అక్కడి ప్రజలకు ఇంకా ఏమేం సమకూర్చాలి? అని అడగాలి.

వారు చెప్పె సమాధానాలను ఫెసిలిటేటర్ ఒక క్రమ పద్ధతిలో కనీస అవసరాలు, సామాజిక అవసరాలు, మౌలిక సదుపాయాలు అని దృష్టిలో వుంచుకొని ఈ క్రింది విధంగా నమోదు చేయాలి.

| కనీసావసరాలు | సామాజిక అవసరాలు | మౌలిక సదుపాయాలు |
|---|---|---|
| మంచి నీరు | విద్య | రోడ్లు |
| ఆహారము | వైద్యం | పాఠశాల భవనాలు |
| వసతి | వ్యవసాయ సేవలు | మురుగు కాల్వలు |
| | పశువైద్యం | విద్యుత్తు సౌకర్యం |
| | వయోజన విద్య | టెలిఫోను సౌకర్యం |
| | ఉపాధి | ఇతర భవనాలు |

**గ్రామా అభివృద్ధి**

- ఆ గ్రామం బాగా అభివృద్ధి చెంది వుంది. అని సమాధానం పార్టిసిపెంట్స్ నుంచి రావచ్చు.
- తర్వాత కుడివైపున వున్న తెల్లకాగితాన్ని తొలగించి, అదే గ్రామంలో ఈ బొమ్మలు కూడా వున్నాయి. ఇప్పుడు చెప్పండి. ఈ గ్రామం

ఎలా వుంది? అని అడగాలి, ఆ గ్రామంలో పని దొరకని కూలీలు, నిరుపేద కుటుంబాలు, బాల కార్మికులు వున్నారని గుర్తింపచేసి ఆ గ్రామం అభివృద్ధి చెందలేదనే సమాచారాన్ని రాబట్టాలి.

- ఇప్పుడు ఇంతకు ముందు బోర్డు మీద వ్రాసిన వాటికి హెడ్డింగులు వ్రాసి - కనీసావసరాలు, సామాజిక అవసరాలు మరియు మౌలిక సదుపాయాలు - వీటిలో దేనికి అధికక ప్రాధాన్యతలు ఇవ్వాలి? అని అడగాలి. చర్చ కొనసాగించి కనీసావసరాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అనే స్పష్టత కలిగించాలి.
- నిజమైన అభివృద్ధి అంటే రోడ్లు, భవనాలు సమకూర్చుకోవడం మాత్రమే కాదు, ప్రజలందరికీ కనీసావసరాలు తీర్చి వారి జీవన ప్రమాణాలను నిరంతరంగా పెంచడం అని తెలపాలి.
- అభివృద్ధి అంటే అనే ఈ క్రింది చార్టు చూపించి నిజమైన అభివృద్ధి అంటే ఏమిటో పార్టిసిపెంట్స్‌లో ఒకరి ద్వారా చార్టుని చదివించి తెలియజేయాలి.

## అభివృద్ధి అంటే ?

- రోడ్లు భవనాలు, విద్యుత్తులాంటి భౌతిక సౌకర్యాలు కల్పించడం మాత్రమే కాదు.
- ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే అసలైన అభివృద్ధి.
- ఆహారం, ఆరోగ్యం విద్య అందరికి లభించాలి.
- జీవన ప్రమాణం పెరగాలంటే వారి ఆదాయం పెరగాలి.
- జీవన ప్రమాణాల పెరుగుదలకు, అభివీద్ధికి కీలకమైన సంబంధం ఉంది.
- వనరులన్నీ అందరికీ అందాలి.

**అభివృద్ధి వ్యూహాలు :**

గత 50 సంవత్సరాలలో అభివృద్ధి కొరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. కాని అభివృద్ధితో పాటు పేద, ధనికుల మధ్య అంతరాలు కూడా పెరుగుతున్నాయి. అన్న భవనను వున్న బొమ్మలు చూపించడం ద్వారా గుర్తింపచేయాలి. తర్వాత ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి వ్యూహాలు సంక్షిప్తంగా వివరించాలి.

1960 - 1970 అభివృద్ధి వ్యూహము

1970 - 1990 సంక్షేమ వ్యూహాము

1990 - నుంచి సాధికారతా వ్యూహం

పై మూడు వ్యూహాల్లో ప్రస్తుతం విస్తృతంగా అమల్లో వున్న సాధికారతా వ్యూహం యొక్క ప్రాధాన్యత వివరించాలి.

**అభివృద్ధి వ్యూహం : (డెవలప్‌మెంట్ స్ట్రేటజి):**

రోడ్లు భవనాలు నిర్మించడం, విద్యుత్, టెలిఫోను సౌకర్యం కల్పించడం, భూమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఒక ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పరోక్షంగా ఆ ప్రాంతములోని ప్రజల పేదరికం తొలగించవచ్చు అనేది ఈ వ్యూహం లోని ప్రధాన అంశం.

ఉదా :

- హరిత విప్లవం
- కరువు ప్రాంత అభివృద్ధి పథకం (డి.పి.ఎ.పి)
- ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం (పి.యం.జి.యస్.వై.)

**సంక్షేమ వ్యూహం : (వెల్ఫేర్ స్ట్రేటజి)**

పేదరికం తొలగించటానికి ప్రత్యక్ష చర్యలు చేపట్టి పేద ప్రజలను దారిద్ర్యం నుంచి పైకి తీసుకురావడం ఈ వ్యూహంలోని ప్రధాన లక్ష్యం.

ఉదా:

- పౌర సరఫరా కేంద్రం ద్వారా తక్కువ ధరకు ఆహార ధాన్యాలు అందించడం.
- వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు.
- మధ్యాహ్న భోజన పథకం, అంగన్ వాడీ సెంటర్లు.
- పేద విద్యార్థులకు హాస్టల్ మరియు స్కాలర్‌షిప్‌ల సౌకర్యం.
- ఉచితంగా ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇవ్వడం, గృహాలు, నిర్మించి ఇవ్వడం.
- చిన్న, సన్న కారు రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పనిముట్లు అందించడం.

**సాధికారిత వ్యూహం : (ఎంపవర్ మెంట్ స్ట్రేటజి)**

పేద, బలహీన వర్గాల ప్రజల్లో వున్న వెనుకబాటు తనాన్ని తొలగించి వారి కాళ్ళపై వారు నిలదొక్కుకునేలా ఆర్థిక స్వావలంబన సాధించడం ఈ వ్యూహంలోని ప్రధానాంశం.

పేద ప్రజలను స్వయం సహాయక బృందాలుగా, పొదుపు సంఘాలుగా ఏర్పరచడం, సబ్సిడీపై రుణ సౌకర్యం కల్పించడం, స్వయం ఉపాధి పథకాలపై శిక్షణ ఇప్పించి వారి నైపుణ్యాన్ని పెంచడం, మార్కెట్ సదుపాయాలు కల్పించటం మొదలగు వాటి ద్వారా వారిలో సాధికారత సాధించటం ఈ వ్యూహంలోని ప్రధాన అక్ష్యం ఉదా:

- మహిళా స్వయం సమాయక బృందాలు (డ్వాక్రా గ్రూపులు)
- ముఖ్యమంత్రి యువ శక్తి పథకం (సి.యం.ఇ.వై)
- రైతు మిత్ర సంఘాలు
- వాటర్ షెడ్ బృందాలు
- నీటి వినియోగ దారుల సంఘాలు. (డబ్ల్యు.యు.ఎ.)

**5. ప్రణాళికలు - ప్రజల భాగస్వామ్యము :**

- అభివృద్ధికి, ప్రణాళికకు లింక్ చేస్తూ అభివృద్ధి జరగాలంటే ప్రణాళిక అవసరాన్ని, ప్రాముఖ్యతను తెలియజేయాలి.
- ప్రణాళిక లేకపోతే స్థిరమైన అభివృద్ధి ఉండదని తెలియజేయాలి.
- అభివృద్ధి సక్రమంగా జరగకపోవటానికి బలమైన కారణం ప్రజల భాగస్వామ్యం లేక పోవడం అనే విషయాన్ని రాబట్టడం కోసం చర్చ జరగాలి.
- ప్రణాళికకలో ప్రజల భాగస్వామ్యాన్ని గుర్తించేటట్లు చేయాలి.

**- సి.డి.పి.ఎ**

# కాలుష్యం నుండి మనలను మనం కాపాడుకుందాం!

**భూమి ఎంతో సుందరమయిన గ్రహం మనది. సముద్రాలు, నదీనదాలు, సెలయేళ్ళు, వాగులు వంకలు, పర్వతాలు, మంచుకొండలు, పచ్చని చెట్లు, పొదలు, పూలవనాలు, ఎడారులు, ఎండమావులు, వాటి మధ్య ఎన్నో "జీవరాశులు" ఈ సువిశాల అనంతమయిన విశ్వంలో ఇంతకంటే వైవిధ్యభరితమయిన, అందమయిన మరో గ్రహం ఉన్నట్లు ఇప్పటివరకు మనకు ఆధారాలు, ఆనవాళ్ళు లేవు.**

ఇటువంటి అరుదయిన భూమిపై మొత్తం 10 కోట్ల జీవరాశులున్నాయని అంచనా, మనిషి తనకున్న పరిమిత జ్ఞానంతో, పరిమిత వనరులతో ఇప్పటి వరకు 18 లక్షల జీవరాశులను గుర్తించాడు.

ఈ పదికోట్ల జీవరాశుల్లో మనిషి ఒకజీవి. కాని దౌర్భాగ్యం.... అమానుషం... అభ్యంతరకరం... క్రూరం... ఎమిటంటే... ప్రకృతిని తన చేతుల్లోకి తీసుకొని యధేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్న మనిషి మిగతా 10 కోట్ల జీవరాశుల భవితవ్యాన్ని నిర్ధేశిస్తున్నాడు... నియంత్రిస్తున్నాడు... నిర్భయంగా అంతం చేస్తున్నాడు. ఫలితంగా నేడు... మనిషి కాలుష్యంలో చిక్కుకొన్నాడు.

### 1) మనిషి - మనుగడ

మనిషి మనుగడకు ఆధారభూతాలైన పంచ భూతాలు గాలి, నీరు, నేల, అగ్ని, ఆకాశం ప్రమాదంలో పడటంతో ఇక భావి జీవితాల్లో అల్లకల్లోలం తప్పదు. మన చేతిలో రూపుదిద్దుకున్న టెక్నాలజీ శృతిమించి మనల్ని కాటేయబోయే కాలం మరెంతో దూరంలో లేదు. మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి, నడియాడే భూమి, ఇలా... అన్నీ కాలుష్య పరిష్వంగంలో కొట్టుమిట్టాడుతున్నాయి.

**ఎ) వాయు కాలుష్యం:**

పర్యావరణ పరమైన ముప్పులో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకరమైనది. దీనివల్ల 2012లో ప్రపంచ వ్యాప్తంగా 70 లక్షల మంది మృతి చెందారు. ఢిల్లీలో ఊపిరి పీల్చడం అంటే రోజుకు 10 నుండి 20 సిగరెట్లు తాగినట్టే.

ఏటా ప్రపంచంలో ఆస్తమా వల్ల నాలుగు శాతం మంది చనిపోతున్నారు. అమెరికాలో గాలి కాలుష్యం వల్ల ఆరోగ్యంపై పెడుతున్న ఖర్చు ఏడాదికి 40-50 బిలియన్ డాలర్లు. ఈ రెండు గణాంకాలు చాలు గాలి ఎంతగా మానవుడిపై పగబట్టిందో. పంచభూతాల్లో ప్రధానమైన గాలి అదుపు తప్పుతోంది. గాలిలో ప్రాణకోటికి అవసరమైన ఆక్సిజన్ శాతం తగ్గిపోయి, కార్బన్‌డయాక్సైడ్ వంటి విషపూరిత వాయువుల శాతం అధికమవుతోంది. పెట్రో, ఇంధానలను అధికంగా మండించటం, వాహనాల వినియోగం రోజురోజుకు శరవేగంగా పెరుగుతుండటం, వచ్చదనం తగ్గిపోతుండటంతో సమతుల్యం దెబ్బతింటోంది. ఫలితంగా మానవుడు ప్రమాదకర జబ్బులబారిన పడుతున్నాడు. సుమారు మూడు బిలియన్ల ప్రజలు, వంటకు, వెలుతురుకు, కలప, పశువుల పేడ, బొగ్గు, పంట వ్యర్థపదార్థాలు వినియోగిస్తున్నారు.

**బి) గృహ సంబంధ వాతావరణ కాలుష్యం**

గృహ సంబంధ వాతావరణ కాలుష్యంవల్ల 40 లక్షల మందికి పైగా మృత్యువాత పడుతున్నారు. పిల్లలు, ఇళ్లలోని వాతావరణ కాలుష్యం వల్ల న్యూమోనియా వ్యాధితో బాధపడుతున్నారు. గుండెపోటు, హృద్రోగాలు, శ్వాస కోశ వ్యాధులు ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటివి కారణంగా ఏడాదికి 38 లక్షల మంది, గృహ వాతావరణ కాలుష్యం వల్ల మరణిస్తున్నారు.

### 2) ప్రాణాంతకమౌతున్న నీరు :

ప్రాణం పోయే ముందు ప్రతి వ్యక్తి నీటి చుక్కకోనం ఆరాటపడతాడు. కానీ అదే నీరు ఏటా సుమారు 5 లక్షల మంది ప్రాణాలు తీస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం కలుషిత నీరు తాగి రోజుకు సుమారు 14 వేల మంది మృత్యువాత పడుతున్నారు. భూగోళంపై 70 శాతం మేర నీరు ఉన్నా తాగడానికి మాత్రం కేవలం 3 శాతం మాత్రమే ఉపయోగపడుతుంది. ఈ నీరు కాలుష్యం బారిన పడుతుండటంతో మానవుడికి స్వచ్ఛమైన నీరు కరువవుతుంది. పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత జలాలు, రసాయనిక ఎరువుల వాడకం విపరీతంగా పెరగటం, ఇళ్లలోని వ్యర్థాలు నీటిలో పడేస్తుండటంతో నీటి కాలుష్యం పెరిగిపోతోంది. ప్రపంచంలోని కాలువల్లో నీటి స్వచ్ఛత 45 శాతంగాను, సరస్సుల్లో 47 శాతం ఉంది. నీటి కాలుష్యం కారణంగా జలచర జీవులకు కష్టకాలం తప్పడం లేదు. విషపూరిత జలాలు కలవడం కారణంగా నదులు, సరస్సులు, సముద్రాల్లోని జీవరాశులు మృత్యువాత పడుతున్నాయి.

### 3) భూభారం పెరుగుతోంది :

ఇళ్లలో వాడే వస్తువులను నిర్లక్ష్యంగా పడేయడం వల్ల 17 శాతం మేర భూమి కాలుష్యం అవుతోంది. భూమి మానవుడి చేతిలో చిక్కి కాలుష్యం చెత్తను మోస్తోంది. భూమిపై కాలుష్య కారణాలు నిత్యం శరవేగంగా పెరుగుతున్నాయి. భవనాలు కూల్చడం, గనుల తవ్వకాలు,

ప్లాస్టిక్ వ్యర్థాలు, అడవుల నరికివేత, రసాయనాలు భూమిలో కలవడం, వ్యర్థాలు పడేయడం వంటి చర్యలతో భూమి నిండిపోతోంది. గనుల తవ్వకాల వల్ల భూఉపరితలం దెబ్బతింటున్నాయి. జీవరాసుల సమతుల్యత దెబ్బతినడంతో జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది.

భూమి సగటు ఉష్ణోగ్రతలు ఊపందుకుంటున్నాయి. వర్ష రుతువులు దారి తప్పుతున్నాయి. ఎప్పుడు వర్షం పడేది, ఎన్నాళ్ళు ఎండలు కాచేదీ నిర్థిష్టంగా తెలియని స్థితి ఏర్పడింది. వర్షాధార వ్యవసాయ రంగం ప్రపంచవ్యాప్తంగా దాదాపు కునారిల్లుతోంది. భూమి నాలుగు ఆవరణలూ సంక్షోభంలో పడ్డాయి. 'ఈ దుస్థితి ఇలాగే కొనసాగితే భూమి వ్యవస్థలు అదుపు తప్పితే, భవిష్యత్తు పరిస్థితి ఏమిటి?' అన్న ఆలోచనే నిపుణులను భయకంపితులను చేస్తోంది.

ఇవాళ భూకంపాలు, సునామీలు పేరు వింటేనే ప్రజల గుండెలు దడదడలాడుతున్నాయి. ''భూమి వ్యవస్థలైన లిథోస్పియర్ (శిలావరణం), హైడ్రోస్పియర్ (జలావరణం), ఆట్మోస్పియర్ (వాతావరణం) బయోస్పియర్ (జీవావరణం) ఇప్పటికే ప్రమాదంలో పడ్డాయి. ఇప్పటికైనా ఆయా దేశాధినేతలు ఒక నిర్దష్ట ఒప్పందంతో తక్షణం స్పందించాలి. లేకపోతే..... ఫలితంగా ఎదురయ్యే పెద్ద సంక్షోభాల బారి నుండి మానవజాతిని గట్టెక్కించడం ఎవరి తరమూ కాదు'' అని నిపుణులు హెచ్చరించారు.

### 4) జనాభా పెరుగుదల :

ప్రపంచ జనాభా అనూహ్యంగా పెరుగుతోంది. ఆయా జీవజంతు వృక్ష జాతులు మాత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో క్షీణించి పోతున్నాయి. ప్రజల అవసరాల మేరకు భవిష్యత్తులో నీరు, ఆహారం ప్రధాన సమస్యలు కాగలవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శిలావరణం, జీవావరణం, ఇతరత్రా సహజ వనరుల సమస్యలూ చుట్టుముడతాయని వారు అంటున్నారు. ఆయా దేశాలలో ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, పర్యావరణం తాలూకు సంక్షోభాలు తప్పేలా లేవు. ఇవన్నీ ఒకదాని కొకటి అవినాభావ సంబంధాలను కలిగి ఉంటాయని మనకు తెలుసు.

''ఓ వ్యవస్థ చెడితే దాని ప్రభావం మరో దానిపైన పడుతుంది. ఇలా వ్యవస్థలన్నీ ప్రాకృతిక హద్దులను దాటిపోయే ప్రమాదం పొంచి ఉంది. అయితే, ఇంత ఆపదలోనూ ఒక ఆశా దీపం ఉంది. భూగోళాన్ని ప్రజావళికి అనుకూలంగా నిర్వహనీయ గ్రహంగా మార్చుకునే అవకాశాలు ఇప్పటికీ మనకు లేకపోలేదు''.

### 5) రసాయనిక ఎరువుల నియంత్రణ :

జీవ ఎరువుల ప్రోత్సాహం. వాహనాల నుండి వెలువడే వాయువులు వాహన అంతర్భాగంలోనే శుభ్రపడి స్వచ్ఛమైన వాయువు బయటికి వచ్చేలా టెక్నాలజీ రూపొందించాలి. పరిశ్రమలు వెలువరించే పొగ, వ్యర్థ జలాలను శుద్ధి చేసి వదలడం, కలుషిత నీరు నదిజలాల్లో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి కావాలి.

### 6) ప్లాస్టిక్ నిషేధం :

ప్రభుత్వ నిషేదాజ్ఞలు అటుంచితే అసలు పౌరులే స్వచ్ఛందంగా వాటిని ఉపయోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

కాలుష్య చట్టాలను కఠినతరం చేయాలి. చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేవిధంగా వాటర్‌షెడ్ ఫలితాలు, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు చెక్‌డ్యామ్‌ల నిర్మాణం నీటిని పొదుపుగా వాడడం. పట్టణ మురుగునీటిని పంట పొలాలలకు మళ్ళించడం.

సస్య రక్షణ చర్యలకు నమ్మకమైన ప్రత్యామ్నాయాన్ని అందివ్వాలి. వేడెక్కుతున్న భూగోళాన్ని రక్షించుకోవలసిన బాధ్యత అందరిది. ఒకటన్ను బొగ్గును మండించాలంటే రెండు టన్నుల ఆక్సిజన్ అవసరం. అందుకు పది టన్నుల గాలి అవసరం. అలాంటిది ప్రతిరోజు థర్మల్‌పవర్ స్టేషన్‌లో లక్షల టన్నుల బొగ్గును మండించి విద్యుత్తును తయారు చేస్తున్నారు. విద్యుత్తును పొదుపు చేస్తే ఎన్ని లాభాలో ఆలోచించండి. ప్రైవేట్ వాహనాలు బదులు, ప్రభుత్వ రవాణా వ్యవస్థను వాడుకుంటే పర్యావరణ కాలుష్యాన్ని నివారించటమే కాకుండా ఇంధన పొదుపును చేసిన వాళ్ళమవుతాం. 'ఇంటింటా చెట్టు - ఊరూరా వనం' నినాదాన్ని జనంలోకి తీసుకెళ్ళి అమలయ్యేలా చూడాలి. అందరం ఈ భూగోళాన్ని రక్షించుకుందాం.

వృక్షాలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయి. 10 మంది పుత్రులకు జన్మనివ్వడం ద్వారా వచ్చే పుణ్యం కంటే ఒక చెట్టును నాటడం గొప్ప పుణ్యమని ప్రకృతి వాదులు పేర్కొంటున్నారు.

ప్లాస్టిక్ క్యారిబ్యాగ్‌ల వాడకానికి బదులుగా గుడ్డ సంచులను, పేపర్ కవర్లను వాడాలి. ప్లాస్టిక్ సంచులను నదుల్లోకి, కాల్వల్లోకి పారవేయరాదు. ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాలను ప్యాక్ చేయరాదు. ప్లాస్టిక్ వాడడం ద్వారా భూసారం తగ్గిపోతుంది. ప్రజలకు అల్సర్, క్యాన్సర్ వంటి రోగాలు వస్తాయని శాస్త్రవేత్తలు కూడా ప్లాస్టిక్‌పై పరిశోధనలు జరిపి ప్లాస్టిక్ వాడకం ద్వారా వచ్చే అనర్థాలను గురించి తెలిపారు.

### పర్యావరణ పరిరక్షణ - మనందరి బాధ్యత :

వ్యర్థ పదార్థాలను రోడ్లపైన ఇంటి గుమ్మం ఎదుట కాకుండా చెత్త కుండీల్లో మాత్రమే వేయాలి. వ్యర్థ పదార్థాలను గ్రామాలకు, పట్టణాలకు దూరంగా వేయాలి.

మానవుడి మనుగడ పర్యావరణంపైనే ఆధారపడి ఉంది. సాంకేతికంగా, విజ్ఞానపరంగా ఎంత అభివృద్ధి సాధించినా ప్రకృతి సహకారం లేనిదే మానవుడు జీవనం సాగించలేదు. అనేక రకాల

జీవ, నిర్జీవ రాశుల కలయిక అయిన ఈ పర్యావరణం సహజ సిద్ధంగా ఉన్నప్పుడే భూమి మీద ఉన్న అనేక కోట్ల జీవరాశులు మన గలుగుతాయి. అయితే, ఏ ఇతర జీవరాశి చేయని విధంగా మానవుడు తన స్వంత ప్రయోజనాల కోసం పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నాడు. ప్రకృతి పట్ల మానవుడు ప్రదర్శిస్తున్న వైఖరి వల్ల బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు తిరిగే ప్రాంతాల్లో పొగతాగడం నిషేధించినా అది ప్రతిభావంతంగా అమలు జరగడం లేదు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా 50 లక్షల మంది మరణిస్తున్నట్లు ఒక అంచనా.

సిగరెట్ పొగలో చిరాకు కల్గించే వాయువులు, కార్సినోజనిక్ లక్షణంగల తారు రేణువులు వున్నాయి. ఇవి చిన్నవి కాబట్టి ఊపిరితిత్తులలోకి వెళ్లగల్గుతున్నాయి. రక్తంలో రక్త ఫలికికలు అనే సూక్ష్మ నిర్మాణాలు ధూమపాన ప్రియులు వదలిన పొగ పీల్చిన వారిలో బంకబంకగా తయారవుతాయి. ధమనులు గోడలకు ఇటువంటి రక్తఫకికలు అంటుకని, గడ్డకట్టుకు పోయి గుండెపోటుకి కారణం కావచ్చు.

## రసాయన కాలుష్య :

ఎరువులు, రసాయనాలు, అల్యూమినియం పరిశ్రమల నుంచి వెలువడే హైడ్రోజన్ ఫ్లోరైడ్ వాయువు దంతక్షయాన్ని, వృక్ష జాతుల్ని నాశనం చేస్తున్నాయి. భోపాల్ గ్యాస్ ఉదంతం ఎలా మరచి పోగలం. రసాయనిక విపత్తు మనిషిని ఎంతో కుంగదీస్తుంది.

యుద్ధాల్లో ఉపయోగించే థర్మో న్యూక్లియర్, రసాయనాలతో కూడుకున్న ఆయుధాల వల్ల తరతరాలకు కాలుష్యం ఇప్పుడేనింపినట్లవుతోంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని మిలియన్ టన్నుల పెస్టిసైడులను వాడుతున్నాం. ఇవి నీటిలో కలియడం వల్ల వైట్‌టయిల్డ్ ఈగల్స్ స్వీడన్ లోను, పెన్గ్విన్స్, సీ-గుల్స్ అంటార్కిటికాలోను, అనేక సముద్రపు పక్షులు ఐరిష్ కోస్టులోను, భారత దేశంలో సింహాల మరణానికి కారణాలవుతున్నాయి.

ఏ కోణంలోంచి చూసినా కాలుష్యరక్కసి చేసే కరాళ నృత్యానికి కారణం నేటితరం చేస్తున్న దోషఫలితం. పుట్టక మునుపే తల్లి గర్భంలో వ్యాధుల పాలవడం పుట్టబోయే పిల్లలు చేసుకున్న పాపంకాదు. ఎవరికి వారు పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి. వసుంధరను కాపాడుకోవలసిన ధర్మం అందరి మీద ఉంది.

## రానున్న ప్రమాదాలు :

ఉష్ణోగ్రత పెరగడం వల్ల మంచు కరిగి నీటిద్వారా సముద్రంలో చేరుతుంది. వేడివల్ల సముద్రపు నీరు వ్యాకోచిస్తుంది. ఈ రెండు కారణాల వల్ల సముద్రపు నీటి మట్టం పెరిగేందుకు ఆస్కారముంది. ప్రస్తుతమున్న గ్రీన్ హౌస్ వాయువుల ప్రభావం వల్ల వచ్చే 50 సంవత్సరాలలో భూమి ఉత్తర, దక్షిణ ధృవాలలో ఉండే మంచు పూర్తిగా కరిగే పరిస్థితి ఏర్పడవచ్చు. సముద్రపు మట్టం పెరగటంవల్ల పెద్దతుఫానులు వచ్చే ప్రమాదముంది. భవనాలు, రోడ్లు మునిగి పోయే ప్రమాదముంది.

గ్లోబల్ వార్మింగ్ వల్ల తుఫానుల తీవ్రత 50 శాతం పెరగవచ్చు. 1992 లో ఏర్పడిన ఆంధ్రాతుఫాను అదివరకెన్నడూ కలుగని నాశనాన్ని కల్గించింది.

**1. అడవులను నరికి వేయడం వల్ల ఉష్ణోగ్రత పెరుగుతుంది :**

ప్రపంచ వాతావరణంలోని కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహించి, దానిని నియంత్రించడంలో వృక్షములు కీలక పాత్ర వహిస్తాయి. సముద్రాలు, సముద్రాలలోని వృక్ష సంపద కూడ కార్బన్‌డైఆక్సైడ్‌ను తగ్గిస్తాయి.

ఒక ఎకరాలోని అరణ్యం, ఒక ఎకరాలోని పంటపొలం కంటే పదిరెట్లు ఎక్కువగా కార్బన్‌డైఆక్సైడ్‌ని తొలగిస్తుంది. చెట్లను కాల్చినపుడు వాటిలో నిల్వ ఉన్న కార్బన్‌డైఆక్సైడ్ వాతావరణంలోకి విడుదల చేయబడుతుంది. ప్రతిరోజూ ప్రపంచంలో 5500 ఎకరాలలోని అడవులు దహనమవుతున్నాయి. ప్రతి సంవత్సరం 0.4 శాతం కార్బన్ డై ఆక్సైడ్ పెరుగుతోంది. ఉన్న చెట్లను రక్షించడం ద్వారా, మొక్కలను నాటడంవల్ల వాతావరణ సమతుల్యాన్ని కాపాడవచ్చు.

**2. జనాభా పెరుగుదల ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదలకు దోహదకారి :**

ప్రపంచ జనాభా పెరుగుదలకు, భూ సంపద తరిగిపోవడానికి మధ్య సంబంధం ఉంది. పారిశ్రామికాభివృద్ధి కూడా జనాభా పెరుగుదలకు దోహదపడుతోంది. జనాభా పెరుగుదల వలన కార్బన్ డై ఆక్సైడ్ శాతం పెరుగుతుంది. అందువల్ల ఉష్ణోగ్రత పెరుగుతుంది. తద్వారా తీరని నష్టం వాటిల్లుతుంది. ఆర్థిక పరంగా చూస్తే.....

ఉష్ణోగ్రత పెరుగుదల వలన కొన్ని పంటలు లాభపడతాయని కొందరి ఆర్థిక వేత్తల అభిప్రాయం. వేడి ఎక్కువవటం వలన తుఫానులు సంభవించి తీరని నష్టం వాటిల్లుతుంది. అందువల్ల భీమా సంస్థలు ఎక్కువగా నష్టపోతాయి అని అనేకులు అభిప్రాయ పడుతున్నారు.

కార్బన్ డై ఆక్సైడ్ శాతాన్ని నియంత్రించేందుకు అయ్యే ఖర్చు ప్రపంచ అభివృద్ధి ప్రణాళిక (జి.డి.పి) లో 3వ శాతం ఉంటుందని అంచనా. కార్బన్‌డైఆక్సైడ్ శాతాన్ని తగ్గించేందుకు అయ్యే ఖర్చును పారిశ్రామికాభివృద్ధి లేని దేశాలు భరించలేని స్థితిలో ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలే వ్యయాన్ని భరించాలని బడుగు దేశాల వాదన.

**ఎ) అంతరిస్తున్న జాతులు :**

కాలప్రవాహంలో ఎన్నెన్నో జీవరాశులు నశించి పోతున్నాయి. అరుదైన జాతులుగా, అంతరిస్తున్న జాతులుగా మారిపోతున్నాయి. మానవ నివాసాలకు దూరంగా, కోనలలో, కోనలలో జీవించే క్రూరమృగాలు, వన్యప్రాణుల సంగతి అలా వుంచితే, నిన్నమొన్నటి వరకు తమకిలకిలా రాగాలతో పల్లెసీమలను పరవశింపజేసిన

పిచ్చుకలు, కోయిలలు, పాలపిట్టలు, మరెన్నో పక్షిజాతులు, తమ రంగుల వైభవంతో పరిసరాలకు శోభాయమానం చేసే రైతుమిత్రకీటకాలైన సీతాకోకచిలుకలు, కాంతులు విరజిమ్మే మిణుగురు పురుగులు..... ఇలా ఎన్నో జీవరాశులు అర్థంతరంగా కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇది మనిషి విచక్షణారహిత వికృతచేష్టల దుష్ఫలం.

**ఇకనైనా సమైఖ్యమవుదాం :**

ప్రకృతి పరిరక్షణకై.....

సమరం సాగిద్దాం

ప్రకృతి కాలుష్యాలకు చరమగీతి పాడుదాం

**బి) మనం ఏం చేయాలి.....!**

అడవుల పరిరక్షణ, యుద్ధ ప్రాతిపదికన మొక్కల పెంపకం, ప్రజల్లో చైతన్యం కలిగించడం తక్షణ కర్తవ్యాలు. ఇలాంటి అవినాభావ సంబంధ సమస్యలకు అవినాభావ పరిష్కారాలూ ఉంటాయి.

''అకాల వర్షాలు'', ''విత్తే సమయంలో కరువు పరిస్థితులు'', ''అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి'' ఇది నేటి పరిస్థితి. నానాటికి పెరుతున్న భూ ఉష్ణోగ్రత, గతి తప్పుతున్న పర్యావరణ సమతుల్యత. శృతి తప్పుతున్న జీవకోటి మనుగడ.

ఏ గ్రహానికి లేని విశిష్ట వాతావరణం భూమికి ఉన్నది. జీవకోటి ఉత్పత్తి అనడానికి, మనుగడ సాగించడానికి అసరమైన సమశీతోష్ణస్థితి ఇక్కడ ఉన్నది.

**సి) రక్షణ కవచం రంధ్రాలు పడుతోంది :**

భూగోళంపై సమస్త జీవరాశులను రక్షిస్తున్న రక్షణ కవచానికి రంధ్రాలు పడుతోంది. సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలను అడ్డగించి జీవరాశులను కాపాడుతున్న ఓజోన్ పొర మందం తగ్గిపోతోంది. భూమిపై మానవుడు ఉత్పత్తి చేస్తున్న కాలుష్య కారకాలు నింగిలోని ఓజోన్ పొరకు తూట్లు పొడుస్తున్నాయి. వాతావరణంలోని నైట్రోజన్ ఆకైడ్, వొల్లటైల్ ఆర్గానిక్ సమ్మేళనాలు, సల్ఫర్-డై-ఆక్సైడ్, క్లోరోఫ్లోరో కార్బన్‌ల వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుంది. క్యాన్సర్, రక్తంలో ఆక్సిజన్ సరఫరా చేసే సామర్థ్యం తగ్గిపోవడం వ్యాధి నిరోధక శక్తి నశించడం వంటి రోగాల తాకిడి ఎక్కువగా ఉంటుంది.

**నిప్పు రాచుకుంటోంది :**

పంచభూతాల్లో ఒక్కటైన అగ్ని లేదా నిప్పు (ఉష్ణోగ్రత) జీవుల మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పటికే వాతావరణంలో కార్బన్‌డయాక్సైడ్ శాతం పెరిగిపోవడంతో... వాతావరణంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయి. అడవులు అంతరిస్తుండటం, కార్బన్ ఉద్గారాలు పెరిగిపోతుండటంతో ఉష్ణోగ్రతలు అదుపు తప్పుతున్నాయి.

వీటికి తోడు అగ్ని పర్వతాలు పేలడం, అడవులకు నిప్పు రాసుకోవడం మూలంగా నిప్పు ప్రభావం జీవులపై పడుతోంది. కాంతి కాలుష్యం (హైవోల్టేజీలైట్ల) వినియోగం, రేడియోధార్మిక పదార్థాలు గాలిలో కలవడం మూలంగా వాతావరణంలో వేడిశాతం పెరుగుతోంది.

గ్లోబల్ వార్మింగ్ (ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదల) 21వ శతాబ్దిలో అతి ముఖ్యమైన వాతావరణ సమస్య కానున్నది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చించబడే సమస్య గ్లోబల్ వార్మింగ్, దాని దుష్పరిణామాలు. వాతావరణ వేడి పెరుగుదల వల్ల పంటలలో, వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి, సముద్ర మట్టంమీద, మంచు పర్వాతాలపై ప్రభావాన్ని చూపుతాయి.

**ధూమ పానంతో కాలుష్యం :**

ధూమపానం వల్ల పరిసరాలు కాలుష్యం అవడమేకాక, ఊపిరితిత్తుల కాన్సర్ వచ్చే ప్రమాదముంది. వారి పక్కన వున్నవారికి కూడా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మానవ జాతి ప్రమాదపుటంచుల్లోకి చేరుకుంటోంది. తన మేథస్సు, ఆలోచనలు, ఆలోచనలు, పరిశోధనల ద్వారా తన అవసరాల కోసం మానవుడు సృష్టించుకున్న అనేక రకాల పరిశ్రమలు, వస్తువులు, రసాయనాలు వాతావరణ కాలుష్యానికి దారి తీస్తున్నాయి. ప్రకృతి నుంచి వస్తున్న వృక్ష సంపద మానవుని అవసరాలకు తరిగిపోతుంది. తద్వారా పచ్చదనం లోపిస్తోంది. గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గిపోతోంది. మానవుని శ్వాస ద్వారా వదిలే బొగ్గు పులుసు వాయువు ... తో పాటు మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి విష వాయువులు వాతావరణంలో పెరిగిపోతున్నాయి. వీటి వల్ల భూతాపం పెరిగిపోతోంది. తద్వారా హిమాలయాల్లో మంచు ఖండాలు కరిగిపోతున్నాయి. విపరీతమైన వరదలు, కరువు, అధిక ఉష్ణోగ్రతల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. సముద్ర తీరాల వెంబడి పెరిగే బలమైన మడ, సరుగుడు, కొబ్బరి వంటి చెట్లను నరికివేస్తుండటంతో భూమి కోతకు గురవుతోంది. సముద్రాలు ముందుకు చొచ్చుకు వస్తున్నాయి.

ఈ భూమి అందరిది, మనిషితోపాటు, అన్ని రకాల పక్షులు, జంతువులు, జీవజలానిది. ఒక జాతి అంతరించి పోయేలా ప్రకృతిని నాశనం చేసే హక్కు ఎవరికి లేదు.

వాతావరణ వేడిమినుండి, కాలుష్యాన్నుండి, మనం మన ప్రపంచాన్ని కాపాడుకుందాం. మనమందరం ఈ ప్రపంచం (సంఘం)లో భాగస్వాములమే. ఈ భూమికి ప్రమాదం సంభవిస్తే మనమెవ్వరం ఆ ప్రమాదం నుంచి తప్పించుకోలేం. ప్రత్యామ్నాయ వనరులను, పునరావృత వనరులను వృద్ధి చేసుకుందాం.

మనల్ని మనం కాపాడుకుందాం.

**- కె. యాదయ్య, డిప్యూటీ డైరెక్టర్ (ట్రై) అపార్డ్.**

# అభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయి ప్రజలకు చేరాలి

**"వ్యవస్థలో స్వాతంత్ర్యం వెల్లి విరియాలంటే అది అట్టడుగు నుండే ప్రారంభం కావాలి. అందుకు ప్రతీ గ్రామం పూర్తి అధికారాలతో, ఒక గణతంత్ర వ్యవస్థ లేదా ఓ పంచాయితీ రాజ్ అయినా కావాలి" అన్న జాతిపిత వ్యాఖ్య అక్షర సత్యం. అందుకనే అనాది నుంచి మన దేశంలో నెలకొన్న పంచాయితీ రాజ్ వ్యయస్థకు మారుతున్న కాలంతో తుది మెరుగులు దిద్దుకొంటూ వస్తూనే వున్నాం. ఎందుకంటే ఈ నాటికీ మనదేశ జనాభాలో సుమారు 69 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివశిస్తున్నారు. మరీ గ్రామీణ భారతాన్ని తీర్చిదిద్దాలంటే ముందు మన పంచాయితీరాజ్ వ్యవస్థను మెరుగుపర్చుకోవాలి. ఎప్పడైతే ఈ గ్రామీణ పంచాయితీరాజ్ వ్యవస్థ మెరుగవుతుందో, అనాడే అది నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థ సైతం కాగలదు.**

ప్రాచీనకాలం నుంచీ పంచాయితీరాజ్ వ్యవస్థ మన దేశంలో వెళ్ళూనుకొని వున్నప్పటికీ, అవి నిజమైన ప్రజాప్రతినిధుల సంస్థలుగా లేవు. కారణం నాటి సాంఘిక, భౌగోళిక కారణాలు, మరి ఈనాడు ప్రజాస్వామ్య విలువలు మనకు అవసరం. ప్రాచీన పంచాయితీ స్థానికంగా ఉన్నటువంటి ఐదు ప్రధాన వృత్తుల వారి ప్రాతినిధ్యంతో కొనసాగుతుండేది. అయితే 19వ శతాబ్దపు రెండో భాగంలో నాటి గవర్నర్ జనరల్ రిప్పన్ ఉదాహర్ధతో, ఈ స్థానిక స్వపరిపాలనా సంస్థలు పునరుజ్జీవనం పొందాయి. 1919, 1935 సంవత్సరాల్లో ఈ స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గాను కొన్ని చట్టాలనూ రూపొందించడం జరిగింది.

తదనంతరం స్వతంత్ర్య పాలనకై రూపొందించుకున్న మన రాజ్యాగంలో 40 ప్రకరణ (ఆదేశ సూత్రాలు) లో గ్రామ పంచాయితీల ప్రస్తావన వుంది. "గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయడానికి రాజ్యం చొరవ తీసుకుని, సమన్వయం ప్రతిపత్తితో వ్యవహరించడానికి తగిన అధికారాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ కారణంగానే మన మొదటి పంచవర్ష ప్రణాళికా ముసాయిదాలోనే గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశారు. ఆ మేరకు కేంద్రం చొరవ తీసుకుని 1952 నాటికే సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధికి కీలకాంశాలైన 1. వ్యవసాయం, 2. విద్య, 3. ఆరోగ్యం, 4. కుటీర పరిశ్రమలు, 5. రవాణా-వార్తా సౌకర్యాలను గుర్తించారు. అంతటితో ఆగిపోకుండా, 1953 నాటికి ఈ పథకాన్ని 'జాతీయ విస్తరణ సేవా పథకంగా దేశవ్యాప్తంగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమ ప్రగతిని అంచనా వేసేందుకై ఓ ప్రణాళికా సంఘాన్ని రూపొందించారు. తదుపరి 1956 నాటికల్లా ఈ ప్రజాస్వామ్య వికేంద్రీకరణను సరిదిద్దేందుకూ బల్వంతరాయ్ అధ్యక్షతన ఓ కమిటీని నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ నివేదిక పంచాయితీ రాజ్ వ్యవస్థకు పునాది.

*గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రతీ ఐదేళ్ళకోసారి, పార్టీ రహిత విధానంలో జరగాలి. - బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ*

"వ్యవస్థలో స్వాతంత్ర్యం వెల్లివిరియాలంటే అది అట్టడుగు నుండే ప్రారంభం కావాలి. అందుకు ప్రతీ గ్రామం పూర్తి అధికారాలతో, ఒక గణతంత్ర వ్యవస్థ లేదా ఓ పంచాయితీ రాజ్ అయినా కావాలి ".....

ఈ నాటికి మనదేశ జనాభాలో సుమారు 69 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివశిస్తున్నారు. మరీ గ్రామీణ భారతాన్ని తీర్చిదిద్దాలంటే ముందు మన పంచాయితీరాజ్ వ్యవస్థను మెరుగు పర్చుకోవాలి., ఎప్పడైతే ఈ గ్రామీణ పంచాయితీరాజ్ వ్యవస్థ మెరుగవు తుందో, అనాడే అది నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థ సైతం కాగలదు.

### బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సూచనలు

- సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమ నిర్వహణలో ప్రజల ప్రమేయం లేనందున, దాని స్థానంలో మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- ఈ మూడంచెల్లో అట్టడుగు గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ, తాలుకా లేదా మండల స్థాయిలో పంచాయితీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేయాలి. గ్రామ పంచాయితీ స్థాయిలో ప్రత్యక్ష ఎన్నికలు, మిగతా రెండు స్థాయిల్లో పరోక్ష ఎన్నికలు జరగాలి.
- గ్రామ పంచాయితీలను స్థానిక విధులకు పరిమితం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను సమితీ స్థాయిలో చేపట్టాలని సూచిస్తూనే, వీటిని పర్యవేక్షించే బాధ్యతను మాత్రం జిల్లా పరిషత్‌లకు ఇవ్వాలని సూచించారు.
- గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రతీ ఐదేళ్ళకోసారి, పార్టీ రహిత విధానంలో జరగాలి.
- వీటి స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకవసరమైన ఆర్థిక వనరుల కల్పనతో పాటు, పాలనాపరమైన మద్ధతును రాష్ట్ర అధికార పార్టీ అందివ్వాలనీ సూచించారు.

ఈ సూచనలను జాతీయాభివృద్ధి మండలి సమీక్షించి, వాటిని అమలు చేయాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించింది.

ఇన్ని మార్పులు చోటుచేసుకున్న తర్వాత, పంచాయితీరాజ్ వ్యవస్థ మన రాష్ట్రంలో నవంబర్ 1, 1959 న ప్రారంభమైంది. ఈ వ్యవస్థ ఆవిర్భావంతో గ్రామీణాభివృద్ధి అంచెలంచెలుగా వృద్ధి చెందింది. గ్రామీణ ప్రజల్లో చైతన్యాన్ని నింపింది. ద్వితీయ శ్రేణి నాయకత్వం రూపుదిద్దుకుంది. గ్రామీణ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన వేదిక మీద కొచ్చింది. జీవనోపాధి కల్పించడంలో విజయవంతమై గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం పెరిగేలా చేసింది. ఇదే సమయంలో రాష్ట్ర జాతీయ స్థాయి నాయకుల్లో కంపనాలు మొదలయ్యాయి. అంతవరకూ తమకు ఎదురంటూ లేని పరిస్థితి నుంచి స్థానిక స్థాయిలో ప్రత్యర్థులు తయారవుతున్నారనే భయం మొదలైంది. అధికార వర్గాలు ఈ స్థానిక సంస్థల పట్ల కాస్త ఉదాశీనంగా వ్యవహరించడం మొదలైనందు వల్ల, 1970 నాటికల్లా ఈ వ్యవస్థలో నిర్లిప్తత

చోటుచేసుకుంది. ప్రజల్లో సైతం ప్రారంభం నాటి ఉత్సహం కొరవడింది.

ఈ క్రమంలో 1977లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ అశోక్ మెహతా నేతృత్వాన ఓ కమిటీని నియమించి పంచాయితీ రాజ్ వ్యవస్థను సమీక్షించమని కోరింది. అశోక్ మెహతా కమిటీ 1978లో తమ సిఫార్సులు కేంద్రానికి సమర్పించింది.

### అశోక్‌మెహతా కమిటీ సూచనలు

- ప్రస్తుతం గ్రామాల్లో వున్న మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల మండల పంచాయితీ, జిల్లా పంచాయితీలను ఏర్పాటు చేయాలి. గ్రామ పంచాయితీల నిర్వహణ ఆర్థికంగా భారమైనందున దాన్ని రద్దు చేయడం మంచిది.
- ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అర్థవంతం కావాలంటే, పాలనను ప్రజల ముంగిటకే తీసుకెళ్ళాలి. కొనసాగుతున్న పంచాయితీ సమితి స్థానంలో, వైఫల్యాలలో, జనాభా రీత్యానూ చిన్నదైనా మండల పంచాయితీలని ఏర్పాటు చేయాలి. అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలు బాధ్యత మండల, జిల్లా పంచాయితీల మధ్య విభజించాలి.
- ఎన్నికల్లో రాజకీయ పక్షాలను అధికారయుతంగా పోటీ చేయనివ్వాలి. అప్పుడే జవాబుదారీతనం పెరిగి, ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడానికి వీలవుతుంది.
- పదవీకాలాన్ని ఐదేళ్ళ నుంచి నాలుగేళ్ళకు తగ్గించాలి. తద్వారా ప్రజాప్రతినిధుల్లో నిర్లిప్తతా భావం తొలగించవచ్చు.
- పంచాయితీ వ్యవస్థలను స్థానిక ప్రభుత్వాలుగా బలోపేతం చేయాలంటే, వాటికి ఇతోధిక పాలన, ఆర్థిక పరిపుష్టిని కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వ జోక్యాన్ని పరిమితం చేయాలి.
- పదవీకాలం ముగిసినా, లేక రద్దయినా ఆరు నెలల్లోగా ఎన్నికలను నిర్వహించాలి.

ఈ సిఫార్సులను జాతీయాభివృద్ధి మండలి పరిశీలించి, రాష్ట్రాలకు పంపించింది. ఈ కాలంలో కేంద్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా ఈ సిఫార్సుల అమలు కుంటుపడింది.

### మన పంచాయితీ రాజ్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజస్వామ్య ప్రయోగశాల

దేశవ్యాప్తంగా 537 జిల్లా పంచాయితీలు 6097 మండల పంచాయితీలు, 2,34,676 గ్రామ పంచాయితీలు, జిల్లా పరిషత్ స్థాయిలో 11,825 మంది ప్రతినిధులు, మండల పంచాయితీ స్థాయిలో 1,10,070 మంది ప్రతినిధులు, గ్రామ పంచాయితీ గ్రామ పంచాయితీ స్థాయిలో 20,73,715 మంది ప్రతినిధులు ఉన్నారు. వీరంతా ఓటర్ల ద్వారానే ఎన్నికయ్యారు.

వీరిలో జిల్లా పంచాయితీ స్థాయిలో 50 శాతం మహిళలు, 18 శాతం షెడ్యూల్డ్ కులాలు, 11 శాతం షెడ్యూల్డ్ తెగలు, మండల పంచాయితీ స్థాయిలో 50 శాతం మహిళలు, 22 శాతం షెడ్యూల్డ్ కులాలు, 13 శాతం షెడ్యూల్డ్ తెగలు, గ్రామ పంచాయితీ స్థాయిలో 50 శాతం మహిళలు, 16 శాతం షెడ్యూల్డ్ కులాలు, 11 శాతం షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**ఎన్నికల్లో రాజకీయ పక్షాలను అధికారయుతంగా పోటీ చేయనివ్వాలి. అప్పుడే జవాబుదారీతనం పెరిగి, ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడానికి వీలవుతుంది.**

**పంచాయితీ వ్యవస్థలను స్థానిక ప్రభుత్వాలుగా బలోపేతం చేయాలంటే, వాటికి ఇతోధిక పాలన, ఆర్థిక పరిపుష్టిని కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం జోక్యాన్ని పరిమితం చేయాలి. - *అశోక్‌మెహతా కమిటీ***

ఆంధ్రప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో పాక్షికంగానైనా ఇవి అమలు జరిగాయి. తదుపరి 1984లో నియమించిన హనుమంతరావ్ కమిటీ జిల్లా స్థాయిలో ప్రత్యేక ప్రణాళిక కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్ లేదా ఓ మంత్రి అధ్యక్షతన ఇది ఏర్పడాలని సూచించింది.

1985లో నియమించిన జివికె రావ్ కమిటీ గ్రామీణాభివృద్ధి ప్రణాళికా రూపకల్పనలో, స్థానిక స్వపరిపాలనా సంస్థలకు చురుకైన పాత్ర కల్పించాలని, పంచాయతీరాజ్ సంస్థలకు క్రమం తప్పక ఎన్నికలు జరిపించాలని, సీనియర్ ఐ.ఎ.ఎస్ అధికారిని జిల్లా అభివృద్ధి అధికారిగా నియమించాలని సిఫార్సు చేసింది.

1986లో ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ పంచాయితీ రాజ్ వ్యవస్థలకు రాజ్యాంగపర హోదాలను కల్పించాలని, గ్రామ సభలను పునరుజ్జీవింప చేయాలనీ, న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేయాలనీ సూచించింది. ఈ కమిటీల సూచనలన్నింటిని దృష్టిలో పెట్టుకునే 1989లో రాజీవ్ ప్రభుత్వం 64వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. అయితే దీనిలో కొన్ని అంశాలు రాష్ట్ర అధికారాలను దెబ్బతీసేవిగా, స్థానిక సంస్థల్లో కేంద్ర ప్రమేయాన్ని పెంచేవిగాను ఉన్నాయని పార్లమెంటు తిరస్కరించింది. పార్లమెంటు ఆమోదంతో, ఆపై పలు రాష్ట్ర శాసనసభల అంగీకారంతో 73వ రాజ్యాంగ సవరణ చట్టంగా ఆమోదం పొందింది. ఇది 24.01.1993 నుంచి అమల్లోకి వచ్చింది. పంచాయితీరాజ్ సంస్థలకు 29 అంశాలపై గ్రామ, మండల, జిల్లా పరిధుల్లో సంపూర్ణ అధికారాలు ఇవ్వాలని 73వ రాజ్యాంగ సవరణ సూచించింది. సుమారుగా ఇదే కాలంలో చోటు చేసుకున్న రాజ్యాంగంలోని 40 అధికరణం స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా ఉండాలనే ఆకాంక్షను వ్యక్తం చేసింది. అంతేకాకుండా 99వ అధికరణలో పార్లమెంటు గురించి, 168వ అధికరణలో రాష్ట్ర చట్ట సభల గురించి వాడిన పదజాలాన్నే, సవరించిన 243వ అధికరణలో స్థానిక ప్రభుత్వాల విషయంలోను ఉటంకించాలి. అంటే దీనర్థం జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాలకిచ్చే గౌరవం, స్వాతంత్ర్య ప్రతిపత్తి ఈ స్థానిక ప్రభుత్వాలకూ వర్తింపచేయాలన్నదే వాటి లక్ష్యం.

ఇంతటి ప్రాముఖ్యత గల పంచాయితీ రాజ్ వ్యవస్థను, చైతన్యవంతంగా తీర్చి దిద్దిన రోజున, నిజంగానే నాటి జాతిపిత ఆశలు ఆచరణలోకి వచ్చినట్లవుతుంది. దీంతో అధికార వికేంద్రీకరణ సజావుగా జరిగి, అభివృద్ధి ఫలాలు అట్టడుగు సామాన్యునికి చేరువవుతాయి.

పంచాయితీ రాజ్ వ్యవస్థే స్వతంత్ర గ్రామీణాభివృద్ధికి పునాది.

**జి.ఓ.ఎం.**

# ఎందుకు కేరళ రాష్ట్రంలో పంచాయతీ ప్రభుత్వాలు విజయవంతమయ్యాయి – కారణాలు



ఏ ప్రభుత్వ వ్యవస్థ అయిన విజయవంతమైయ్యేందుకు ఆ వ్యవస్థను అమలు చేయు ప్రభుత్వా యంత్రాంగం ప్రభుత్వ పాలకులు కారణమని చెప్పొచ్చు. చేసిన నిర్ణయంలను తూ.చ.తప్పకుండ అమలు చేసే ఉద్యోగ స్వామ్యం, వారి దూరదృష్టి, కమిట్‌మెంట్ తదితర అంశాలమీద ఆధారపడి ఉంటుంది. 1970, 80 దశకాలలో వామపక్ష ప్రభుత్వం గ్రామపాలనను నిక్కచ్చిగా నడిపారు. భూసంస్కరణలు అమలు పరచి వికేంద్రీకరణ పద్ధతుల ద్వార భూమి, భూమిమీద వచ్చే ఆదాయంకు తగిన రిమ్యూనరేషన్ కల్పించి వ్యవసాయ ఉత్పత్తులకు తగిన ధరలు చెల్లించారు. ఆ విధంగా సంస్కరణలకు నంబూద్రీపాద్ నాయకత్వంలో ప్రజల భాగస్వామంను పెంచారు. నంబూద్రీపాద్ స్వయంగా భూస్వామి తనకున్న మిగులు భూమిని ముఖ్యమంత్రిగా పేదలకు పంచి యిచ్చారు.కమ్యూనిస్టు సిద్దాంతాలు నమ్మి, సమానత్వం, మానవ విలువల మీద సమ్మకంతో పలు సంస్కరణలు అమలు చేశారు. ఆయన చేసిన సంస్కరణల ఫలితంగా కేరళలలో స్థానిక ప్రభుత్వాలు విజయవంతంగా ఆపునాదుల మీద నిలబడి గ్రామ స్వరాజ్యాన్ని అనుభవిస్తున్నాయి. నేటి ఋగ్మతలు కేరళలో లేవని కాదు. ఉన్నా స్థానిక ప్రభుత్వాలను గట్టిపునాదులు, నమ్మకం, మార్గనిర్దేశనం మీద నిర్మించడం ద్వార ఎవరు అధికారం వచ్చిన అవే పద్ధతులు కొనసాగించుతూ మరింత ముందుకు నడుస్తున్నారు. అందుకే కేరళలోని పంచాయతీ ప్రభుత్వాలు దేశానికే ఆదర్శవంతమైనాయి.

అదేవిధంగా గ్రామ పంచాయతీ విద్యకు ప్రాధాన్యతను ఇచ్చి గత రెండు దశాబ్దాలుగా నిరాక్షరాస్యతను కేవలం 6.2%కు తగ్గించారు. అంటే 93.8% మంది ప్రజలు విద్యావంతులు దానితో తమకు కావలసిన పాలననే తామే నిర్మించుకొని పంచాయతీలు ప్రజల అవసరాలను తీర్చేందుకు పని చేయునట్లు తీర్చుదిద్దుకొన్నారు. విద్యాభివృద్ధితో పేదరికంను పారద్రోలి తమను తాము ఉద్ధరించుకొన్నారు. రాష్ట్రం, కేంద్రం అమలు చేసే పలు పథకాలను అమలు చేసి స్థానిక సంస్థలను స్వయం సమృద్ధిగా నిలబెట్టుకొన్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ప్రభుత్వాలను వామపక్ష ప్రభుత్వాలు బలపడేందుకు కూడ పని చేశాయి.

కేరళలో స్థానిక ప్రభుత్వాలు విజయవంతంగా ప్రజలు ఆహార భద్రత, గృహావసతి, పారిశుద్ధ్యంకు ప్రాముఖ్యతనిచ్చి పనిచేయడంతో మధ్యతరగతి, క్రింది స్థాయి ప్రజలు బలం పుంజుకొని తనకు సహాయపడిన సంస్థలు మరింత సమర్థవంతంగా పని చేయాలని కోరుకొన్నారు. ఏ ప్రభుత్వాలు మారిన ఆ ప్రభుత్వాలు స్థానిక సంస్థలను పటిష్టం చేసి ప్రజావసారాలను తీర్చే రీతిలో తీర్చిదిద్ది విజయవంతం చేసారు.అది ప్రజల భాగస్వామ్యం తో ఏ పథకాలైన ఫలితాలను సాధించుతాయని నిరూపించారు.

-సి.ఎం.పి.




# భారతదేశ జనాభా పెరుగుదల – కొన్ని ముఖ్యాంశాలు

**జనాభా పెరుగుదల మానవ వనరుల అభివృద్ధికి దోహదం చేస్తోంది నేడు భారతదేశంలో ప్రపంచంలో కెల్లా అత్యధిక మానవ వనరులు కలిగి లాంగ్వేజ్ అయినా ఇంగ్లీషు విద్యతో భారతీయులు అన్ని దేశాలలో విస్తరించి ఉన్నారు. విదేశీయ భారతీయుల నుండి భారతదేశం లక్షల కోట్లరూపాయలు అందుతున్నాయి. ఆ నిధులతోనే విదేశీ సంస్కృతి మన దేశంలో ప్రవేశించి మన జీవన రీతులకు తూట్లు పొడుస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో ప్రతి కిలో మీటరుకు 382 మంది ఉన్నారు. అత్యధికంగా ఢిల్లీ (ఎన్.సి.టి.) ప్రాంతంలో కిలో మీటరుకు 11,297 మంది జీవిస్తున్నారు. పశ్చిమ బెంగాలులో కి.మీ. 1029 ఉన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో కి.మీ కు 17మంది జీవిస్తున్నారు.**

భారతదేశం మొత్తం జనాభా 121,01,93,422 మంది 940 మంది మహిళలు 1000మంది పురుషులున్నారు. చదువుకున్న వారు 74.4% వీరిలో మహిళలలో చదువుకొన్నవారు 65.46%

- పురుషులలో చదువుకొన్నవారు 82.14%
- 2001 నుండి 2011 మధ్య కాలంలో జనాభా పెరుగుదల 17.64% ఉంది.
- కేరళలలో చదువుకొన్నవారు 93.91%
- తక్కువ చదువుకొన్నవారు బీహారు 63.82% మహిళలు 53.33%
- దేశంలో మొత్తం 22 గుర్తింపు పొందిన భాషలున్నాయి.
- హిందువులు 82%, ముస్లింలు 11%, క్రైస్తవులు 2.4% ఇండియాలో 38 మెట్రో పోలిస్ నగరాలున్నాయి.
- పట్టణ జనాభా రోజురోజుకు పెరుగుతుంది.27.2% 5,100 పట్టణాలున్నాయి. 380 నగరాలు 6,41,100 గ్రామాలున్నాయి.
- ఉత్తరప్రదేశ్‌లో 2,52,567 గ్రామాలున్నాయి. వాటిలో 11,679 గ్రామాల్లో జనాభాలేరు. కేరళ,అరుణాచల్‌ప్రదేశ్‌లో జనాభాలేని గ్రామాల్లేవు. ఇంత పెద్ద దేశంలో అధిక జనాభా కలిగిన దేశంలో పౌర సౌకర్యాలను కల్పించేందుకు ఎంతో కృషి జరగాలి. భారతదేశంలో గ్రామాలన్ని స్వయం సమృద్ధంగానే నడుస్తాయి.
- మన మొత్తం జనాభాలో 25 సం॥రాలు లోపు వారు సగంమంది ఉన్నారు.
- జీవితకాలం 66.8 సం॥రాలు అవసరం ఉంది. అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
- ప్రపంచ జనాభా

> 1830 లో - 1బిలియన్
> 1930 లో - 2బిలియన్లు
> 1960 లో - 3బిలియన్లు
> 1975 లో - 4బిలియన్లు
> 1987 లో - 5బిలియన్లు
> 1996 లో - 5.77బిలియన్లు
> 1999 లో - 6బిలియన్లు
> 2010 లో - 7బిలియన్లు

ప్రపంచ జనాభాలో 19.4% చైనాలో ఉన్నారు.

ఐదు దేశాలు 1) చైనా 2) ఇండియా 3) అమెరికా 4) ఇండోనేసియా 5) బ్రెజిల్

2022 నాటికి ప్రపంచ జనాభా 8 బిలియన్లకు చేరుతుందని అంచనా.

# జిల్లా ప్రణాళిక కమిటీలు – ఒక అధ్యయనం

**మనం లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి "సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు" (మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్) ఎంతగానో ఉపయోగపడతాయి. 2000 సం॥లో ఐక్యరాజ్యసమితాలోని 191 సభ్యదేశాలు కూడా, 2015 సంవత్సరం నాటికి ఈ క్రింద లక్ష్యాలను చేరుకోవాలని నిశ్చయించాయి.**

**అవి ఏమిటంటే:**




ఈ "మిలీనియమ్ డెవలప్‌మెంట్ గోల్స్" అయిన ఆకలి మరియు దారిద్ర్య నిర్మూలన, సార్వత్రిక ప్రాథమిక విద్య సాధికారతను సాధించి, లింగ వివక్షత, శిశు మరణాలను తగ్గించుట, మహిళ సాధికారత, తుల్లుల ఆరోగ్యము, ప్రజారోగ్యము, పర్యావరణ పరిరక్షణ లాంటివి సాధించినపుడు మరియు వలస కూలీలు, బాల కార్మికులు లేకుండా అందరికి మంచి పోషక విలువలతో కూడిన ఆహారము లభించినపుడే మనం అభివృద్ధి సాధించినట్లు, ఈ అభివృద్ధి సాధించడానికి ఒక చక్కటి కార్యాచరణ ప్రణాళిక అవసరం.

### ప్రణాళిక అంటే....

లక్ష్యసిద్ధికై చేసే సంఘటిత కృషిని "ప్రణాళిక" అంటారు. ఇది ఒక నిరంతర ప్రక్రియ. ప్రాధాన్యతా ప్రతిపాదికగా ప్రజల అవసరాలను తీర్చడానికి అవసరమైన కాలాన్ని, వనరులను నిర్ణయించుకోవడాన్నే అభిప్రాయాన్ని మార్చి "తమ హక్కు"గా సమస్యలకు పరిష్కారాలను డిమాండ్ చేసే వ్యక్తులుగా వారిలో చైతన్యాన్ని పెంపొందించడం అవసరం.

ప్రణాళికలో, అప్పటివరకు అమలు చేస్తున్న కేంద్రీకృత వైఖరిని పూర్తిగా మార్చి వేయడానికి, పరిపాలనలో, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం యొక్కఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వాలు 1993వ సంవత్సరంలో 73 మరియు 74 రాజ్యాంగ సవరణలకు శ్రీకారం చుట్టాయి. ఈ సవరణల ద్వారా నిధులు, విధులు, అధికారాలను బదలాయించడంతో పాటు ప్రజలు అధికంగా పాల్గొనే విధంగా గ్రామసభకు మరిన్ని అధికారాలను ఇవ్వడంతో పాటు గ్రామ అవసరాలు, ప్రజలు సమస్యలు, గ్రామాభివృద్ధికి అవసరమైన భాగస్వామ్య సమీకృత ప్రణాళికలు, అన్ని నిర్ణయాలు గ్రామసభలోనే తీసుకోవాలని నొక్కి చెప్పటం జరిగింది. ఈ చట్టాల ద్వారా ప్రతి స్థాయిలోని పంచాయితీరాజ్ సంస్థలతో పాటు, పట్టణ స్థానిక సంస్థలు కూడా తమ స్థాయిలో ప్రణాళికలు తయారు చేసి జిల్లా స్థాయిలో వీటన్నింటినీ సమీకృతం చేసి అమలు చేయవలసిన బాధ్యతను జిల్లా ప్రణాళికా కమిటీలకు అప్పగిస్తూ వాటని నియమించటం జరిగింది.

ఇందులో భాగంగా మన రాష్ట్రంలో అన్ని జిల్లాలలో పటిష్టమైన జిల్లా ప్రణాళికా కమిటీలను ఏర్పరచి అభివృద్ధి ప్రణాళికా రచనకు పునాదులు వేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన అధికారాలను కూడా బదలాయించడం జరిగింది. అంతేగాక సమాచార, కమ్యూనికేషన్ సాంకేతిక నైపుణ్యం లో వచ్చిన వినూత్న మార్పులు మనం దీర్ఘకాలంగా నిర్దేశించుకుంటున్న ప్రజా భాగస్వామ్యంతో ప్రణాళికలు అనే లక్ష్యాన్ని దేశ వ్యప్తంగా, సమర్థవంతంగా అమలు చేయడానికి వీలు కల్పించాయి.

### జిల్లా ప్రణాళికా కమిటీ చట్టం, 2005

73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఆర్టికల్ 243 జి (ఎ&బి) ద్వారా దేశంలో పంచాయతీరాజ్ సంస్థలు సమ్మిళిత అభివృద్ధి, సామాజిక న్యాయం సాధించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేసి అమలు చేసే బాధ్యతను అప్పగిస్తూ రాజ్యాంగ బద్ధతను కల్పించింది.

74వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఆర్టికల్ 243 జెడ్(డి) ద్వారా ప్రతి జిల్లాలో ప్రణాళికా కమిటీలను ఏర్పాటు చేసి ప్రణాళికా రచనను చేపట్టవలసినదిగా తెలియజేయడం జరిగింది. ఈ సవరణ ప్రకారం 2003 సం॥లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆర్డినెన్స్‌కు కొన్ని మార్పులు, చేర్పులతో ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా కమిటీల చట్టం 2005ను ప్రవేశ పెట్టింది.

### జిల్లా ప్రణాళిక కమిటీ

జిల్లా ప్రణాళిక సంఘం స్థానికంగా సంఘాల నుండి ఎన్నుకోబడిన సభ్యులు గ్రామీణ, పట్టణ ప్రాంతం, మరికొంత మంది నామినేటెడ్ సభ్యులతో కూడి ఉంటుంది. జిల్లా జనాభాను బట్టి సభ్యుల సంఖ్య ఆధారపడి ఉంటుంది. జిల్లాలోని గ్రామీణ, పట్టణ జనాభా నిష్పత్తిని ననుసరించి నిర్ణయించబడుతుంది. ఈ జిల్లా ప్రణాళిక కమిటీలు

రెండు దృక్పథాలతో పని చేస్తాయి. 1. జిల్లాలోని వెనుకబడిన, బలహీన వర్గాల నుండి వచ్చిన సంభ్యులను చేర్చుకోవడం జరుగుతుంది. 2. జిల్లా ప్రణాళిక సంఘం రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ బయట స్థానిక అవసారాలను తీర్చడం కోసం పని చేస్తుంది.

## జిల్లా ప్రణాళిక కమిటీ స్వరూపం

ఎక్స్ ఆఫీషియో ఛైర్‌పర్సన్ - జిల్ల పరిషత్ ఛైర్మన్

మెంబర్ సెక్రటరీ - జిల్లా కలెక్టరు

| నామినేట్ చేయబడేవారు | ఎన్నుకోబడే వారు | శాశ్వత ఆహ్వానితులు - |
|---|---|---|
| 4-సభ్యులు | 24 సభ్యులు | జిల్లాకు చెందిన ఎం.పి.లు, |
| ఎ. అల్ప సంఖ్యాక వర్గాల నుండి-1 | | ఎం.ఎల్.ఏ.లు, మున్సిపాలిటీ |
| బి. సంబంధిత అంశాల నిపుణులు-3 | | ఛైర్మన్లు మరియు |
| | | కార్పోరేషన్‌ల మేయర్లు |

శాశ్వత ఆహ్వానితులు మినహా మొత్తం సభ్యుల సంఖ్య-30

## జిల్లా ప్రణాళికా కమిటీ విధులు

ఈ చట్టం ద్వారా ఏర్పాటు కాబడిన జిల్లా ప్రణాళికా కమిటీలు ఈ దిగువ విధులను నిర్వర్తించాలి.

- జిల్లాలోని ప్రతి గ్రామపంచాయితీ/మండలపరిషత్/జిల్లాపరిషత్/నగర పంచాయితీ/మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతి ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసే విధంగా చేయడమే కాకుండా వాటన్నింటినీ జిల్లా అభివృద్ధి ప్రణాళికలో పొందుపరిచి, తదుపరి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలి.
- తయారు చేయబడిన అభివృద్ధి ప్రణాళికల అమలులో, సాధించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వుండాలి.
- సామాజిక, ఆర్థిక మరియు ఇతర రంగాలకు సంబంధించిన ముసాయిదా పంచవర్ష ప్రణాళికలను రూపొందించాలి.
- సమయానుసారంగా ప్రభుత్వం జారీచేసిన నియమ, నిబంధనలపై తగిన సిఫారసులను చేయాలి.
- జిల్లా ప్రణాళికా కమిటి ఛైర్‌పర్సన్ అధ్యక్షతన కనీసం ప్రతి మూడు నెలల కొకసారైనా సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని స్థాయిలలో ప్రణాళికల అమలు తీరును సమీక్షించాలి.

## సబ్ కమిటీలు

జిల్లా ప్రణాళిక తయారు చేయడంలో వివిధ రంగాలు, వర్గాలు, స్థాయిలకు సంబంధించిన అన్ని అంశాలను, అవసరాలను క్రోడికరించడానికి, జిల్లా ప్రణాళికా కమిటీ 5 నుడి 6 గురు డి.పి.సి సభ్యులతో వివిధ క్షేత్ర విభాగాల నుండి నిపుణులైన వారితో దిగువ సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలి.

- మానవ వనరుల అభివృద్ధి కమిటీ - ప్రాథమిక మరియు ఉన్నత విద్య, ప్రాథమిక ఆరోగ్యం.
- సహజ వనరుల సంరక్షణ కమిటీ - చిన్న నీటి పారుదల, వాటర్‌షెడ్, పోరంబోకు స్థలాల వినియోగం, భూసార సంరక్షణ, నిరుపేదలకిచ్చిన భూమి అభివృద్ధి, వ్యవసాయం, పశుపోషణ, మత్స్య, కోళ్ళ పరిశ్రమ, సామాజిక వనసంరక్షణ
- మౌలిక సదుపాయాల అభివృద్ధి - రోడ్లు, భవనాలు, వీధి దీపాలు, విద్యుదీకరణ, మార్కెట్లు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, కంప్యూటరీకరణ, మురికివాడల, ఇళ్ళ సమీకృత అభివృద్ధి, పార్కులు, ఆటస్థలాలు.
- పేదరిక నిర్మూలన మరియు ఉపాధి కల్పనా కార్యక్రమాలు - పేదరిక నిర్మూలన మరియు ఉపాధి కల్పనా కర్యాక్రమాలు, స్వయం ఉపాధి, వేతన ఉపాధి, జీవనోపాధుల హామీ, స్వయం సహాయక సంఘాలు మరియు బ్యాంకు ఋణాల బలోపేతం.
- సామాజిక, కుటుంబ సంక్షేమం - పౌరసరఫరా వ్యవస్థ, పింఛన్లు, వసతి గృహాలు, యస్‌టి, యస్‌సి సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమం, శారీరక, మానసిక వికలాంగుల సంక్షేమం.
- ఘన వ్యర్థాల నిర్వహణ - చెత్తను వేరు పరుచుట, చెత్త సేకరణ విధానం, నిల్వ మరియు తరలింపు, ఘన వ్యర్థాల తయారీ, చెత్తను సురక్షితంగా పారవేయుట, ఘనవ్యర్థాల నిర్వహణ ఇతరులకు అప్పగించుట.

ఈ సబ్ కమిటీలు క్షేత్ర, వర్గ స్థాయి విభాగాలకు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ మరియు వివిధ అంశాల విశ్లేషణా నివేదిక తయారు చేసి జిల్లా ప్రణాళిక కమిటీకి నిర్దేశించిన సమయంలోపల సమర్పించాలి. అంతేకాకుండా జిల్లా ప్రణాళికా లక్ష్యాలను, ప్రాధాన్యతా రంగాలను నిర్ణయించడంలో తమ వంతు సహకారాన్ని అందించటమే కాకుండా ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు, నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలి.

## జల్లా ప్రణాళిక స్థాయిలు

| | |
|---|---|
| జిల్లా ప్రణాళిక కమిటి | - తుది ఆమోదం |
| జిల్లా స్థాయి ప్రణాళిక | - జిల్లా ప్రణాళిక<br>- మున్సిపాలిటీలు, కార్పోరేషన్ల ప్రణాళికల క్రోడీకరణ<br>- మండల ప్రజా పరిషత్ ప్రణాళికల క్రోడీకరణ |
| మండల స్థాయి ప్రణాళిక | - మండల ప్రణాళిక<br>- గ్రామ ప్రణాళికల క్రోడీకరణ |
| గ్రామ స్థాయి ప్రణాళిక | - సూక్ష్మ ప్రణాళిక |

## జిల్లా ప్రణాళిక కమిటీ సమావేశాలు

- జిల్లా ఛైరపర్సన్ జిల్లా ప్రణాళిక సంఘం వారు సమావేశంకు అధ్యక్షత వహిస్తారు. ఆయన హాజరుకాకుంటే సభ్యులు అందరు ఎంపిక చేసిన సభ్యుడు సమావేశం నిర్వహిస్తాడు.
- జిల్లా ప్రణాళిక కమిటీ ప్రతి మూడు నెలలకు ఒక సారి సమావేశంను నిర్వహించాలి. తేది, కాలం, సమావేశయందిరంను నిర్ణయించే అధికారం ఛైర్‌పర్సన్‌కు మాత్రమే ఉంటుంది.
- డి.పి.సి. మెంబర్ సెక్రటరీ (జిల్లా కలెక్టర్) సమావేశం తేది కాలం ఎక్కడ సమావేశం జరిగేది. ముందుగనే నోటిసు ద్వారా తెలపాలి. ఆసమావేశంలో చర్చించే అంశాలు ఐదు రోజుల ముందు గానే తెలియు చేయాలి. నిర్ణయించిన తేదిన శెలవు దినంగా ప్రకటించినట్లైతే ఆ తేదిన సమావేశం నిర్వహించరాదు.

- ఎజెండాను ముందుగానే సభ్యులకు అందచేయాలి. ఆయా అంశాలు ఛైర్‌పర్సన్ అనుమతిలో మెంబర్ సెక్రటరీ మార్పు చేయవచ్చును. డిపిసి సభ్యులు, శాశ్వత ప్రత్యేక ఆహ్వానితులు మాటలను రికార్డు చేయవలసిన భాద్యత జిల్లా మీటింగు అధికారులదే. ఎజెండాలోని అంశం మీదనైన మాట్లాడవచ్చును.
- ఈ కమీటీ కొంత మంది ప్రణాళిక నిపుణులను ఆహ్వానించ వచ్చును.
- వారి అభిప్రాయాలను పొందవచ్చును పిలిచిన వారికి, అట్టెండెన్స్ అల్లోవెన్స్‌ను చెల్లించాలి.
- జిల్లా ప్రణాళిక సంఘం సమావేశాలకు కోరమ్‌ను 1/3 మంది హాజరు కావలెను. డిపిసి కోరమ్ లేకుండా చర్చలు జరుపరాదు.
- ఏ విషయమైన డిపిసి నందు లేవనెత్తిన అంశాలను మెజారిటీ సభ్యులదే ఆమోదించవలెను. సమానంగా ఓట్లు వచ్చిన యెడల ప్రిసైడింగ్ ఆఫీసరు వోటు హక్కు వినియోగించుకొనెను.
- ప్రతి సమావేశం నిర్ణయాలను డిపిసి అధికారులు రికార్డు చేయాలి. ఆ ఆధికారుల వాయిస్‌ను రికార్డు చేసి సమావేశపు అధికారి సంతకం చేసి పంపాలి.
- మెంబర్ సెక్రటరీ సమావేశంలో చర్చించిన అంశాలను మినిట్స్ రూపంలో సభ్యులందరికి అందేలా చేయాలి. పర్మనెంట్ స్పెషల్ ఇన్వైటీస్‌కు, కమీషనర్ పంచాయితీరాజ్, ప్రభుత్వానికి సమావేశపు మినిట్స్‌తో వారం లోపుగా అందెలా చేయాలి.

డిపిసి డ్రాఫ్టు కమిటీ మినిట్స్‌ను ప్రభుత్వానికి సమర్పించాలి. జిల్లా డ్రాఫ్టు ప్రణాళికను తయారుచేసి డిపిసి ముందుంచాలి. ప్రతి ఆర్థిక సంవత్సరం లెక్కలను ప్రత్యక్షంగా ప్రభుత్వంకు సమర్పించుతారు. నిర్ణయించిన తేదికి ముందే పంపిన యెడల పరిశీలించి రాష్ట్ర ప్రణాళికలో చేర్చడం జరుగుతుంది.

డిపిసి జిల్లా ప్రణాళిక ముసాయిదాను, బి.ఆర్.జి.ఎఫ్ జిల్లాల ప్రణాళికను ప్రత్యేకంగా సమర్పించవలసి ఉంటుంది. ఈ ప్రణాళిక పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్, బి.ఆర్.జి.ఎఫ్. జిల్లాలకు నోడల్ ఆఫీసరు కనుక ప్రణాళికలన్ని కలిసి హై పవర్ కమీటి ముందుకు అప్రూవల్ కోసం పంపబడతాయి.

ఇంత పఠిష్టమైన జిల్లా ప్రణాళిక చట్టం ద్వారా జిల్లా ప్రణాళిక కమిటీని ఏర్పాటు చేసినను ప్రధానమైన లోటుపాటు గుర్తించడం అయింది.

**మనోజ్ రాయ్, డైరెక్టర్, పి.ఆర్.ఐ.ఎ. వారి స్టడీ ఆధారంగా :** జిల్లా ప్రణాళిక కమిటీలు పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు. చాలా రాష్ట్రాలలో డిపిసి ప్రణాళికలే లేవు. మరికొన్ని రాష్ట్రాలలో డిపిసి ని ఎవరు సంప్రదించరు కూడా. అయినా చాల రాష్ట్రాలలో డిపిసి ఏర్పాటు చేసిన వారు ఆశించిన రీతిలో పనిచేయక పోతే వాటిని పట్టించుకొనరు (డిపిసి లో ఛైర్‌పర్సన్ మినిష్టర్స్, నామినేటెడ్ సభ్యులు, నిపుణులను కూడా నామినేట్ చేయరు.)

- చాలా రాష్ట్రాలలో ముఖ్యంగా చత్తీస్‌ఘడ్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, మహారాష్ట్రలో, పంజాబ్ హిమాచల్ ప్రదేశ్‌లలో మంత్రులే ఛైర్‌పర్సన్‌గా అంగీకరించుతారు. అందువలన డిపిసిలో ఉద్వేగభరితంగా ఉండవు మొత్తం పార్టిసిపేటివ్ స్పిరిట్‌ను కల్పించడం జరుగుతుంది.
- ఆయా రాష్ట్రాలలో డిపిసి ని అధ్యయనం చేసిన దేమంటే రెగ్యూలర్‌గా డిపిసి జరిపి నాణ్యమైన నిర్ణయాలను చేసి గుర్తింపు పొందుటకు ప్రయత్నించవలయును. చాలా తక్కువ వ్యవధిలో డిపిసి కలిసి జిల్లాలోని అభివృద్ధి సమస్యలను పరిష్కరించుతారు.
- డిపిసిలో పట్టణ - గ్రామీణ ప్రాంత లింకేజీలను గూర్చి స్పష్టమైన స్థితి నెలకొల్పబడలేదు. సమన్వయం తో కూడిన ప్రణాళికను రూపొందించడంలో విఫలమవుతున్నారు. ప్రణాళికలను అమలు చేయుటలో సమగ్రమైన స్థితితో అమలు చేయుటలేదు. దానితో విజయవంతమైన ఫలితాలు ఆశించిన మేర అందటం లేదు.
- బ్లాక్ స్థాయిలో సమీకృత గ్రామీణ, పట్టణ ప్రణాళిక సమన్వయంను సాధించలేక పోయారు. అయినా చిన్న పట్టణాలలో బలమైన గ్రామీణ - పట్టణ లింకేజ్‌స్‌ను భద్రపరచుకోవాలి.
- ఇంటర్ సెక్టార్ గ్రామీణ పట్టణ ప్రణాళికను సాధించుటకు ఇప్పుడు ఉద్రుక్తులయ్యారు. ఈ అసంపూర్ణ స్థితిని తొలగించి పని చేయించాలి.

  ఈ ఫైండింగ్స్ ఆధారంగా మెజర్ రికమండేషన్స్‌ను జిల్లా ప్రణాళిక కమిటీలను బలపరచుటకు చేయాలి. జిల్లా ప్రణాళిక ప్రక్రియను బ్రతికింప చేసుకోవాలి.
- జిల్లా ప్రణాళికా కమిటీలుకు తగిన ఆర్థిక మద్దత్తును, శాశ్వత కార్యాలయం ఏర్పాటుచేసి, సెక్రటేరియట్‌ను కల్పించి వారు సమర్థవంతంగా పని చేయులాగున చూడాలి.
- జిల్లా ప్రణాళిక కమిటీ సభ్యులకు కెపాసిటీ బిల్డింగ్ తో తమ పాత్రలను పోషించి సమీకృత సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలి.
- జిల్లా ప్రణాళిక ప్రక్రియలో ప్రజలు పాల్గొను విధంగా పార్టిసిపేటరీ అప్రోచ్‌ను ప్రణాళికను తయారు చేయుటలో ఉపయోగించాలి. స్థానిక సంస్థల సభ్యులను శిక్షణనిచ్చి వికేంద్రీకృత ప్రణాళికను అమలు చేయు విధంగా తయారుచేయాలి.
- గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యేక ఓరియేంటేషన్‌తో కూడిన ప్రణాళిక ప్రక్రియను గూర్చి బోధించాలి. సంవత్సరిక ప్రణాళికను తయారుచేయు సమయంలో మీడియా, సుదీర్ఘ దృష్టితో లక్ష్యాలను ఏర్పరుచు కొనవలయును.
- బహుముఖ పట్టణ ప్రణాళిక ఏజెన్సీలను ప్రణాళిక ప్రక్రియలో ఉపయోగించుకొని సమగ్రమైన ప్రజా ప్రణాళికలను రూపొందించింది. 74వ రాజ్యాంగ సవరణ లక్ష్యాలను సాధించాలి. ముగింపు: రాజీవ్ గాంధీ పంచాయితీ శక్తికరణ అభియాన్, 2013 ననుసరించి ప్రణాళికల ప్రక్రియను క్రింది స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు క్రమ పద్ధతిలో లక్ష్యాలను రూపొందించి అమలు చేయుటకు కార్యచరణ ప్రణాళిక స్వరూపం తయారు చేసుకోవాలి.

ఎ.ఎం.ఆర్ - అపార్డ్ జిల్లా ప్రణాళిక కమిటీకి కెపాసిటీ బిల్డింగ్ లో శిక్షణ నిచ్చి లక్ష్యసిద్ధికి ప్రణాళికలు అనేవి చాలా అవసరం కాబట్టి, జిల్లా ప్రణాళిక కమిటీ ఆమోదం పొందిన ప్రణాళికలను అమలు చేయుటలోను, పర్యవేక్షించుట లోను, పరిశీలించుట లోను, ప్రజలందరిని భాగస్వాములను చేసేదిశగా కృషి చేయవలసియున్నది.

**జై హింద్**

**- కుసుమా మాధురి,** సీనియర్ ఫ్యాకల్టీ, సి.డి.పి.&ఎ, ఎ.ఎం.ఆర్ - అపార్డ్



# సామాజిక, ఆర్థిక మరియు కులగణన (ఎస్.ఇ.సి.సి-2011) క్లైయిములు, ఆక్షేపణల దాఖలుపై భారత నిర్మాణ్ వాలంటీర్లకు అవగాహన సదస్సు

**గణన ప్రక్రియ పూర్తయిన పిదప జిల్లా కల్లెక్టరు నిర్ణయించే తేదిన సామాజిక, ఆర్థిక మరియు కులగణన (ఎస్.ఇ.సి.సి) ముసాయిదా జాబితా సమాచారాన్ని ప్రచురించడమవుతుంది. ఈ క్రింది ప్రదేశాలలో పరిశీలన కొరకు గ్రామ పంచాయితీ కార్యలయంలో ఒక జాబితా, పంచాయతీ ప్రధాన ప్రదేశం వద్ద ఒక జాబితా గ్రామ సమాఖ్య వద్ద), తహాసీల్దారు కార్యలయం వద్ద జాబితా, మండలి పరిషత్ కార్యాలయం వద్ద ఒక జాబితా, ఎన్.ఇ.సి.వెబ్‌సైట్‌లో, ఎన్.జి.ఓ.లకు (పిడిఎఫ్) ఒక జాబితాను ప్రదర్శించి అభ్యంతారాలు ఆక్షేపణలను స్వీకరించి, 82 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుంది. సామాజిక, ఆర్థిక, కులగణన 2011 ముఖ్యోద్ధేశ్యం - ఆర్థిక రేఖ దిగువున (బిపిఎల్) క్రింద ఎంతమంది ఉన్నారు, కులంగణానలో జనభా ఎంత ఉంది అనే అంశాలను నమోదు చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లో 2011 డిశెంబరులో గణనలు సేకరించారు. ఈ నేపథ్యంలో వాటిని ఫైనల్ చేసేందుకు రాష్ట్రాలలో నమూనాలిస్టులు జిల్లాల వారిగా జిల్లా కలెక్టర్స్ ప్రచురించనున్న దృష్ట్యా, వాటిపైన వెరిఫికేషన్ నందు అధికారులకు సహాయపడేందుకు భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంను ఎ.ఎం.ఆర్ - అపార్డులో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ సహాకార సమన్వయంతో నిర్వహించారు.**

ఈ కార్యక్రమంను అపార్డ్ నందు జాతీయ వనరుల మేనేజ్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంకు ముఖ్య



అథిదిగా ఎన్ఐఆర్‌డి - సెంటర్ ఫర్ వేజ్ ఎంప్లాయ్‌మెంట్, పోవర్టీ ఎలివియేషన్ ప్రొఫెసర్ జి. రజనీకాంత్ ఎస్.ఇ.సి.సి లక్ష్యాలను గూర్చి వివరించి శిక్షణను ప్రారంభించారు. సి.ఎన్.ఆర్.ఎం.హెడ్ హెచ్. కూర్మారావు బి.ఎన్.విలు చేస్తున్న కార్యక్రమాలను గూర్చి వివరించుతూ దేశంలో బి.ఎన్.విలు ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛందంగా సేవలను అందించడం దేశంలోనే ముందంజలో ఉన్నారని, దేశ ఎన్.ఐ.ఆర్.డి.లలో అపార్డ్ ప్రథమస్థానంలో ఉందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ప్రధానో పన్యాసాన్ని సెర్ఫ్ జాయింట్ డైరెక్టర్ రాంబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణాంకనొడల్ అధికారి క్లైయిమ్స్, అభ్యంతరలను ఏవిధంగా స్వీకరించి పరిష్కారించవలెననే విషయాలను కూలంకషంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 250 మంది భారత్ నిర్మాణ్ వాలంటీర్లు ఈ ఒక్క రోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఎ సెంటర్ హెడ్, సి.ఎం.పి.హెడ్ తదితరులు పాల్గొనగా సి.ఎన్.ఆర్.ఎమ్ ప్యాకల్టీ జయపాల్ రెడ్డి, హాలీమ్ కోర్సు డైరెక్టర్ శిక్షణను నిర్వహించారు ఎ.ఎం.ఆర్ అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శని, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు.

**- సి.ఎం.పి**

# ఆదర్శ గ్రామం దిశగా సింగారించుకుంటున్న సింగోటం గ్రామం



ఏ అభివృద్ధి వ్యూహాన్నైనా సమర్థవంతంగా అమలుచేయాలంటే సుపరిపాలన కావాలి. దీనికి సమగ్రపాలనా సంస్కరణలు అవసరం. పాలనలో పారదర్శకత. జవాబుదారీ తనానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

- ప్రజల భాగస్వామ్యానికి అవసరమైన సంస్థాగత నిర్మాణంపాలనా వ్యవస్థలో భాగంగా మారాలి. అభివృద్ధి పథకాల అమల్లో జరిగే జాప్యాన్ని నివారించగలిగితే అధిక వ్యయాన్ని అరికట్టవచ్చు.
- పౌరసేవల్లో నాణ్యతను పెంచడం ద్వారా అర్థవంతమైన అభివృద్ధిని పౌరులందరికీ అందించాలి. పాలనలో వికేంద్రీకరణ, ప్రజల అవసరాల గుర్తింపు, నవీన ఆవిష్కరణలకు ప్రోత్సాహం, సృజనాత్మకతకు పెద్దపీట వేయడం లాంటివి ముఖ్యాంశాలు. అభివృద్ధి ఫలితాలు ప్రజలకు పూర్తిగా చేరాలంటే అవినీతి నియంత్రణ, నిరోధక వ్యవస్థలను పటిష్ఠం చేయాలి.
- పౌరులకు అనుకూలమైన రీతిలో పాలనా వ్యవస్థ, పాలనా వ్యవస్థ, పాలనా పద్ధతుల్లో సంస్కరణలు చేపట్టాలి. అమర్త్యసేన్ పేర్కొన్నట్లు - అభివృద్ధి పౌరులకు నిబంధనల నుంచి స్వేచ్ఛను కల్పించాలి.
- పాలనా వ్యవస్థలో సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించడం ద్వారా పాలనను పౌరుల వద్దకు తీసుకెళ్లొచ్చు. ఈ గవర్నెన్స్ పాలనలో ఉత్పాదకతను, సామర్థ్యాన్ని, సమాన అవకాశాలను, పారదర్శకతను, అమలు వేగాన్నీ పెంచుతుంది. ప్రభుత్వ రికార్డులను కంప్యూటరీకరించడం ద్వారా ఎలక్ట్రానిక్ పాలనకు బాటలు వేయవచ్చు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్ మండలంలో సింగపట్నం అను గ్రామము కలదు. దీనిని అక్కడి ప్రజలు సింగోటం అని పిలుస్తుంటారు.



ఈ గ్రామ పంచాయితీకి 2013 సంవత్సరములో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో వెంకటస్వామి అను విద్యావంతున్ని గ్రామ ప్రజలు సర్పంచుగా ఎన్నుకున్నారు.

వెంకటస్వామి గారు సర్పంచ్‌గా ధైర్యంగా ఎంచుకొని ప్రజలకు ఎల్లవేలల అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృతనిశ్చయంతో అంకితభావంతో కంకణబద్ధులైన కదం తొక్కుతున్నారు.

స్థానిక ప్రభుత్వమైన గ్రామ పంచాయితీ ప్రజలకు దగ్గరగా ఉండే ప్రభుత్వం - ఈ ప్రభుత్వం ప్రతినిధిగా ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా గ్రామ ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడు కృషిచేస్తూ సమర్ధనాయకునిగా రానిస్తూ సకల రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే పట్టుదలతో పనిచేస్తున్నారు సర్పంచ్ వెంకటస్వామి గారు.

చొరవ కష్టించేతత్వం - అంకితభావం, నిబద్ధత నీతి నిజాయితీ పారదర్శకత, జవాబుదారితనంతో ప్రజల కష్టాన్ని సర్పంచ్ తన కష్టంగా భావించి గ్రామంలో ప్రతి సమస్యను పంచాయితీ ద్వారా పరిష్కరించే ప్రయత్నము చేస్తున్నారు.

5 సంవత్సరాల తరువాత వెన్నక్కి చూసుకుంటే ప్రేమానురాగాలు మిగలాలి, గ్రామ ప్రజల మదిలో చురిగిపోని ముద్ర ఉండాలి. అది వందేళ్ళయినా పదిలంగా ఉండాలి. అందుకే అలా నిలవాలంటే ప్రజలకు మంచిపనులు చేయాలి అని అంటారు సర్పంచ్ వెంకటస్వామిగారు.

గత 30 సంవత్సరంలో చేయని పనులు 8 నెలల్లోనే సర్పంచ్ గరాఉ పంచాయితీ సభ్యులు మరియు ప్రజల భాగస్వామ్యంతో ఈ దిగువ పనులు చేపట్టినారు.

**ముళ్ళపొదలు తొలగింపు :**

గ్రామం మరియు గ్రామంలోని ఇండ్లు కనబడకుండా ముళ్ళపొదలతో నిండి ఉండేది. యంత్రాలను ఏర్పాటు చేసి గ్రామం వెలుపల గ్రామం వీధుల్లో ఉన్న మొత్తం ముళ్ల పొరలను చెత్తను తొలగించి గ్రామాన్ని విశాలంగా, శుభ్రంగా చేశారు దీని ద్వారా వీధులన్ని విశాలమైనాయి.

**సి.ఎల్.ఎఫ్. వీథిలైట్లు ఏర్పాటు :**

- గ్రామంలోని ప్రతి వీధిలో, ప్రతి విద్యుత్ స్థంబానికి సి.ఎల్.ఎఫ్. వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో గ్రామంఅంతా కాంతివంతంగా పంచు వెన్నెలలా ఉంటుంది.
- ప్రతి ఇంటి నుండి వెలువడే మురికి నీరును రోడ్లవెంట వృధాగా పోనియ్యకుండ ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు.
- బహిరంగ మలవిసర్జన ద్వారా అనర్థాలను తెలిసి ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసుకొనుటకై వారిలో చైతన్యం కల్పించగా 80% నిర్మాణం చేసుకున్నారు, వాడుతున్నారు.
- గ్రామనీటి సరఫరా పథకం ద్వారా ప్రతి ఇంటికి నీటి కుళాయి ఏర్పాటు, నిరంతర నీటి సరఫరా చేస్తున్నారు.
- వీధుల్లోని అంతర్గత రోడ్లన్ని వెడల్పు చేశారు.
- గ్రామంలోని ప్రధాన రోడ్లన్ని సిమెంటుతో (సి.సి) ఏర్పాటు చేశారు.
- గ్రామంలో ఒక పెద్ద దేవాలయం ఉంది. ఇక్కడ ప్రతి సహాయ వారంరోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. ఈ దేవాలయం ముందున్న ముళ్ల పొదలతొలగింపు, స్థలాన్ని శుభ్రం చేసి, మట్టితో చదును చేశారు. అంతేకాకుండ దేవాలయ హుండీ లెక్కలు గతంలో పూజారి, ఛైర్మన్‌లు మాత్రమే లెక్కలు పంచుకునేవారు ప్రస్తుతం సర్పంచ్‌గారు వారి ఆధ్వర్యంలో హుండీ లెక్కలు పారదర్శకంగా వచ్చిన నిధులను గుడి అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించారు.
- గత 8 నెలల్లో ఈ గ్రామం నుండి ఏలాంటి కేసులు సంబంధిత పోలీసు స్టేషన్‌లో నమోదు కాలేదు. ఒక వేళ ఎవరైన గొడవపడి పోలీసు స్టేషన్‌కు వెళితే పోలీసులే స్వయంగా మొదలు మీ గ్రామ సర్పంచ్ గారిని కలిసి పరిష్కరించుకోవాలని తిరిగి గ్రామానికి పంపిస్తారు.
- గ్రామంలో ఏ సమసపై ఎవరు పిర్యాదు చేయలన్న పిర్యాదుల పుస్తకం గ్రామ పంచాయితీలో అంఉబాటులో ఉంటుంది. ఇట్టి ఫిర్యాదుల దికార్డు ప్రతి రోజు సాయంత్రము సర్పంచ్ గారు చూసి మరుసటి రోజు పరిష్కార చర్యలు మొదలు పెడతారు.
- జిల్లా పంచాయితీ తరహలోనే ప్రతినెల గ్రామపంచాయితీ స్థాయిలో సర్పంచ్ గ్రామ స్థాయి సిబ్బందితో వార్డు సభ్యులతో కలిసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి శాఖల వారిగా అభివృద్ధిపై సమీక్ష చేస్తారు. ఇక్కడ ఈ పద్ధతి మనప్రభుత్వం నుండి జి.ఓ.నె.... తేది........ విడుదలకు ముందు నుండే కొనసాగుతుంది.
- సింగిల్ విండో పద్ధతిలో ప్రజావినతుల పరిష్కారం: గ్రామంలో ప్రజలకు వివిధ శాఖల అధికారుల సంతకాలు, సర్టిఫికేట్స్ అనగా కులం, ఆదాయం బంగారు తల్లి పథకం దరఖాస్తు మొదలగునవి. ఏవి అవసరం ఉన్న గ్రామ పంచాయితీ దగ్గర అధికారుల కోసం లబ్ధిదారులు ఎదురుచూడకుండ. ఈ అవసరం ఉన్న గ్రామ పంచాయితీలోని ఒక సిబ్బంది చేసి పెడుతుంటారు, సహాయం చేస్తుంటారు.





- అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలని 60 మంది యువతీ, యువకులను భారత్ నిర్మాణ్ వాలంటీర్లుగా ఎంపిక చేసినారు. వారికి శిక్షణ ఇవ్వాలని డైరెక్టర్ అపార్డ్ గారికి విన్నవించారు.

**పంటల రికార్డులు నిర్వాహణ:**

మండల స్థాయిలో రెవెన్యూ శాఖ వారు రైతుల పంటల వివరాల రికార్డు నిర్వహించే తరహాలో గ్రామంలో ఉన్న ఆదర్శ రైతుల చేత గ్రామ రైతులు సీజనల్‌గా వేయు పంటల రికార్డును చాలా బాగా నిర్వహిస్తున్నారు. దీని ద్వారా పంటనష్టం అంచనా సులువు, మరి రైతులకు లాభం చేకురుతుంది.

**రైతు సమస్యల పరిష్కరం:**

కె.ఎల్.ఐ-2 రిజర్వాయర్‌గా గ్రామంలో పెద్ద చెరువు ఉంది ఈ చెరువు ఆయకట్టు దాదాపు 10 వేల ఎకరాలు ఇక్కడి రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతుల చేత ఒక రైతు సమస్యల పరిష్కార కమిటి ఏర్పాటు చేశారు. ఇంతేకాకుండా జిల్లా కేంద్రానికి తరచుగా వెళుతు సర్పంచ్ గారు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి శాఖకు సంబందించిన జిల్లా అధికారులను కలిసి ఆయా శాఖ పరంగా మాగ్రామాన్ని సందర్శించి... మీ శాఖాపరమైన పథకాన్ని అమలు చేయండని వినతి పత్రాలు ఇస్తూ ఉంటారు.

గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ యం. గిరిజా శంకర్, ఐ.ఎ.యస్. గారిని కూడా సర్పంచ్‌గారు తరచూ కలుస్తూ గ్రామాభివృద్ధికి పూర్తి తోడ్పాడు, సహాయసహకారాలు అందించాలని కోరుతుంటారు. ఇంతవరకు చేసిన పనులపై గౌరవ కలెక్టర్ గారు సర్పంచును అభినందిస్తూ.. ఒక డాక్యుమెంటరీ లఘుచిత్రాన్ని త్వరలో చిత్రికరించాలని గ్రామీణ నీటి సరఫర శాఖ అధికారులకు సూచనలు ఇస్తానని తెలిపారు. ఈ ప్రకారం సింగోటం గ్రామం ఒక సంవత్సరములోపు రాష్ట్రంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తయారుచేస్తానని సర్పంచ్‌గారు శపథం చేశారు.

**- డ్యాకుమెంటెడ్ బి.వెంకటయ్య**
**జిల్లా శిక్షణ మేనేజర్, జిల్లా ప్రజాపరిషత్ మమబూబ్‌నగర్**

Printed & Published by: G.D. Priyadarshini, Director, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : G.D. Priyadarshini**



తెలంగాణా ఆవిర్భావోత్సవాల సందర్భంగా అపార్డులో జరిగిన ఉత్సవ సమావేశంలో
ప్రసంగిస్తున్న ఎ.ఎం.ఆర్-అపార్డు డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఏ.ఎస్.



కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి టి. విజయకుమార్ ఐ.ఏ.ఎస్., దేశంలో చెంచు గిరిజనాభివృద్ధి పథకాలు, ఆహార భద్రతను గూర్చి చెంచు మహిళలతో ఇంటరేక్టివ్ సమావేశంలో ఫీడ్ బ్యాక్ సేకరించడం జరిగింది. ఆ ప్రాజెక్టు అధికారి జగన్నాథం, తదితర అధికారులు



రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జె. రేమండ్ పీటర్ ఐ.ఏ.ఎస్., కమీషనర్ గ్రామీణాభివృద్ధి శాఖ, శశి భూషన్ కుమార్, ఐ.ఏ.ఎస్., ఎ.ఎం.ఆర్-అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఏ.ఎస్., లు, జూనియర్ ఎగ్జికూటివ్స్ వసతి గృహాలను పర్యవేక్షించారు.

Regd. No. HSE/929/2014-2016
Published on 02-07-2014
Sthanika Palana
RNI No. APTEL/27888/2009
No. AP/HSE-03/WPP/2013-2014

మన జనాభా పెరుగుదలను
మనమే నియంత్రించుకొందాం !

తాజా సమాచారం కోసం www.apard.gov.in
మరియు YouTube facebook /amrapard
టోల్ ఫ్రీ నెం.: 1800 425 7070